Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 82 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 24-3-2025 పేజీలు : 12 వెల : 2/-

# పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా తెలంగాణ



**-ఎంఎస్ఎంఈ పాలసీ 2024తో పారిశ్రామికవేత్తలకు రాయితీలు**

**-దావోస్ పర్యటనతో 14,900 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు**

**-ఈ ఏడాది పరిశ్రమల శాఖకు 3,527 కోట్ల నిధులు**

**-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు**

హైదరాబాద్ : రాష్ట్రం పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రంగా మారుతోంది. 2050 నాటికి తెలంగాణ రాష్ట్రం అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే లక్ష్యంతో మెగా మాస్టర్ ప్లాన్-2050 పాలసీని ప్రభుత్వం రూపొందించింది. హైదరాబాద్ ఒక్క చోటే పారిశ్రామిక ప్రగతి కేంద్రీకృతం కాకుండా,పారిశ్రామిక వికేంద్రీకరణ జరిపి తెలంగాణలోని అన్ని ప్రాంతాలు, హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చెందాలన్నది ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను ఐటీ, ఫార్మా, హెల్త్తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, మెటల్ వేర్, చేనేత, ఆభరణాల తయారీ మొదలైన క్లస్టర్లను ఏర్పాటు చేసి, పరిశ్రమలనుఅభివృద్ధి పరచడానికి కావలసిన అన్ని చర్యలు చేపడతున్నారు. అంతేకాకుండా హైదరాబాద్, వరంగల్ పారిశ్రామిక కారిడార్ ను ఎన్హెచ్ 163 కి ఇరువైపుల ఏర్పాటు చేయనున్నారు.

ఈ ఏడాది జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్‌లో జరిగిన వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐ.టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని, ప్రపంచ పారిశ్రామికవేత్తలను కలిసి వారిని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించారు. దీంతో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, డిఫెన్స్ , డాటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి కీలక రంగాల్లో ఉన్న 16 ప్రపంచ అగ్రగామి కంపెనీలతో సుమారు ఒక లక్ష డెబ్బై ఎనిమిది వేల కోట్ల రూపాయలు (1.78 లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది పెట్టుబడుల విలువ నాలుగు రెట్లు ఎక్కువ.

అమెరికా, సౌత్ కొరియా, సింగపూర్ దేశాల పర్యటనలో ముఖ్యమంత్రి మరో 14,900 కోట్ల రూపాయలు పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. దీంతో పారిశ్రామిక రంగానికి ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం పెద్దపీట వేసింది. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 2543 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఈ సారి పరిశ్రమల శాఖకు ఈ బడ్జెట్ లో 3,527 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు.

అదనంగా రూ.984 కోట్లను పెంచారు. సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో ఎంఎస్ఎంఈ పాలసీ 2024ను తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చింది. రాబోయే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి కోసం నాలుగు వేల కోట్ల రూపాయలు (4,000 కోట్లు) ఖర్చు చేసి, 25,000 కు పైచిలుకు కొత్త ఎంఎస్ఎంఈపరిశ్రమలను స్థాపించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పాలసీతో స్వయం సహాయక బృందాలు, ఎంఎస్ఎంఈ లుగా మారేందుకు అన్ని దశల్లో సహాయం అందించనున్నారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఐ.టి ఆధారిత సేవలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సేవా రంగం అభివృద్ధికి దోహదపడే సానుకూల ప్రభుత్వ కీలక నిర్ణయాల ఫలితం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి రంగం గత సంవత్సరంగా ఎంతో అభివృద్ధి చెందింది. కృత్రిమ మేధ, బ్లాక్ చైన్ వంటి కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునిక ప్రక్రియల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఏఐ గ్లోబల్ సమ్మిట్-2024ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. యుఎస్ఏ, యుకె, నెదర్లాండ్స్, మలేషియాతో పాటు దాదాపు 100 దేశాల కంపెనీ యజమానులు, ఏఐ నిపుణులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో సహా 10,000 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ కు హాజరయ్యారు. ఫ్యూచర్ సిటీలో అంతర్భాగంగా 200 ఎకరాల్లో ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నారు. ఈ ఏఐ సిటీ ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజ కంపెనీలకు కేంద్రంగా మారనుంది. గూగుల్ కంపెనీ ఇక్కడ ఏఐ ఆధారిత యాక్సిలరేటర్ సెంటర్ ను నెలకొల్పేందుకు సిద్ధంగా ఉంది.

పారిశ్రామిక ప్రోత్సాహకాలు : నూతన పారిశ్రామిక పార్కుల్లో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామికవేత్తలకు, 15 శాతం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు కేటాయించాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 50 లక్షల రూపాయల పరిమితికి లోబడి50 శాతం వరకు భూమి ధరలో రాయితీని ఇస్తుంది. అదనంగా ప్రైవేట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల అభివృద్ధిని ప్రోత్సహించడానికిప్రభుత్వం స్టాంప్ డ్యూటీ తగ్గింపులు, విద్యుత్ వినియోగ చార్జీలు, భూమి ధర రాయితీలను అందించనున్నారు. ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి, పాలసీలో మూలధన పెట్టుబడి రాయితీ పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు. అలాగే రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్ ఫీల్ ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఔషధాల తయారీ కంపెనీలకు, బయోటెక్ , లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రీన్ ఫీల్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తోడ్పడనుంది. యాంటీ బయాటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యత ఉంటుంది.

## డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?



హైదరాబాద్ : నియోజకవర్గాల పునర్విభజన విధానంపై రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ ఆందోళన చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం సోమవారం డీ లిమిటేషన్‌పై తీర్మానం పెట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందంటూ ఇటీవల చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల సమావేశానికి ఇరు పార్టీల నేతలు హాజరై తమ గళం వినిపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీ లిమిటేషన్ పై ప్రవేశపెట్టనున్న తీర్మానాన్ని శాసనసభలో ఆమోదించనున్నట్లు సమాచారం. కాగా శాసనసభ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు 2025 26 సంవత్సరానికి గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదనలు ప్రవేశపెట్టనున్నారు.పురపాలన, పట్టణాభివృద్ధి కింద రూ. 16436,69,65,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని కోరనున్నారు. అలాగే సాంఘీక సంక్షేమం కింద రూ. 35694,29,95,000 సొమ్ము, గిరిజన సంక్షేమం కింద రూ. 15177,96,06,000 సొమ్ము, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కింద రూ.3590,77,83,000 సొమ్ము మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. ఐటి,పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమలు, వాణిజ్యం కింద రూ.2477,19,60,000 సొమ్ము, సమాచార, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ల కింద రూ.774,15,69,000 సొమ్ము మంజూరు చేయాలని మంత్రి ప్రతిపాదిస్తారు.అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ కింద రూ. 10333,12,96,000 మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అలాగే గ్రామీణాభివృద్ధి కింద రూ. 13741,43,000, మహిళా శిశు, వికలాంగుల

మిగతా 2లో

## రైతుల పట్ల బిఆర్ఎస్‌ది కపటప్రేమ



**ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశాం**

**25,35,964 మంది రైతులకు రూ.20,616.89 కోట్లు రుణమాఫీ**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

హైదరాబాద్: రైతులకు రెండు లక్షల రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ నాయకులు కపటప్రేమ ప్రదర్శిస్తూ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి ప్రభుత్వం రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబంధతను చాటుకున్నది. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి రూ.20,616.89 కోట్లు రుణమాఫీ చేసి, 25,35,964 మంది రైతులను రుణవిముక్తులని చేసింది.గత పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రుణమాఫీ విషయంలో రైతన్నల పట్ల వివక్షత ప్రదర్శించిందనేందుకు అనేక ఉదంతాలు ఉన్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు పలు సందర్భాల్లో రుణమాఫీ అంశాన్ని ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితులు అస్తవ్యసంగా ఉన్నప్పటికి ప్రజాపాలన ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని,దేశ చరిత్రలో ఎవరూ చేయనివిధంగా సాహసోపేత నిర్ణయం తీసుకొని, ఏకకాలంలో 2 లక్షల వరకు ఉన్న పంట

మిగతా 2లో

## వాణిజ్య ఒప్పందాలు వాస్తవం



**-కానీ భారత్ ప్రథమం ఎల్లప్పుడూ**

**-యుఎస్‌తో బిటిఎపై విదేశాంగ మంత్రి జైశంకర్**

ముంబయి : వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు ప్రధాన సంప్రదింపుల్లో పాల్గొంటున్నదని, వాటిలో ఒకటి యునైటెడ్ స్టేట్స్‌తో అని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ ముంబయిలో 'బిజినెస్ టుడే మైండ్స్ 2025' సదస్సులో చెప్పారు. 'ప్రపంచ ఆర్థిక వ్యవహారాల సంప్రదింపుల సంగతికి వచ్చినప్పుడు వాణిజ్య ఒప్పందాలు ఎల్లప్పుడూ ప్రధాన స్థానం ఆక్రమిస్తుంటాయి. ఇది ఇప్పుడు మరింతగా ఉన్నది. ఈ వాస్తవాన్ని భారత్ గుర్తించి తీరాలి. ప్రస్తుతం మేము ముఖ్యంగా మూడు ప్రధాన సంప్రంపుల్లో ఉన్నాం యూరోపియన్ యూనియన్ (ఇయు), యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఎలు), యునైటెడ్ స్టేట్స్ (యుఎస్) ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై చర్చలు సాగుతున్నాయి. ఈ వారమే మేము న్యూజిలాండ్‌తో కూడా సంప్రదింపులు ప్రారంభించాం.మరి కొన్ని కూడా జరగబోతున్నాయి' అని మంత్రి

మిగతా 2లో

## రాష్ట్రాలతో చర్చించాకే డీలిమిటేషన్‌పై ముందుకెళ్లాలి



**-స్టాలిన్ ప్రస్తుత కథానాయకుడు అయినప్పటికీ..హీరో రేవంత్ రెడ్డి**

**-డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రభుత్వం మద్దతు**

**-ప్రతి రాష్ట్రానికి పార్లమెంట్ లో బలమైన ప్రాతినిధ్యం**

మిగతా 2లో

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పాత బంధం బయటపడింది: కిషన్ రెడ్డి



హైదరాబాద్: డీలిమిటేషన్‌పై రేవంత్ రెడ్డి, కెటిఆర్ కలిసి దుష్ప్రచారం చేస్తూ.. లేని అంశాన్ని భూతద్దంలో చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం జరిగిన చెన్నై సదస్సులో ప్రాంతీయ పార్టీల స్వప్రయోజనాలే కనిపిస్తున్నాయన్నారు. ఈ సదస్సుతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పాత బంధం బయటపడిందని అన్నారు. ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు.దేశంలో లేని సమస్యను సృష్టించి బిజెపి, కేంద్రానికి వ్యతిరేకంగా సమావేశం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ విధివిధానాలపై ఇంకా చర్చనే జరగలేదని చెప్పారు. ఇప్పటివరకూ డీలిమిటేషన్‌పై ఉన్న చట్టాలు చేసి కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. డీలిమిటేషన్

మిగతా 2లో



## మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణలో పురోగతి

**మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉంది**

**కేంద్ర న్యాయ శాఖ మంత్రి మేఘ్వాల్**

ఇంఫాల్ : మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణ ప్రక్రియలో పురోగతి సాధించినట్లు, మరింత ముందుకు సాగవలసిన అవసరం ఉన్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఆదివారం చెప్పారు. మణిపూర్ హైకోర్టు 12వ వార్షికోత్సవం సందర్భంగా ఇంఫాల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమం అనంతరం మేఘ్వాల్ విలేకరులతో మాట్లాడారు. 'ప్రశాంతత పునరుద్ధరణ ప్రక్రియలో మేము పురోగమించాం. ఈ విషయమై మరింత ముందుకు సాగవలసిన అవసరం ఉంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన అనంతరం ఈ అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చించి, శాంతి పునరుద్ధరణ ఆవశ్యకత గురించి

# రైతుల పట్ల బిఆర్ఎస్‌ది కపటప్రేమ

రుణాలు అన్నింటిని మొదటి పంటకాలంలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆయన పేర్కొన్నారు.
మొదటి మూడు విడతలలో రుణమాఫీకి నోచుకోని అర్హులైన రైతులను ఈ పథకం కిందకి తీసుకొచ్చేందుకు వీలుగా ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి, మూడు నెలల పాటు వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి సమాచారం సేకరించారని, చివరి విడతలో 3,13,896 మంది రైతులకు రూ. 2,747.67 కోట్లు రుణమాఫీ చేసి, ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించిందని తెలిపారు. రుణమాఫీ గురించి, ఈ ప్రభుత్వం గురించి అర్థం, పర్థంలేని విమర్శలు చేసే బిఆర్ఎస్ నాయకులు రెండు పర్యాయలు ప్రణాళిక లేకుండా చేసిన రుణమాఫీ, నిష్ప్రయోజనమైన తీరుని తెలంగాణ సమాజం గమనించారన్న విషయం మరిచి మాట్లాడుతున్నారు.రైతుల రుణాల్లో లక్ష వరకు రుణమాఫీ చేస్తామని 2014 ఎన్నికల హామీ ఇచ్చి బిఆర్ఎస్ వంచనకు గురిచేసిందని మంత్రి తుమ్మల ఆరోపించారు. లక్ష వరకు రుణమాఫీ కోసం నాలుగు సంవత్సరాల సమయం తీసుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని ఆయన తెలిపారు. దీనికి కూడా విడతల వారిగా జమ చేయడం వలన రైతులపై రూ. 2,630 కోట్లు అధిక వడ్డీ భారం పడిందని వివరించారు. 2014 రుణమాఫీ వల్ల రైతన్నలు పడ్డ కష్టాలను ప్రత్యక్షంగా చూసి కూడా వాటిని పరిగణలోనికి తీసుకోకుండా 2018 రుణమాఫీ పథకాన్ని కూడా నాలుగు సంవత్సరాల పాటు సాగదీశారని తెలిపారు. చివరకు ఆఖరి సంవత్సరంలో ఎన్నికలకు ముందు సగం మంది రైతన్నలకే రుణమాఫీ చేసిన నయవంచక బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని వివరించారు. 2018లో ప్రకటించిన రుణమాఫీ, 2023 లో అమలు చేయడం వలన చేసిన రుణమాఫీ మొత్తం రూ. 11,909.31 కోట్లలో నికరంగా అసలుకు జమా అయింది కేవలం రూ. 3,394 కోట్లు మాత్రమేనని మంత్రి తుమ్మల వెల్లడించారు. మిగతా రూ. 8,515 కోట్లు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వడ్డీకే సరిపోయిందని, దాంతో రుణమాఫీ పొందిన సగం మంది రైతులకు కూడా ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 సంవత్సరంలో రుణమాఫీ పథకాన్ని అమలు చేసిన తీరు భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలకు ఒక దిక్సూచిగా నిలిచిందని తెలిపారు. రైతులకు ప్రయోజనకారిగా ఉన్న మా రుణమాఫీ విధానాన్ని అభినందించలేని బిఆర్ఎస్ నేతలు కుటిల బుద్ధితో దానిపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేస్తూనే రైతు సంక్షేమం కోసం సన్న వడ్లకు బోనస్, వ్యవసాయ యాంత్రీకరణ, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి వాటిని ప్రభుత్వం అమలుచేస్తున్న తీరుతో రైతుకుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్ట పరిహారం ఎగ్గొట్టి, రైతుల ఉసురు పోసుకుందని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే ఏ ఒక్క రైతు ప్రకృతి వైపరిత్యం వల్ల కుదేలు కాకుడదనే ఉద్దేశ్యంతో ఎకరానికి పదివేల చొప్పున సహాయాన్ని పభుత్వం అందించిందన్నారు.పంటల భీమా పథకం నుంచి ఎటి ప్రభుత్వం తప్పుకొని రైతులను నట్టేట ముంచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని ఈ ఏడాది తిరిగి పునరుద్ధరిస్తు రైతుల ప్రీమియంలో సింహభాగం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధమైన సంగతి రైతాంగం గుర్తించిందని వివరించారు. %-% భవిష్యత్ కాలంలో రాష్ట్రంలో వ్యవసాయ పురోగతికి కావాల్సిన చర్యలన్నింటిని ప్రభుత్వం తీసుకుంటూ రైతుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.

# రాష్ట్రాలతో చర్చించాకే డీలిమిటేషన్‌పై ముందుకెళ్లాలి

హైదరాబాద్ : అన్ని రాష్ట్రాలతో చర్చించాకే కేంద్రం డీలిమిటేషన్‌పై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు అన్నారు. ఈ విధానం ద్వారా దక్షిణాదిలో రాష్ట్రాల భాగస్వామ్యం పెరగాలి కానీ తగ్గకూడదని ఆశించారు. పార్లమెంటు ఆమోదంతోనే చట్టం చేయాలి తప్ప మొండిగా ముందుకు వెళ్లకూడదని పేర్కొన్నారు. ఇది సీట్ల గురించి పోరాటం కాదని, పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాధాన్యత ఉండాలన్నదే అభిప్రాయమని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు.డీలిమిటేషన్ అంశంపై చర్చలు జరుగుతున్నాయన్నారు. పార్లమెటులో చట్టం ఆమోదం పొందాకే కేంద్రం డీలిమిటేషన్ చేయాలన్నారు. పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం ఇంకా పెరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కొన్ని రాష్ట్రాలు కేవలం సీట్లు గురించి మాత్రమే పోరాడటం లేదని, పార్లమెంటులో తమ గళానికి ప్రాధాన్యత ఉండాలని అంటున్నాయని కేకే అన్నారు. ఈ అంశంపై దక్షిణాది నేతలు అంతా ఒక్కటి కావాలని, లేదంటే తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని కేకే వెల్లడించారు. జనాభా ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన చేయాలని కేంద్రం ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా ఆదాయం ఎక్కువ, జనాభా తక్కువగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు.స్టాలిన్ ప్రస్తుత కథానాయకుడు అయినప్పటికీ%ా%హీరో రేవంత్ రెడ్డే : డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ చెన్నైలో జరిగిన సమావేశానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతును ప్రకటించిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు తెలిపారు. డీలిమిటేషన్ వ్యవహారంలో ప్రస్తుత కథానాయకుడు స్టాలిన్ అయినప్పటికీ..హీరో మాత్రం రేవంత్ రెడ్డేనని అన్నారు. హైదరాబాద్‌లో సభ పెడతామని చెప్పడం దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి కీలక పరిణామమని చెప్పారు. ఈ సభ రాజకీయ అజెండాను మలుపు తిప్పే అవకాశం ఉందని అన్నారు.డీలిమిటేషన్ అనేది కేవలం పార్లమెంట్ సీట్ల పెంపు గురించి మాత్రమే ఉండకూడదని అన్నారు. జనాభా గణన జరిగిన తర్వాత ప్రతిసారి ఇదే వివాదం తెరపైకి వస్తుందని చెప్పారు. పార్లమెంట్ లో ప్రతి రాష్ట్రానికి బలమైన ప్రాతినిధ్యం ఉండాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫెడరలిజాన్ని పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. స్టేట్ లిస్ట్ ను తగ్గించి, సెంట్రల్ లిస్ట్ ను పెద్దది చేశారని మండిపడ్డారు. దీని ఫలితంగా రాష్ట్రాల హక్కులు తగ్గిపోతున్నాయని చెప్పారు. జమ్మూ కశ్మీర్, అసోం వంటి ప్రాంతాల్లో సీట్లను పెంచే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదికి అన్యాయం జరిగేలా అడుగులు వేస్తున్నారని కేకే మండిపడ్డారు. అమిత్ షా వంటి వ్యక్తుల మైండ్ సెట్ తో సమస్యలు పరిష్కారం కావని చెప్పారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పాత బంధం బయటపడింది: కిషన్ రెడ్డి

వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అసత్య ప్రచారం చేయడం సరికాదని.. డీలిమిటేషన్‌పై కేంద్ర ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందని అన్నారు.
భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణకు కొత్త అధ్యక్షుడి ఎంపిక ఘట్టం చివరి అంకానికి వచ్చినట్లు తెలుస్తోం ది. పార్టీలో ఇప్పటికే బిజెపి రాష్ట్ర అ ధ్యక్ష నియామకం విషయంలో వర్గాలుగా విడిపోయి ఎవరికి తోచింది వా రు మాట్లాడడం, అనవసర ప్రచారం జరుగుతుండడం పార్టీ అధిష్ఠానికి తలనొప్పిగా మారింది. రానున్న నాలుగైదు రోజుల్లోనే కొత్త అధ్యక్షుడి ఎంపికను ప్రకటించేందుకు దాదాపు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కార్యక్రమాలన్నింటిని పూర్తి చేసుకుని ఆఘమేఘాల మీద ఢిల్లీకి వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలోని బిజెపి అధిష్ఠానం రాష్ట్ర అధ్యక్ష ఎంపికపై కసరత్తు పూర్తి చేయడంతో కిషన్‌రెడ్డితో ఈ విషయాలు చర్చించి త్వ రగా కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు.

ఇందుకే ఆయన ఢిల్లీకి ఆకస్మికంగా వెళ్లారని చర్చ జరుగుతోంది. కొత్త అధ్యక్షుడి నియామకంపై పార్టీలో కీలకంగా ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవల ఒకటి రెండు సార్లు రాష్ట్ర అధ్యక్ష పదవిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకరకంగా పార్టీ అధిష్ఠానానికి తలనొప్పిగా మారడంతో ఈ అంశాలను సైతం కమలం పెద్దలు చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర బిజెపి కొత్త అధ్యక్షుడిని రాష్ట్ర కమిటీ నియమిస్తే రబ్బర్ స్టాంపే అవుతారని, అదే కేంద్ర కమిటీ నిర్ణయిస్తే బాగుంటుందని నేరుగా రాజాసింగ్ వ్యాఖ్యానించడం పార్టీ నాయకత్వాన్ని ఇరకాటంలో పెట్టినట్లు అయ్యింది. ఇప్పటికే పార్టీ అధ్యక్షుడి నియామకం పూర్తయినందున ఆయన ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం ఆ ఎంపికైన వ్యక్తికి వ్యతిరేకంగా ఉండడం అంటే పార్టీ నియమావళిని ఉల్లంఘించినట్లే అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

పార్టీలోని కొందరు బయటకు వెళ్లకపోతే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి ఎలా వస్తుందని ఆయనే స్వయంగా నాయకత్వాన్ని ప్రశ్నించారు. ఇదిలావుంటే తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా తాను కేంద్ర మంత్రిగా ఉన్నానని, రాష్ట్ర అధ్యక్ష పదవి తనకు ఇస్తారని తాను అనుకోవడం లేదని, ఒక వేళ ఇస్తే కాదనని స్పష్టం చేశారు. తనకు అధ్యక్ష బాధ్యతలు ఒకసారి అప్పగిస్తే ఎలా పని చేశానో పార్టీ అగ్రనాయకత్వానికి తెలుసునని, ఇప్పుడు ఎవరికి ఇస్తారు అనేది పార్టీ అధిష్ఠానమే చూసుకుంటుందని పేర్కొన్నారు. మరో వైపు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎవరిని ఎంపిక చేయకుండా ఇలా పార్టీ అధిష్ఠానం నాన్చుడి ధోరణి సరికాదని పార్టీ క్యాడర్‌లోనూ నిరుత్సాహం వ్యక్తమవుతోంది. కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించినా ఇంకా మరికొన్ని జిల్లాలకు నియమించాల్సి ఉంది. అధ్యక్ష పదవికి పలువురు పోటీపడుతుండడంతో ఎవరికి ఇవ్వాలనేది తేలాల్సి ఉంది. అయితే పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు ఇప్పటికే ఎంపిక దాదాపు పూర్తయ్యిందని చెబుతున్నారు. ఇటీవల మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ కుటుంబ సమేతంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఢిల్లీలో కలిశారు. ఈ పరిణామంతో ఆయన పేరు రాష్ట్ర అధ్యక్ష పదవికి దాదాపు ఖరారైనట్లేనని చర్చించుకున్నారు.

# మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణలో పురోగతి

నొక్కిచెప్పాం.అతిత్వరలో రాష్ట్రంలో తిరిగి శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిబద్ధమై ఉంది' అని మంత్రి తెలిపారు. హైకోర్టు వార్షికోత్సవ సభలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ, 'మణిపూర్‌లో ప్రస్తుత శాంతి పునరుద్ధరణ ప్రక్రియ వేగం పుంజుకోవాలని ప్రార్థిస్తున్నాను. దీని వల్ల రాష్ట్రం పురోగమించి, వికసిత్ భారత్‌కు తోడ్పడగలదు' అని చెప్పారు. రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జస్టిస్ వర్మ నివాసంలో నగదు స్వాధీనం వివాదంపై విలేకరుల ప్రశ్నకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి సమాధానం ఇస్తూ 'సుప్రీం కోర్టు ఆ వ్యవహారాన్ని దర్యాప్తు చేస్తోంది%ఁ% కమిటీ నివేదిక రానివ్వండి%ఁ% ఆ తరువాత మాట్లాడతాం' అని చెప్పారు.

జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ప్రతినిధివర్గం మణిపూర్‌లో రెండు రోజుల పర్యటనలో ఉన్నది. శనివారం వారు సహాయ శిబిరాలను సందర్శించి, అంతర్గత నిర్వాసితులతో సంభాషించారు. ఆ ప్రతినిధివర్గం చురాచంద్‌పూర్ జిల్లా లమ్కాలో మినీ సెక్రటేరియట్‌లో న్యాయ సేవల శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని, న్యాయ సహాయ క్లినిక్‌ను వర్చువల్‌గా ప్రారంభించింది. మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణకు సంఘటితంగా కృషి చేయవలసిందిగా ప్రజలకు జస్టిస్ గవాయ్ విజ్ఞప్తి చేశారు. ఈ ఈశాన్య రాష్ట్రంలో 'ప్రస్తుత సంక్లిష్ట దశ' కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సాయంతో త్వరలోనే పరిసమాప్తం కాగలదనే ఆశాభావాన్ని జస్టిస్ గవాయ్ వ్యక్తం చేశారు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**ఇజ్రాయెల్ దాడిలో హమాస్ కీలక రాజకీయ నేత హతం**

**హమాస్ రాజకీయ నాయకుడు సలాహ్ అల్‌బర్దావిల్, ఆయన భార్య హతం**

**బందీలను విడిచిపెట్టకుంటే గాజాలోని భూభాగాలను ఆక్రమిస్తామని హెచ్చరిక**

**తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక**

డైర్ అల్‌బలాహ్ (గాజా స్ట్రిప్) : కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్న కారణంతో హమాస్‌పై వరుస దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ తన జోరును మరింత పెంచింది. తాజాగా శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత దక్షిణ గాజా స్ట్రిప్ పరిధిలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్‌కు చెందిన కీలక రాజకీయ నాయకుడు, అక్టోబర్ 7 నాటి ఊచకోత సూత్రధాని సలాహ్ అల్‌బర్దావిల్ సహా కనీసం 19 మంది పాలస్తీనియన్లు హతమయ్యారు.హమాస్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ (గ్రూప్ రాజకీయ కార్యాలయంలో సభ్యుడుగా ఉన్న బర్దావిల్, ఆయన భార్య మరణించినట్లు పాలస్తీనా మీడియా తొలుత వెల్లడించింది. తరువాత హమాస్ మీడియా సలహాదారు తాహెర్ అల్ నోనో కూడా సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని నిర్ధారించారు. బర్దావిల్, ఆయన భార్య వారి స్థావరంలో ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఇజ్రాయెల్ జరిపిన క్షిపణి దాడుల్లో మరణించినట్లు అల్ నోనో తెలిపారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన తొలి దశ కాల్పుల విరమణ ఉల్లంఘనకు గురైందంటూ ఇజ్రాయెల్ మళ్లీ కాల్పులతో విరుచుకుపడుతోంది. గత మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 400 మందికి పైగా మృతి చెందారు. వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం మార్పులను హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలియజేశారు. కాగా, ఇజ్రాయెల్ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది.
ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హమాస్ హెచ్చరించింది. కాగా, గురువారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 85 మంది మృతిచెందారు. బందీలను విడిచిపెట్టకుంటే గాజాలోని భూభాగాలను ఒక్కొక్కటిగా ఆక్రమిస్తామని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కాట్జ్ హమాస్‌ను హెచ్చరించారు. ఇది ఇలా ఉండగా, హమాస్‌తో పొత్తు ఉన్న యెమెన్‌లోని ఇరాన్ మద్దతు ఉన్న తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్‌పై మరొక క్షిపణి ప్రయోగించారు. దీనితో వైమానిక దాడుల సైరన్లు మోగాయి. ఆ క్షిపణిని అడ్డుకున్నామని, ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం గురించిన సమాచారం ఏదీ లేదని ఇజ్రాయెలీ మిలిటరీ తెలియజేసింది.

# డీలిమిటేషన్‌పై శాసనసభలో తీర్మానం?

సంక్షేమం కింద రూ. 2792,07,09,000 సొమ్ము ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెనుకబడిన తరగతుల సంక్షేమం కింద రూ. 11405,31,12,000 మించిన సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయాలని ప్రతిపాదిస్తారు. అనంతరం 2025 తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) బిల్లును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదిస్తారు. అలాగే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరాతో పాటు) మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క దనసరి తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లును పరిశీలనలోకి తీసుకుని ఆమోదించాలని ప్రతిపాదిస్తారు.

## వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

తెలియజేశారు. ప్రతీకార టారిఫ్‌లు విధిస్తామని యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరించిన తరువాత భారత్ ప్రయోజనాలకే అగ్ర ప్రాధాన్యం ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. సునిశిత టెక్నాలజీలను భారత్ పొందే విషయంలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని జైశంకర్ చెప్పారు. 'భారత్ ప్రథమం' విధానాన్ని తాము అనుసరిస్తామని జైశంకర్ మరొకసారి చెప్పారు. 'వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ విషయంలో భారత్ ప్రథమం దృక్పథంతో ముందుకు సాగుతాం. ఈ సంబంధాల్లో ఇప్పటి వరకు అందుకోని సామర్థ్యాలను సాధించే అవకాశం గురించి కూడా ఆలోచనలు ఉంటాయి.ఇంతకు ముందు మా ఎఫ్‌టిఎలలో చాలా వరకు ఆసియా ఆర్థిక వ్యవస్థలతో ఉన్నాయి. వాటిలో అనేకం పోటీ లక్షణంతో ఉన్నాయి. గల్ఫ్, పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలతో సంప్రదింపుల ద్వారా సమతూకం సాధించడం ఆర్థికంగా లాయకీ కావడమే కాకుండా వ్యూహాత్మకం కూడా' అని మంత్రి వివరించారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందానికి వచ్చేందుకు 'వివిధ స్థాయిల్లో' యుఎస్ ప్రభుత్వంతో భారత్‌తో సంప్రదింపులు సాగిస్తూనే ఉంటుందని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) అధికార ప్రతినిధి రణ్‌ధీర్‌జైశ్వాల్ శుక్రవారం తెలియజేశారు.

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దాం

**%స్వాతంత్ర ఫలాలను అందరికీ అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం**

**సిపిఐ రాష్ట కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

హైదరాబాద్ : భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దామని, దేశ యువతకు మత రాజకీయాలను నూరి పోస్తున్న మోడీ నిరంకుశ విధానాలను ఎండగట్టాలని బారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని 'షహీద్ దివస్ ర్యాలీని' హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి రామ్ కోఠి లోని భగత్ సింగ్ విగ్రహం వరకు నిర్వహించారు. మాధకద్రవ్యాలను నిర్మూలించాలని, ఇంక్విలాబ్ జిందాబాద్, భగత్ సింగ్ అమరేహే అనే నినాదాలతో భారీ యువజన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదన్నారు.
12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ. నర్సింహా, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాల కృష్ణ , నెర్లకంటి శ్రీకాంత్, ఎఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మధు, శివ కుమార్, ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, తదితరులు పల్గొన్నారు.
పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ చిన్న వయస్సులోనే తుపాకీ పట్టి బ్రిటిష్ వారిని గడ గడ లాడించాడని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ్ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ అన్నారు. ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు, ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారని కొనియాడారు.ఆదివారం ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా రామ్ కోఠిలోని భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అవి మన రాజ్యాంగం రూపశిల్పి అంబేద్కర్ ఆలోచనకు వ్యతిరేకం**

**కర్నాటకలో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు కోటాపై ఆర్ఎస్ఎస్**



బెంగళూరు : ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలన్న కర్నాటక ప్రభుత్వం నిర్ణయంపై చర్చ సాగుతున్న నేపథ్యంలో మతం ఆధారిత కోటాను రాజ్యాంగం అనుమతించదని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలె ఆదివారం స్పష్టం చేశారు. అటువంటి రిజర్వేషన్లు మన రాజ్యాంగం రూపశిల్పి బిఆర్ అంబేద్కర్‌కు వ్యతిరేకమైనవేనని కూడా ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ అత్యున్నత విధాన నిర్ణాయక విభాగం అఖిల భారతీయ ప్రతినిధి సభ (ఎబిపిఎస్) సదస్సు ముగింపు రోజు విలేకరులతో హొసబలె మాట్లాడుతూ, 'మతం ఆధారిత రిజర్వేషన్‌ను బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఆమోదించడం లేదు.
ఆ పని చేస్తున్నవారు ఎవరైనా మన రాజ్యాంగం రూపశిల్పికి వ్యతిరేకంగా వెళుతున్నట్లే' అని వ్యాఖ్యానించారు. ముస్లింల కోసం మతం ఆధారిత రిజర్వేషన్లను ప్రవేశపెట్టేందుకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర చేసిన యత్నాలను హైకోర్టులు, సుప్రీం కోర్టు తోసిపుచ్చాయని కూడా ఆయన వెల్లడించారు. అటువంటి కోటా కోసం నిబంధనలను కోర్టులు తిరస్కరించాయని హొసబలె స్పష్టం చేశారు. మహారాష్ట్రలో 17వ శతాబ్దపు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిపై వివాదం గురించిన ప్రశ్నకు హొసబలె సమాధానం ఇస్తూ, ఔరంగజేబును ఒక ఐకన్‌ను చేశారని, సామాజిక సామరస్యంలో విశ్వాసం ఉన్న అతని సోదరుడు దారా షికోహ్‌ను అలా చేయలేదని చెప్పారు. భారత విలువలకు వ్యతిరేకంగా సాగిన వారిని ఐకన్‌లను చేశారని ఆయన ఆరోపించారు. బ్రిటిష్‌వారిని ప్రతిఘటించినవారిని కాకుండా వారిపై పోరాడినవారిని స్వాతంత్ర్య యోధులుగా పేర్కొన్నారని కూడా ఆయన అన్నారు. మొగల్ చక్రవర్తి అక్బర్‌పై పోరాడినందుకు రాజపుత్రుల రాజు మహారాణా ప్రతాన్ వంటి ప్రముఖులను హొసబలె కొనియాడారు. 'ఆక్రమణ మనస్తత్వం'తో ఉన్నవారు భారత్‌కు ముప్పు కలిగిస్తున్నారని ఆర్ఎస్ఎస్ నేత అన్నారు. '

సత్యమేవ జయతే



# పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా వారిని సన్మానించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే నివాసంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర విద్యనేవ విజనాతి విధ్వజ్జన పరిశ్రమం(పిఆర్టీయు) రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ గుండు లక్ష్మణ్ ఎన్నిక సందర్భంగా వారిని ఘనంగా పూలమాలతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుండు లక్ష్మణ్ మొదటగా పిఆర్టీయు సంఘంలో ఒక సభ్యునిగా చేరి అంచలంచెలుగా ఎదిగి మారు మూల ప్రాంతమైన మన నారాయణఖేడ్ నుండి పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ గుండు లక్ష్మణ్ ఎన్నికవడం గొప్ప విశేషం మరియు మన నారాయణఖేడ్ కు గర్వకారణం ఆయన మును ముందు రోజుల్లో ఇంకా పెద్ద స్థాయిలో ఎదగాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు సంగారెడ్డి జిల్లా పిఆర్టీయు సంఘం సభ్యులు మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ పిఆర్టీయు సంఘం సభ్యులు ఉపాధ్యాయ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడు చూపిన మార్గం ఆదర్శం..

### తెలంగాణా రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ మెంబర్... శుభప్రద్ పటేల్.,...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..సమ సమాజ నిర్మాణ కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ బసవేశ్వరుడు ఆయన చూపిన మార్గం ఎంతో ఆదర్శనీయమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్ అన్నారు ఆదివారం వికారాబాద్ పట్టణంలోని బసవేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా బసవ ఆరాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు





సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ అప్పలు తాజా మాజీ కౌన్సిలర్ వివేకానంద మనుమరాలి యొక్క నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మరియు జితేంద్ర నాథ్ షెట్కార్ ఈ కార్యక్రమం లో వారితో పాటు వివేకానంద,సత్యం సెట్,ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,పాండు,సామెల సంగన్న, సురేష్ షెట్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### కెన్యా విమానం సోమాలియాలో కుప్పకూలింది



సత్యమేవజయతేబితెలంగాణకెన్యాకు చెందిన %ణఙ-ణి% బఫెలో కార్గో విమానం మొగదిషు వద్ద కూలిపోగా, ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. ధోబ్లే నుంచి మొగదిషుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# రాయితీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తులు ప్రారంభం.



సత్యమేవ జయతే/హత్నూర:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను వ్యవసాయ రంగానికి రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తులు ప్రారంభం అయ్యాయని వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్ ఓ ప్రకటనలో తెలిపారు.పట్టా పాస్ పుస్తకం కలిగిన ఎస్సీ, ఎస్టీ, జనరల్ మహిళలకు మాత్రమే అర్హులన్నారు.లక్ష రూపాయలోపు లబ్ధి పొందు రైతులు కనీసం ఒక ఎకరా లోపు, లక్ష కంటే ఎక్కువ లబ్ధి పొందు రైతులు కచ్చితంగా ఎకరా భూమి ఉండాలని సూచించారు. ఎంపిక విధానం దరఖాస్తుదారులు మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ అవకాశం ఈనెల మార్చి 25 వరకు చివరి తేది అని దరఖాస్తుదారులు కావలసిన పత్రాలు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకు ఆర్సి జిరాక్స్, పాస్ పోర్ట్ ఫోటో, నేల సారం సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్ పత్రాలను మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయలన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బట్టబయలైన రహస్యం..

## క్యాన్సర్ఒకవ్యాధికాదు....

## ఒక విటమిన్లోపం.....





సత్యమేవజయతేబితెలంగాణకేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ సందీశా డిసౌజా చెప్పిన దాని ప్రకారం క్యాన్సర్ అనే పదమే ఒకబిపెద్దబిఅబద్ధం. క్యాన్సర్ భూతం పేరు చెప్పి ప్రపంచాన్ని ఎలా బయపెడుతున్నారో అందరికి తెలిసిందే. ఈ భూతం వెనుక దాగున్న నిజాన్ని బట్టబయలు చేయడమే దీన్ని ముఖ్య ఉద్దేశం. మిమ్మల్ని ఆశ్చర్చిందే ఒక విషయం ఏమిటంటే.... ఇప్పుడు మీరు తెలుసుకుంటున్న ఈ విషయాన్నీ కేవలం మీ మిత్రులకే కాకుండా మీ శత్రువులతో కూడా తెలియచేయండి. ఇది మేము సొంతంగా రీసెర్చ్ చేసి చెబుతున్న విషయం కాకపోవచ్చు. కాని ఇందులో ఉన్న విషయాలు క్యాన్సర్ నుండి ఓబినలుగురెనైనాబికాపాడితేబిఅంతేబిచాలు. క్యాన్సర్ అనే దానికి నివారణ లేదని డాక్టర్స్ చెబుతారు. కానీ అది శుద్ధ అబద్ధం. క్యాన్సర్ అనేది నివారణ లేని జబ్బు కాదు... ఇది ఒక భయంకరమైన బిజినెస్ చాలా మంది అంటుంటారు. ఈ రోజుల్లో క్యాన్సర్ అనేది పిల్లల నుండి పెద్దల వరకు అందరికి వస్తుందని. అందరిని భయపెడుతున్న మరియు భయపడుతున్న వాళ్ళకి అర్థంబికావాలనేదీద్ని ఉద్దేశ్యం.
వరల్డ్బివితౌట్బిక్యాన్సర్– %జితీతీశ్రీ+ ఎక్ష్తిణఆ జూరీజుజు=% అనే ఒక బుక్ ఉందని, దాన్ని అన్ని భాషలలో తర్జుమా చెయ్యకుండా ఎందుకు, ఎవరు అడ్డు పడుతున్నారో చూద్దాం.క్యాన్సర్ అనేది %డీ%17 లోపమే గాని జబ్బు కాదు.
ఈ లోపాన్ని అణచడానికి కీమోథెరపీ అని, సర్జరీ అని, హై డోస్ మెడిసిన్ ఎక్కువ సైడ్ ఎఫెక్ట్స్ తో మనిషిని చంపకుండా చంపేస్తున్నారు.మీకు గుర్తుందా? గతంలో అనే అంతుపట్టని వ్యాధితో ఎంతో మంది నావికులు చచ్చిపోయారు. కొన్ని రోజుల తర్వాత ఆ వ్యాధికి స్కర్వీ (%ంఎణతీజుఎ%) అని పేరు పెట్టారు. విటమిన్ లోపం వల్ల ఎంతో మంది చనిపోయారు. అది విటమిన్ లోపం వల్ల వచ్చిన రోగం అని చెప్పటుండా... అంతుపట్టని రోగం అని చెప్పి ప్రజల నుండి డబ్బులు హాస్పిటల్స్ వాళ్ళు దోచుకున్నారు అది కేవలం విటమిన్ %జ% వల్ల వచ్చిన రోగం. క్యాన్సర్ బి కూడాబిఅలాంటిదే...అంటే విటమిన్ లోపమే క్యాన్సర్బి అనిబిఅర్థం. క్యాన్సర్ సెల్స్ ఎక్కువ ఉండవు మన బాడీ లోనే ఉంటాయని చాల మంది డాక్టర్స్ కూడా చెపుతారు.అసలు లోపల ఉన్న క్యాన్సర్ బయటకు ఎందుకు వస్తుంది? మనం దానికి సంబంధించిన విటమిన్ను సరిగ్గా తీసుకోకపోవడం వలన.
మానవత్వం లేని మనుషుల వల్ల, కాంక్రీట్ జంగల్ లో బ్రతుకుతున్న జీవితాల వల్ల, క్యాన్సర్ అనే ఒక పదం సృష్టించి... దాన్ని బిజినెస్ చేసారు కొంతమంది డాక్టర్స్. మనుషుల భయాన్ని ఆసరా చేసుకొని కొన్ని కోట్ల కోట్లు సంపాదిస్తున్నారు. ఈ విషయం ఇప్పటిది కాదు... వరల్డ్ వార్ 2 తర్వాత క్యాన్సర్ అనే దాన్ని ఒక బిజినెస్ చేసి దాని ద్వారా బాగా సంపాదిస్తున్నారు. ఆ కాలంలో, ఈ కాలంలో బాగా ఖర్చు పెట్టి కూడా వీళ్ళు సాధించింది ఏంటో తెలుసా? రాకుండాబిచూసుకోవడమట, నివారణట. అసలు రాకుండా చెయ్యడం కాదు, అలా చేస్తే హాస్పిటల్స్ కి డబ్బులు రావు కదా. మీకు గాని.. మీకు తెలిసిన వాళ్లకు గాని క్యాన్సర్ అని లోపం ఉంటే బికంగారుబిపడాల్సిబిఅవసరం లేదు మీరు చేయాల్సింది ఒకటే.
ఈ రోజుల్లో ఎవరైనా స్కర్వీ (%ంఎణతీజుఎ%) వ్యాధితో చనిపోతున్నారా? లేదు.... ఎందుకంటే దానికి కారణం విటమిన్ %జ% లోపం అని తెలుసుకొని ఆ లోపాన్ని సరిదిద్దుకోవడం వల్ల. మరి క్యాన్సర్ అంటే ఏంటో కూడాతెలుసుకున్నాం. ఆబిలోపాన్నిబి కూడాబి%డీ%17బితోబి పోగొట్టుకోవచ్చు. క్యాన్సర్బిరాకుండాబి చేసుకోవడంబిచాలాసులువు!
- 15 నుండి 20 నేరెడు కాయలు..
- క్రాన్బెరీ/ఆపిల్ సీడ్స్.
- ఎండు ద్రాక్ష.
- బాదాం పప్పు.
- బ్లాక్ మల్బెర్రి, బ్లూ మల్బెర్రి, కోరిందకాయ స్ట్రాబెర్రి.
- నువ్వులు, అవిసె గింజలు.
- ఓట్స్, బార్లీ, గోధుమ బియ్యం, నల్ల గోధుమలు.
- బీర్ ఈస్ట్, వరి, తీపి గుమ్మడికాయ. తెల్ల ఆపిల్
- (పియర్ ఆపిల్)
- నిమ్మ, ఉసిరి, చిక్కుడు, గోధుమ గడ్డి,
- జీడిపప్పు,పిస్తా..

పైన చెప్పినవన్నీ అధికశాతంలోబివిటమిన్బి%డీ%17బికలిగిఉన్నవి. ఈ లోపాన్ని సరిదిద్దు కోవడానికి ఇంకా కొన్ని మార్గాలు ఉన్నాయి.
గోధుమబిమొలకలు (%జ్రిఉబఫ్ ాణజుతీశీణం )
%ఒక అద్భుతమైన క్యాన్సర్ నిరోధక మందు.
రోజూబిఒకబిస్పూన్బితినటంబితోబిజీవితంలో ఎలాంటి క్యాన్సర్ లు దరిచేరవు..
%అమెరికన్ మెడిసినల్ ఇండస్ట్రీ ఇప్పుడు ఏంచేస్తుందో తెలుసా, నిషేధించబడిన – %ూాజూం=ూజ%– ప్రొడక్షన్ ని రహస్యంగా ఇంప్లిమెంట్ చేస్తుంది (ఈ మందుని మెక్సికో లో తయారుచేయించి అమెరికాలోకి రహస్యంగా తరలిస్తున్నారు)
%జణ%. హారొల్డ్ %జె%.మన్నెర్ తన –డెత్ ఆఫ్ క్యాన్సర్– బుక్ లో క్యాన్సర్ ని –%శ్రీఎవ్తీఅశ్రీవ%– ట్రీట్మెంట్ తో 90 శాతం వరకు నయం చేసారని వివరించారు.
క్యాన్సర్బిరావడానికిబిముఖ్యకారణంబిఏంటో తెలిస్తే అవాక్కవుతారు అవేంటంటే
1)వాష్బిచెయ్యడానికిబివాడేబిరసాయనాలు.
2) వాషబేసిన్ కడగడానికి ఉపయోగించే రసాయనాలు.
3) టాయిలెట్స్ శుభ్రపరచడానికి వాడే రసాయనాలు పీలచడం. మేము వాటిని తినడం లేదు కదా అని అనవచ్చు. కానీ మీరు పీలుస్తున్నారంటే అది ఒకరకంగా తినడం లాంటిదే. మీరు మీ ప్లేట్స్ ని లిక్విడ్స్ తోనే వాష్ చేస్తున్నారు కదా? అలా ఎంత క్లీన్ చేసినా సరే.. ఆ కెమికల్స్ కొంత మీ ప్లేట్స్ లో అలానే ఉంటాయి. ఆ ప్లేట్ లోని ఫుడ్ తింటున్నప్పుడు ఆ ఫుడ్ కి కెమికల్స్ అంటుకొని మీ శరీరంలోకి చేరతాయి. (పూర్వ కాలంలో ఆకులలో తినేది అందుకే కదా) దీనికిబివిరుగుడు ఏంటోబితెలుసా ??? మీరు వెనిగర్ తో మీ పాత్రలను క్లీన్ చేసుకోవచ్చు. మీరు కొన్న కూరగాయల్ని ఒక అరగంట పాటు ఉప్పు నీళ్లలో నానబెట్టండి, తరువాత మంచి నీటి తో కడగండి మరియు దానికి వెనిగర్ ని ఆడ్ చెయ్యండి. దీనివల్ల క్యాన్సర్ ను వ్యాపింపజేసే కెమికల్స్ దూరంగా ఉంటాయి. క్యాన్సర్బిబారినబిపడకుండా అందరినిబికాపాడండి.

# క్రీడలకు గత కేసిఆర్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత

**- శ్రీ శ్రీ తిక్క తాత జాతర సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు గారు**

**- క్రీడా పోటీల నిర్వహణ వల్ల గ్రామాల మధ్య సత్సంబంధాల**





సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ మెరుగుపడుతాయని బాసు హనుమంతు నాయుడు అన్నారు... ఆదివారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ తిక్క తాత జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.... అంతకుముందు,బాసు హనుమంతు నాయుడు ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు క్రీడాకారులు,యువత ఘన స్వాగతం పలికారు...
– ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని,భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి గద్వాల ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని కోరారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు,గెలిచాము అని గర్వపడవద్దు అని అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి, ఓడిపోయినా ఓటమి వజయానికి నాందిగా భావించాలని పేర్కొన్నారు.... గత కేసీఆర్ గారి ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు...
ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బస్వరాజు,మాజీ ఎంపీటీసీ బొజ్జయ్యనాయుడు,మాజీ ఎంపీటీసీ వెంకటన్న గౌడ్ ,ఎస్.రాము నాయుడు,మాజీ సర్పంచ్ కుర్వ తిమ్మప్ప,శ్రీ రాములు, తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య,రాయపురం వీరేష్,గూడూసె నర్సింహులు,రాయపురం నర్సింహులు, తిమ్మప్ప గౌడ్, ఖాజన్న, వీరేష్ గౌడ్,చిన్న,తిమ్మప్ప,వెంకటన్న,మధు,నర్సింహులు,ఈశుకుంద,మురళి గౌడ్,భీమన్న,బోయ రాముడు, వెంకటరాములు,కొండన్న గౌడ్,బొంబాయి బాబు,తిరుపతి,గోవిందు,కృష్ణ,జయచందర్ రెడ్డి,మేక మారుతి,గంగాధర్,కామేష్,మాజీ వార్డు మెంబర్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు,గ్రామ శివాజీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

## కొంతమంది అధికారులకు కనీస మానవత్వం ఉందదని మరోసారి నిరూపించుకున్నారు.



సత్యమేవ జయతే – నంద్యాలనంద్యాల : జిల్లా కు చెందిన రాజేశ్వరికి బి. ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల లో పరీక్ష కేంద్రం పడింది. మామూలుగా వికలాంగుల కు గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్ష రాయటానికి అవకాశం ఉంటుంది. కాని రాజేశ్వరి కి మొదటి అంతస్తులో పరీక్ష గది ఏర్పాటు చేశారు.. రాజేశ్వరి తల్లి ఎంతో కష్టపడి మెట్లు మీద మోసుకెళ్లి పరీక్ష హాల్ లోకి తీసుకెళ్ళింది. ఆమె పరిస్థితి చూసి అధికారులు అప్పటికప్పుడు కింద ఫ్లోర్ లో పరీక్ష రాయటానికి కుర్చో పెట్టవచ్చు. కాని ఏ అధికారి స్పందించలేదు
అధికారులకు కళ్ళు కనపడలేదా లేక కనీస మానవత్వం లేదా? ఇప్పటికయినా అధికారులు స్పందించి రాజేశ్వరికి కింద ఫ్లోర్ (గ్రౌండ్ ) లోనే మిగతా పరీక్షలు రాసే అవకాశం కల్పించాలి

సత్యమేవ జయతే



# ఘనంగా నిర్వహించిన ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ ప్రవచన కార్యక్రమము

**- శ్రీ శ్రీ శ్రీ పరమ హంస సద్గురు పులాజి బాబా**

**గ్రామం: రస్పల్లి, మండలం: కగజ్ నగర్, జిల్లా .కొమురం భీం అసిఫాబాద్.**

**- 12వ ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగ ప్రవచన కార్యక్రమము**



సత్యమేవ జయతే – కొమురం భీం అసిఫాబాద్

కొమురం భీం అసిఫాబాద్ : కగజ్ నగర్ మండలంలోని రస్పల్లి, గ్రామములో ఆదివారం నాడు శ్రీ సంత సద్గురు పులాజి బాబా గారి తనయుడు శ్రీ కేశవ్ రావ్ దాదా గారి,అదేశ మేరకు ముఖ్య సంస్థాన్ పట్నాపూర్ ప్రధాన కార్యదర్శి శ్రీ దాదా రావ్ మగడే గారు మరియు మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్ రావు గారు మాట్లాడుతూ మనలోని ఉన్న చెడు గుణాలు వెళ్ళాలి అంటే బాబా గారు చూపినా ధ్యాన మార్గంలో నడవాలి, చెడు వ్యాసనాలు కు దూరంగ ఉండాలి,బాబా గారి అమృత వాని ఆద్యాత్మిక రూపంలో వినిపిచ్చారు. ఈ కార్యక్రమంలో బాగవంత్ రావ్ సర్ గారు, ప్రకాష్ మగడే గారు, తిరుపతి కోలే గారు, వాడై సోమజి గారు, కాశన్న తుంగెడ గారు గ్రామ పటేల్ మొహుర్లే మల్లేష్ గారు, ధ్యాన కేంద్రము అధ్యక్షులు మొహుర్లే మొండి గారు, గ్రామ పెద్దలు, భూమి దాత బొర్లే లచుమెరా, శంరావ్,అన్నజీ, గార్లు, మరియు వివిధ ధ్యాన కేంద్రాల అధ్యక్షులు గ్రామస్తులు భవిక్ భక్త జనులు పాల్గొన్నారు,

# నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు



సత్యమేవజయతేబినాగల్ గిద్ద

నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా మండల్ శేరి దామర్ గిద్దా గ్రామానికి చెందిన కుశాల్ రావు కుమారుడి నిశ్చితార్థం వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్ పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, పిఏసియస్ చైర్మన్ శ్రీకాంత్, నాగల్గిద్దా మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్, మనూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పటేల్, పండరి చారి, బస్వారాజ్, జ్ఞానేశ్వర్, దత్తు రెడ్డి తదితరులు కలరు






# డిల్లీలో బీసీల పోరాటానికి మద్దతు కూడాగడుతున్న జక్కని సంజయ్ కుమార్.

సత్యమేవ జయతే – న్యూఢిల్లీ న్యూఢిల్లీ : పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లును ప్రవేశపెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, దేశవ్యాప్త కుల గణన చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో మరో పోరాటానికి సిద్ధమవుతున్న బీసీ ఆజాది ఫెడరేషన్.... బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఢిల్లీలో బీసీల పోరాటానికి మద్దతు కూడగడుతూ ప్రజాస్వామ్యవాదులను విద్యార్థి నాయకులను కలుస్తూ బీసీల బలాన్ని పెంచుతున్నారు, ఈరోజు ఢిల్లీలోని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో విద్యార్థి నాయకులు పుష్పరాజు గారిని కలిసి ఈనెల 31 నుంచి జరగబోయే బీసీ ఆమరణ దీక్షకు మద్దతు తెలపాలని కోరారు, ఈ సందర్భంగా జేఎన్యు విద్యార్థి నాయకులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

# కర్ణాటకలో కుప్పకూలిన 120అడుగుల భారీ రథం



సత్యమేవజయతేబితెలంగాణ120అడుగుల ఎత్తైన రథం కుప్పకూలిన ఘటన కర్ణాటకలోని ఆనేకల్ తాలూకా హుస్కూర్ మద్దూరమ్మ జాతరలో చోటుచేసుకుంది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆ జాతరకు ఏటా తమ ఊరి రథాల్ని తీసుకొస్తుంటారు.శనివారం సాయంత్రం తీసుకొచ్చిన 120 అడుగుల ఎత్తైన దొడ్డనగరమంగళ రథం ఈదురుగాలులకు కూలిపోయింది.ఈ ఘటనలోఒకరు చనిపోయారు. మరో ఊరు రాయసంద్రకు చెందిన రథం కూలడంతో ఇద్దరు మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

# కేటీఆర్ కాన్వాయ్‌లో అపశ్రుతి



సత్యమేవ జయతే – కరీంనగర్

కరీంనగర్ : కరీంనగర్‌లో పర్యటనకు వచ్చిన కేటీఆర్ కాన్వాయ్‌లో అపశృతి చోటు చేసుకుంది. కార్యకర్త బైక్ ఢీకొట్టడంతో.. మహిళా కానిస్టేబుల్ పద్మజా కాలు విరిగింది. దీంతో పార్టీ శ్రేణులు వెంటనే ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మాజీ మంత్రి కేటీఆర్ ఆరా తీశారు.

కరీంనగర పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌లో ఆదివారం అపశృతి చోటు చేసుకుంది. మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్ పద్మజా కాలు విరిగింది. దీంతో పార్టీ శ్రేణులు వెంటనే ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరా తీశారు. మహిళా కానిస్టేబుల్ పద్మజకు వెంటనే వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనకబాటు చెందిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఉచిత పథకాల పేరుతో హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా హామీలకు రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు.

ఆ క్రమంలో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులోభాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని ఆయన నిర్ణయించారు. ఆ క్రమంలో ఇప్పటికే కేటీఆర్.. సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఇక మార్చి 23వ తేదీన కరీంనగర్‌లో కేటీఆర్ పర్యటిస్తున్నారు.

మరోవైపు టీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు కావోస్తుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ వేదికగా రజితోత్సవ సభ ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్ అగ్రనాయకత్వం నిర్ణయించింది. ఈ సభను మార్చి 27వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించాలని భావిస్తుంది. ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించడమే కాకుండా.. ఈ సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కసరత్తు చేస్తుంది. అందులోభాగంగా ఆదివారం బీఆర్ఎస్ కార్యనిర్వాహాక అధ్యక్షుడు కేటీఆర్‌తోపాటు ఆ పార్టీలోని పలువురు కీలక నేతలు కరీంనగర్ చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో చిన్నపాటి ప్రమాదం చోటు చేసుకుంది. కేటీఆర్ రాక సందర్భంగా విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ పద్మజను బీఆర్ఎస్ కార్యకర్త వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆమె కాలు విరిగింది.

# గతంలో గొడవ పడిన వీడియోలు ప్రస్తుతం వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తప్పవు..

**- వేములవాడ దర్గా కు తలం వేస్తున్నట్లు వస్తున్న వీడియో గతంకి సంబంధించినది: వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**




సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వేములవాడ దేవస్థానంలోని దర్గాకు తాళం వేస్తున్నట్లు వస్తున్న వీడియో గతంకి సంబంధించినది కానీ కొంత మంది ఈ మధ్యే జరిగింది అంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో అవాస్తవం,గతంలో జరిగిన సన్నివేశాన్ని ప్రస్తుతం జరిగినట్టుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ, తప్పుదోవ పట్టిస్తున్నారని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పూర్తి సమాచారం తెలుసుకోకుండా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజలు సోషల్ మీడియా వేదికగా వచ్చే అవస్తవాలు నమ్మవద్దని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

# నీళ్ల కోసం ప్రజల అరిగోస.. సాగు, తాగునీటి సమస్యలు తీవ్రతరం

**ఎక్కడికక్కడే పంటలు ఎండుతున్నయ్**

**- జీరోఅవర్‌లో అన్నిపార్టీల ఎమ్మెల్యేల గగ్గోలు**



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : రాష్ట్రంలో సాగు, తాగునీటి ఇక్కట్లు ఎక్కువయ్యాయి. కరెంటు కష్టాలకు తోడు.. పంటలు ఎండుతున్నాయి. తాగునీటి కోసం మళ్లీ బిందెలు పట్టుకొని రోడ్లు ఎక్కాల్సిన దుస్థితి వచ్చింది.. అని ప్రజల నీటిగోస వాస్తవ పరిస్థితిని అన్నిపార్టీల ఎమ్మెల్యేలు జీరో అవర్‌లో శాసనసభ దృష్టికి తీసుకొచ్చారు. ఎండకాలమైనా సాగునీటి కాల్వల్లో పూడికతీతలు మొదలు పెట్టాలని ప్రభుత్వానికి విన్నవించారు. కాల్వల్లో పూడికతీయక, సాగునీరు రావడం లేదని, విద్యుత్తు సమస్యతో సాగు, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేలు సభ దృష్టికి తెచ్చారు. వివిధ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కొందరు ఎమ్మెల్యేలు కోరారు. రంజాన్ మాసంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలిగించొద్దని విన్నవించారు. నాణ్యమైన కరెంటు రాక మోటర్లు కాలిపోతున్నాయని అధికారులకు ఫోన్లు చేస్తుంటే బడ్జెట్ లేదని అంటున్నారని దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

- ఫ్యూచర్ సిటీకి అన్ని గ్రామాలను తీసుకోండి: సబితా ఇంద్రారెడ్డి

ఫ్యూచర్ సిటీ కోసం ఏడు మండలాల పరిధిలోని అన్ని గ్రామాలను తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఏడు మండలాల్లోని 52 గ్రామాలనే తీసుకుంటామని చెప్పడంతో దీపం చుట్టూ చీకటిలాగా తమ బతుకులు ఆగమైతవుయాని రైతులు, ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. ఏ ప్రాతిపకదిన ఆ కొన్ని గ్రామాలను తీసుకున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ఫ్యూచర్ సిటీకి కూడా హెచ్ఎండీఏ విధి విధానాలు ఉండాలని సూచించారు. కొంగరకలాన్ నుంచి 300 ఫీట్ల రోడ్డు అవసరం లేదని, ఇప్పటికే 200 ఫీట్ల రోడ్డు వేశామని, ఉన్నదానిని అభివృద్ధి చేస్తే సరిపోతుందని తెలిపారు. 15వేల ఎకరాలను సేకరించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు ప్రజలు భయాందోళనతో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం దగ్గర ఇప్పటికే 14 వేల ఎకరాల భూమి ఉన్నదని, తక్షణం భూసేకరణ ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈదురు గాలులతో చెట్లు కూలి, 100కు పైగా విద్యుత్తు స్తంభాలు నేలకూలాయని తెలిపారు. దీంతో డబ్బా దుకాణాలు గాలికి కొట్టుకుపోయాయని, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

– ప్రొటోకాల్ పాటించకపోతే ఎర్రగడ్డలో పడేయండి

'నాది ప్రొటోకాల్ సమస్య. ఏదైనా కార్యక్రమాలకు నేను వెళ్లకముందే నాపై ఓడిన నేత పునాదిరాళ్లు వేస్తున్నారు. కొబ్బరికాయ కొడుతున్నారు' అని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి తెలిపారు. అధికారులను అడిగితే రెండుసార్లు ఓడిపోయారు కదా సార్ మీరే ఓపిక చేసుకోండని చెప్తున్నారు. అటువంటప్పుడు ఆ ఓపిక లేని వాళ్లను తీసుకొచ్చి ఎర్రగడ్డ దవాఖానలో వేయండని హెచ్చరించారు. తాము చేయాల్సిన పనులను వాళ్లు చేస్తుంటే తమకు కూడా సీఎం రేవంత్‌రెడ్డిలాగా రక్తం మరుగుతుందని అన్నారు. దీనికి భట్టి విక్రమార్క కలుగజేసుకొని 'సమస్యను సభ దృష్టికి తీసుకురండి. పరిష్కారం తీసుకోండి. మైక్ దొరికింది కదా అని ఆవేశంగా మాట్లాడితే ఎలా? ఎగతాళిగా మాట్లాడుకోవడానికి కాదు వచ్చింది' అని సున్నితంగా హెచ్చరించారు. అనంతరం కూనంనేని సాంబశివరావు జాబ్ క్యాలెండర్‌లో మీద ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు.

# లేజర్ కిరణాలతో షుగర్ టెస్ట్!

**- సూది గుచ్చకుండానే గ్లూకోజ్ స్థాయి నిర్ధారణ**

**- ఐఐఎస్‌సీ శాస్త్రవేత్తల కొత్త సాంకేతికత**



సత్యమేవ జయతే – న్యూఢిల్లీ న్యూఢిల్లీ: రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కొలవడం మధుమేహ బాధితులకు పెద్ద సమస్య. సూదితో చర్మాన్ని గుచ్చి రక్తాన్ని సేకరిస్తుంటారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) శాస్త్రవేత్తలు దీనికి ప్రత్యామ్నాయాన్ని కనుగొన్నారు. చర్మానికి కోతపెట్టాల్సిన అవసరం లేకుండా కాంతి (లేజర్ కిరణాలు) సాయంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిని కొలిచే మార్గాన్ని వారు కనుగొన్నారు. 'ఫొటోఅకౌస్టిక్ సెన్సింగ్' టెక్నాలజీలో కణజాలం సంకోచించి.. వ్యాకోచిస్తుంది. ఈ క్రమంలో చిన్నపాటి ప్రకంపనల్ని డిటెక్టర్లు పసిగడతాయి. ధ్వని తరంగ తీవ్రతను అనుసరించి గ్లూకోజ్ స్థాయిని నిర్ణయిస్తామని సైంటిస్టులు చెబుతున్నారు.

## సబ్‌స్టేషన్ కోసం బంజారాహిల్స్ రోడ్డు నెం.10లో స్థలం కేటాయింపు.. ఎమ్మెల్యే దానం అభ్యంతరం



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని పలు బస్తీలు, కాలనీల్లో నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు టీజీపీడీసీఎల్ ఆధ్వర్యంలో కొత్తగా 33/11 కేవీ ఇండోర్ సబ్ స్టేషన్‌ను నిర్మించనున్నారు. దీనికోసం షేక్‌పేట మండలం సర్వే నంబర్ 403, టీఎస్ నెం.4, బ్లాక్-జీ వార్డు 10లో 1500 గజాల స్థలాన్ని కేటాయించారు. సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం గత ఏడాది డిసెంబర్‌లో విద్యుత్ శాఖ నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. దీంతో నెలన్నర క్రితం షేక్‌పేట రెవెన్యూ అధికారులు పంచనామా చేసి స్థలాన్ని విద్యుత్ శాఖకు అప్పగించారు. ఇక్కడ సుమారు 4 కోట్ల వ్యయంతో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం మాస్టర్ ప్లాన్ విభాగం ప్రణాళికలు రూపొందిస్తోంది. కాగా ఈ సబ్ స్టేషన్ నిర్మాణంకోసం స్థలం కేటాయింపు విషయంలో తనకు ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా రెవెన్యూశాఖ, విద్యుత్‌శాఖ నిర్ణయం తీసుకోవడంపై నాలుగురోజుల క్రితం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. తనకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోసం 1000 గజాల స్థలం ఇవ్వాలంటూ ఏడాదిన్నర నుంచి అడుగుతుంటే పట్టించుకోవడం లేదని, తనకు తెలియకుండా సబ్ స్టేషన్ నిర్మిస్తే తాను ఎందుకు ఊరుకుంటానంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో సబ్ స్టేషన్ నిర్మాణం ప్రారంభం అవుతుందా లేదా అనే విషయంపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
బంజారాహిల్స్ రోడ్డు నంబర్10లోని జహీరా నగర్, నంది నగర్, సింగాడకుంట, గౌరీశంకర్ కాలనీ, ఇబ్రహీంనగర్, నూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో పెరిగిన విద్యుత్ అవసరాలను తీర్చేందుకు కొత్త సబ్‌స్టేషన్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుండగా స్థానిక ఎమ్మెల్యే అభ్యంతరం చెప్పడంతో పనులు ముందుకు సాగుతాయా లేదా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మిస్తే అత్యవసర పరిస్థితుల్లో సమీపంలోని సబ్ స్టేషన్ల పరిధిలో సైతం నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతామని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. మొత్తం మీద ఎమ్మెల్యే దానం నాగేందర్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యల అనంతరం సబ్ స్టేషన్ నిర్మాణం జరుగుతుందా.. లేకపోతే ఎమ్మెల్యే ఒత్తిడితో ఈ స్థలాన్ని క్యాంపు కార్యాలయానికి కేటాయిస్తారా అని స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.

## రేషన్ కార్డులెప్పుడిస్తరు?

## విచారణ పేరిట అధికారులు జాప్యం - రేషన్ కార్డుల కోసం దరఖాస్తుదారుల ఇక్కట్లు




సత్యమేవ జయతే - మేడ్చల్-మల్కాజిగిరి
మేడ్చల్-మల్కాజిగిరి : రేషన్ కార్డుల జారీలో విచారణ పేరిట జాప్యం చేస్తున్నట్లు దరఖాస్తుదారుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ కార్డుల కోసం దరఖాస్తుదారులు ఎదురుచూపులు తప్పడం లేదు. జనవరి 26 న ఆరు పథకాల ప్రారంభంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 6,800 మందికి మాత్రమే రేషన్ కార్డులను జారీ చేసిన విషయం విధితమే. ఆనాటి నుంచి ఇప్పటి వరకు రేషన్ కార్డుల జారీకి లబ్ధిదారుల ఎంపికపై విచారణ జరుగుతుందని విచారణ అనంతరం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పడం చూస్తుంటే కావాలనే రేషన్ కార్డుల జారీలో కాలయాపన చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రేషన్ కార్డుల కోసం దరఖాస్తుదారులు ప్రజాప్రతినిధుల, అధికారులు చుట్టూ తిరుగుతున్నా కార్డుల జారీపై సరైన సమాదానం చెప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివిధ పథకాలకు రేషన్ కార్డులే ప్రమాణికం

వివిధ పథకాలకు రేషన్ కార్డులే ప్రమాణిక కావడంతో రేషన్ కార్డుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిరుపేదలకు రేషన్ కార్డులు లేకపోవడంతో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలను పొందలేకపోతున్నారు. వివిధ ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ముడి పెట్టడంతో కార్డులు లేని వారు అయోమయానికి గురవుతున్నారు. ఇండ్ల మంజూరు, పెన్షన్లు, తదితర పథకాలకు రేషన్‌కార్డులను ప్రమాణికంగా తీసుకోవడం మూలంగా కార్డులు లేని వారు ఇబ్బందులకు పడుతున్నారు.
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా లక్షా 22 వేల దరఖాస్తులు రేషన్ కార్డుల కోసం రాగా ఇప్పటి వరకు 6 వేలా 8 వందల మందికి మాత్రమే కార్డులను జారీ చేశారు. అయితే జీహెచ్ఎంసీ పరిధిలోని నియోజకవర్గాలలో ఇప్పటి వరకు రేషన్ కార్డుల జారీ జరగలేదు. విచారణ ఎప్పుడు పూర్తి చేస్తారు రేషన్ కార్డులను ఎప్పుడు జారీ చేస్తారో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతరం పక్రియగా కొనసాగిస్తామని చెప్తున్నా ప్రభుత్వం చేసిన దరఖాస్తులకే కార్డులు అందించడం లేదని త్రీవ నిరాశకు గురవుతున్నారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




సత్యమేవ జయతే కొండాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1989-1990 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడు చదువుకున్న విషయాలను పాఠశాలలో కలిసిమెలిసి ఉన్నటువంటి విషయాలను , జీవితంలో ఎదుర్కొంటున్న అనుభవాల మీద గాని తమ తమ జీవితాల గురించి ఒక్కొక్కరుగా అనేక విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లచ్చ గౌడ్, సాదత్ అలీ , విద్యార్థులు వెంకన్న పంతులు, శివకుమార్, రాజేంద్రప్రసాద్, యన్ శేఖర్,, ప్రభు యాదవ్, దొబ్బల మల్లేశం, రాచప్ప పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కి అదొక్కటే తెలుసు.. ఇంకేం తెల్వదు : కేటీఆర్




సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అయోధ్య తలంబ్రాల పేరుతోటి రేషన్ బియ్యం పంచి మొన్న ఎలక్షన్‌లల్ల ఒక్కసారి గెలిచిండ్రని ఎద్దేవా చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న సెంటిమెంటు పూసి మాయ జేసిండ్రు తప్పితే.. తెలంగాణల వాళ్ల ఆటలు ఎన్నడూ సాగలే అన్నారు.
'బండి సంజయ్‌ని తెలంగాణకు ఏం జేసిండ్రని అడిగితే ఏం జెప్తడు. ఏం జెప్పడు. ఎందుకంటే ఆయనకు ఏ తెల్వదు. ఆయనకు ఒక్కటే తెలుసు. ఏందది మసీదు కూలగొడ్దాం. అండ్ల శవం దొరికితే మీది, శివం దొరికితే మాది అంటడు. అదొక్కటే తెలుసాయనకు. లేదంటే అన్నా ఇయ్యాలేం వారమే, రేపేం వారేమే, ఎల్లుండే వారమే అని అడుగుతడు. అంతే తప్ప వాళ్లు ఓ బడి తెచ్చింది లేదు, ఓ గుడి కట్టింది లేదు' అని కేటీఆర్ విమర్శించారు.
'ఒక ఓటు ద్వారా తప్పుడు పాలకులను ఎన్నుకున్నందుకు ఐదేళ్ల శిక్ష పడింది. ఇగనైనా మనం మేలుకోవాలి. మంచి పాలకులను ఎన్నుకోవాలె. బీఆర్ఎస్‌ను ఓడగొట్టడానికి కాంగ్రెస్ పార్టీ అసూయ, ద్వేషం, ఆశ అనే మూడు ప్రయోగాలు చేసింది. స్థానిక నాయకత్వం మీద అసూయ నింపిండ్రు. కేసీఆర్ మీద ద్వేషం పెంచిండ్రు. ఓటర్లకు తులం బంగారం, రూ.15 వేల రైతుబంధు, పెన్షన్‌ల రెట్టింపు అని ఆశ పెట్టిండ్రు. వాళ్ల ప్రయోగాలు ప్రజలపై పనిచేయడంలో ప్రజల తప్పు లేదు. మన తప్పే ఉంది. కేసీఆర్ ప్రజలకు చెప్పమన్నది మనం సరిగ్గా చెప్పుకోలేకపోయినం.' అని అన్నారు.
'కేసీఆర్ హయాంలో దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ ఇవాళ కాంగ్రెస్ పాలనలో ఆగమైతున్నది. తెలంగాణను కాపాడుకోవాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలె. ఏప్రిల్ 27 తర్వాత కొత్తగా మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించుకుందాం. కమిటీలను నిర్మించుకుందాం. కమిటీల్లో ప్రజల మధ్య ఉండే నాయకులకు చోటు కల్పిద్దాం. ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ ఎట్ల అన్యాయం చేసినయో వివరించేలా మన నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలె. అందుకోసం అన్ని జిల్లా కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు పెట్టుకుందాం. ఒకవేళ రేవంత్‌రెడ్డికి బుద్ధొచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తం. ఈ సారి కరీంనగర్‌లోని 13 స్థానాల్లో గులాబీ జెండా ఎగిరేలా పనిచేద్దాం. పార్టీకి టికెట్ ఇచ్చిన అభ్యర్థి వెంటే క్యాడర్ నడువాలి. వ్యక్తిగత కక్షలకుపోతే అవతలి అభ్యర్థికి లబ్ధి జరుగుతది. 2028లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేద్దామని శపథం చేద్దాం.' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

ఏడాదంతా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు.. బ్రహ్మాండంగా కార్యక్రమాలు : కేటీఆర్

పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ సెలెబ్రేషన్స్ జరుపుకోబోతున్నామని, ఈ రజతోత్సవంలో ఏడాదిపాటు బ్రహ్మాండంగా కార్యక్రమాలు ఉంటయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అన్ని జిల్లాల్లో, అన్ని నియోజకవర్గాల్లో, హైదరాబాద్‌లో రజతోత్సవ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..
తెలంగాణ ఉద్యమం మొదలు, అధికార పార్టీగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ సాధించిన విజయాల వరకు ఈ తరం పిల్లలకు తెలిసే విధంగా శిక్షణా శిబిరాలు ఉంటయ్. ఫొటో ఎగ్జిబిషన్‌లు ఉంటయ్. డాక్యుమెంటరీలు ఉంటయ్. ఏడాది మొత్తం అదే పని ఉంటది. ఏప్రిల్ 27న వరంగల్‌కు లక్షలాదిగా అందరం తరలిపోవాల్సి ఉంటది. సాయుధ పోరాటంలో సుద్దాల హన్మంతు తన పాట ద్వారా చెప్పినట్టు బండెనక బండిగట్టి ఏ బండి దొరికితే ఆ బండ్లె వరంగల్‌కు రావాలె. దేశం మొత్తం నివ్వెరపోయే విధంగా సభ జరగాలె. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని మాట్లాడే సన్నాసుల నోరు మూయించే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలె. ప్రతి నియోజవర్గానికి రాష్ట్ర పార్టీ నుంచి పరిశీలకులు, సమన్వయకర్తలు వస్తరు. వాళ్లు మీరు ఏంజేయాలో చెప్తరు.' అని కేటీఆర్ చెప్పారు.

- అధికారంలో వచ్చిన తర్వాత ఒక్కొక్కన్ని ఏం చేయాలో అది చేద్దాం : కేటీఆర్

కాంగ్రెసోళ్లు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెప్పినా ప్రజలు ఇందిరమ్మ రాజ్యం గురించి మర్చిపోయి ఓట్లేసిండ్రని, ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ రాజ్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎమర్జెన్సీ రాజ్యమే నడుస్తోందని, సోషల్ మీడియాలో ఒక పోస్టుపెడితే పోలీసోడు ఫోన్ చేస్తున్నడని చెప్పారు. పోలీసోడు దొంగలవట్టుడు విడిచిపెట్టిండని, బీఆర్ఎస్ వాళ్ల వెంబడి పడుడే నేర్చుకున్నడని ఎద్దేవా చేశారు.
తాను మీ అందరికి ఒక్కటే మాట ఇస్తున్నానని, తాను కేసీఆర్ అంత మంచివాన్ని కానని, మళ్ల మన టైమ్ వస్తదని, బరాబర్ మన టైమ్ వస్తదని, వేధించేటోళ్ల పేర్లు రాసి పెట్టుండ్రని, అధికారంలోకి వచ్చినంక ఒక్కొక్కన్ని ఏంజేయాలో అది జేద్దామని అన్నారు. వదిలిపెట్టే సమస్యే లేదని చెప్పారు. 'కొంతమంది మేం రిటైరైతం, ఇంటికి పోతం ఏంజేస్తరని అనుకుంటున్నరమో.. రిటైరైనా వేరే దేశానికి పోయినా రప్పించి అన్ని లెక్కలు సెటిల్ జేస్తం. కితాబ్ మొత్తం చూస్తం.' అని హెచ్చరించారు.
'కేంద్రం డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తోంది. జనాభా ధామాషా పద్ధతిలో నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని అంటోంది. అంటే ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో ఎంపీ సీట్లను పెంచి, తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో ఎంపీ సీట్లను తగ్గిస్తమంటోంది. నాడు భారత ప్రభుత్వం జనాభా నియంత్రణ కోసం కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేస్తే.. దక్షిణాది రాష్ట్రాలు పాటించినయ్. ఈ రాష్ట్రాలతోపాటు ఒడిశా, పంజాబ్, పశ్చిమబెంగాల్ లాంటి కొన్ని ప్రగతిశీల రాష్ట్రాలు కూడా కేంద్ర ప్రభుత్వం మాట విన్నయ్. కానీ ఇప్పుడు కేంద్రం ఏంచేస్తనంటుంది. తన మాట విన్న రాష్ట్రాలకు అన్యాయం చేసి, మాట వినని యూపీ, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు మేలు చేస్తనంటోంది. ఇదెక్కడి న్యాయం. అందుకే నిన్న తమిళనాడు ఎంకే స్టాలిన్ నేతృత్వంలో సమావేశమైనం. కేంద్రం పోకడను అడ్డుకోవాలని నిర్ణయించినం.' అని కేటీఆర్ చెప్పారు.

కాంగ్రెస్ పెట్టే బాధలు భరించలేక అందరూ కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరు : కేటీఆర్

బీఆర్ఎస్ పార్టీ 24 ఏళ్లు పూర్తిచేసుకుని 25వ ఏడులోకి అడుగుపెట్టబోతున్నదని, ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిస్థితి గురించి చెప్పుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ మూలకు పోయి ఏ రైతును పలుకరించినా గుడ్లల్లకెల్లి నీళ్లు దిరుగుతున్నయని, బాధపడుతున్నరని చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండనని, ఇప్పుడు బతుకులు అన్యాయమై పోతున్నయని చెబుతున్నరని తెలిపారు.
రైతులే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఎవరిని పలుకరించినా బాధ వ్యక్తం చేస్తున్నరని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పెట్టే బాధలు చూసి ఇప్పుడు అందరికీ కేసీఆర్ గుర్తుకొస్తున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధుకు రాంరాం చెప్తరని కేసీఆర్ ముందే చెప్పారుని, అయినా వినిపించుకోలేదని అన్నారు. కాంగ్రెసోళ్లు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెప్పినా ఓట్లేసిండ్రని, ఇందిరమ్మ రాజ్యమంటే ఎమర్జెన్సీ రాజ్యమనే సంగతి మర్చిపోయినట్టున్నరని వ్యాఖ్యానించారు.
ఒక్కటి మాత్రం వాస్తవమని ప్రజలకు ఏ కష్టమొచ్చినా, ఏ దుఃఖమొచ్చినా గుర్తుకొస్తున్నది కేసీఆరేనని కేటీఆర్ అన్నారు. ఆటోడ్రైవర్‌లు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరని చెప్పారు. ఉద్యోగులు కేసీఆర్ పెంచిన జీతాలను యాదిజేసుకుంటున్నరని తెలిపారు. నిరుద్యోగులు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటున్నరని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు తప్పైపోయిందని చెప్తున్నరని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతిబిడ్డ మళ్లీ ఓట్లు ఎప్పుడొస్తయా, గులాబీ జెండాకు ఎప్పుడు పట్టం కడుదామా అని ఎదురుచూస్తున్నరని చెప్పారు.

ఇయ్యాల భూమికి జానెడున్నోడు, మూడు ఫీట్లున్నోడు ఎగిరెగిరి పడుతున్నడు : కేటీఆర్

కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ పార్టీలు రెండూ తెలంగాణ ప్రజలను ఏళ్లుగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఇవాళ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కేటీఆర్ లేచి నిలబడి మైకు అందుకోగానే జనం సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపైనా, రేవంత్‌రెడ్డిపైనా, బీజేపీపైన విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టిన సందర్భాన్ని గుర్తుచేశారు.
కేసీఆర్ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టినప్పుడు చేసిన వాగ్ధానాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. 'తాను గొంగలి పురుగునైనా ముద్దాడుతా.. కుష్ఠురోగినైనా కౌగిలించుకుంటా.. ఆరెస్సెస్ నుంచి ఆర్ఎస్‌యూ దాకా, లెఫ్ట్ నుంచి రైట్ దాకా అన్ని పార్టీలను కలుపుకుపోతా.. మీరు ఓట్లేసి మమ్మల్ని ఎంపీలు, ఎమ్మెల్యేలు చేస్తే ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధిస్తా.. మధ్యలో తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి..' అని నాడు కేసీఆర్ చెప్పిన సందర్భాన్ని గుర్తుచేశారు.
అంతటి చిత్తశుద్ధితో కేసీఆర్ పార్టీ పెట్టారని అన్నారు. ఇయ్యాల భూమికి జానెడు ఉన్నోడు, మూడు ఫీట్లు ఉన్నోడు ఎగిరెగిరి పడుతున్నడని, తెలంగాణ గురించి ఏం తెల్వనోడు గూడా కేసీఆర్ ఏంజేసిండని మాట్లాడుతున్నరని ఎద్దేవా చేశారు. కాలం మనది కానప్పుడు వానపాములు కూడా నాగుపాములై బుసలు కొడుతుంటే చూడాలని, గ్రామ సింహాలు కూడా సింహాల లెక్క గర్జిస్తుంటే చూడాలని చెప్పారు.

పోరాటాల పురిటిగడ్డ ఈ కరీంనగర్ గడ్డ : కేటీఆర్

కరీంనగర్ జిల్లా పోరాటాల పురిటిగడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గారికి కరీంనగర్ జిల్లా అంటే సెంటిమెంటని, కరీంనగర్ నుంచి ఏ పని మొదలుపెట్టినా విజయవంతం అయితది అనే విశ్వాసం కేసీఆర్ గారికి ఉన్నదని, కాబట్టే పార్టీ పెట్టిన తర్వాత మొదటి బహిరంగ సభ సింహగర్జణ 2001 మే 17న ఎస్ఆర్ఆర్ కాలేజీలో పెట్టారని కేటీఆర్ చెప్పారు.
నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన గడ్డ కరీంనగర్ గడ్డ అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ నుంచి ఏ పని మొదలుపెట్టినా విజయవంతం అయితదని, అందుకే పార్టీ కార్యకర్తల తొలి సమావేశాన్ని కూడా కరీంనగర్‌లోనే పెట్టామని చెప్పారు. నాడు 'తెలంగాణ ఉద్యమం ఏడున్నది..? వైఎస్ సంక్షేమ పథకాల గాలిలో కొట్టుకుపోయింది' అని అప్పటి పీసీసీ అధ్యక్షుడు పిచ్చి ప్రేలాపనలు చేస్తే.. కేసీఆర్ ఉద్యమ ఊపు చూపించడానికి కరీంనగర్‌లో తన ఎంపీ పదవికి రాజీనామా చేసి మళ్లీ బరిలో దిగారని గుర్తుచేశారు. అప్పుడు కేసీఆర్‌ను ఏకంగా 2 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించి కరీంనగర్ దమ్మేందో చూపెట్టిన గడ్డ కరీంనగర్ గడ్డ అని కొనియాడారు. పోరాటాల పురిటిగడ్డ ఈ కరీంనగర్ గడ్డ అని ప్రశంసలు కురిపించారు.
బీఆర్ఎస్ పార్టీ ఒక ప్రత్యేకమైన పార్టీ అని, ఈ దేశంలో ఎన్నో పార్టీలు పుట్టినయ్.. మాయమైపోయినయ్.. అని, ఉద్యమ పార్టీగా పుట్టి పదేళ్లు అధికార పార్టీగా వెలుగొందిన పార్టీ అని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల తలరాతలు మార్చిందని అన్నారు. గత 16 నెలల నుంచి అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తూ ప్రతిపక్ష పార్టీ అంటే ఎట్లుండాల్నో చాటిచెబుతోందని చెప్పారు. మన పార్టీ పుట్టింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనే ఒకే ఒక్క లక్ష్యంతోనని, 25 ఏళ్ల క్రితం 2001 ఏప్రిల్ 27న పెద్దలు కేసీఆర్ గారి నాయకత్వంలో జయశంకర్ గారి లాంటి ఎంతో మంది మహానుభావుల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ పురుడుపోసుకున్నదని గుర్తుచేశారు.

## న్యాయమూర్తి నివాసంలో కాలిన నగదు వీడియో విడుదల చేసిన సుప్రీంకోర్టు.. ఆ డబ్బుతో తనకు సంబంధం లేదన్న ఢిల్లీ హైకోర్టు జడ్జి



సత్యమేవ జయతే - న్యూఢిల్లీ న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో మార్చి 14న హోలీ రోజున జరిగిన అగ్నిప్రమాదంలో డబ్బుల మూటలు కాలినట్లు ఆరోపణలు వచ్చాయి. స్టోర్ రూమ్‌లో కాలిన డబ్బుకు సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్‌ను శనివారం రాత్రి సుప్రీంకోర్టు విడుదల చేసింది. వీటితో పాటు సంబంధిత నివేదికను కూడా సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆధ్వర్యంలో ఈ సంఘటనపై అంతర్గత దర్యాప్తు జరుగుతున్నది. ఈ వివాదం నేపథ్యంలో జస్టిస్ యశ్వంత్ వర్మకు న్యాయపరమైన విధులు అప్పగించవద్దని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీకే ఉపాధ్యాయను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశించారు. కాగా, కాలిన డబ్బుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ స్పష్టం చేశారు. తనను కించపరిచేందుకు ఉద్దేశపూర్వకంగా జరిగిన కుట్రగా ఆయన ఆరోపించారు. కాలిన నగదు ఫొటోలు, వీడియో క్లిప్ ప్రామాణికతను ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తనకు కేటాయించిన నివాసంలోని స్టాఫ్ క్వార్టర్స్‌కు సమీపంలో ఉన్న స్టోర్ రూమ్‌లో మంటలు చెలరేగాయని అన్నారు. పాత ఫర్నీచర్, గృహోపకరణాలు, తోట పనికి వినియోగించే వస్తువులు ఉంచే స్టోర్ రూమ్ అని తెలిపారు. తాళం వేయని ఈ స్టోర్ రూమ్‌కు తన నివాసానికి నేరుగా అనుసంధానం లేదని చెప్పారు.మరోవైపు తాను, తన భార్య మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు వెళ్లినప్పుడు ఆ రోజు రాత్రి వేళ ఆ స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగిందని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ తెలిపారు. తన కుమార్తె, వృద్ధురాలైన తల్లి ఆ సమయంలో ఇంట్లో ఉన్నట్లు చెప్పారు. ఆ స్టోర్ రూమ్‌లో మంటలు చెలరేగడంతో తన కుమార్తె, ప్రైవేట్ సెక్రటరీ అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. మంటలను ఆర్పినప్పుడు తన కుటుంబ సభ్యులు, సిబ్బంది దూరంగా ఉన్నారని చెప్పారు. ఆ సమయంలో అక్కడ ఎలాంటి నగదు కనిపించలేదని అన్నారు.
కాగా, తాను గానీ, తన కుటుంబ సభ్యులు గానీ ఎప్పుడూ ఆ స్టోర్ రూమ్‌లో డబ్బులను నిల్వ చేయలేదని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ తెలిపారు. అలాగే కాలిన కరెన్సీ అవశేషాలు ఏవీ ఫైర్ సిబ్బంది తమకు చూపించలేదని చెప్పారు. ఒకవేళ అంత పెద్ద నగదును నిజంగా రికవరీ చేసి ఉంటే దాని గురించి తమకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. తమ నివాసం నుంచి వేరుగా ఉన్న స్టోర్‌రూమ్‌లో డబ్బుల మూటలు కాలినట్లుగా వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవి, అశాస్త్రీయమైనవి అని ఆయన ఖండించారు.

# చామ దుంపలను తేలిగ్గా తీసిపారేయకండి.. వీటితో ఎన్ని లాభాలు ఉంటాయో తెలుసా..?

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు మనకు అన్ని కాలాల్లోనూ దుంపలు అందుబాటులో ఉంటాయి. వీటిని కొందరు ఉడికించి తింటే కొందరు కూరగా చేసి తింటారు. ఎలా తిన్నా సరే పలు రకాల దుంపలు మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. దుంపల విషయానికి వస్తే ప్రధానంగా చెప్పుకోదగినవి చామ దుంపలు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. వీటితో చాలా మంది పులుసు చేస్తుంటారు. టమాటాలు వేసి వండినా కూడా ఇవి రుచిగానే ఉంటాయి. చామ దుంపలను తినడం వల్ల మనకు అనేక పోషకాలు లభిస్తాయి. అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇవి అందిస్తాయి. చామ దుంపలు జిగురుగా ఉంటాయని కొందరు వీటిని తినరు. కానీ వీటిని తినకపోతే అనేక ప్రయోజనాలను కోల్పోతారు. చామ దుంపలను 100 గ్రాములు తింటే120 క్యాలరీల శక్తి లభిస్తుంది.



- బరువు తగ్గుతారు..

కానీ ఈ దుంపల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. కనుక అన్ని క్యాలరీలు లభించినప్పటికీ వెంటనే అవి మనకు అందవు. ఆలస్యంగా రక్తంలో కలుస్తాయి. కనుక షుగర్ ఉన్నవారు కూడా ఈ నిర్భయంగా ఈ దుంపలను తినవచ్చు. పైగా ఈ దుంపలను తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. చామ దుంపల్లో అధికంగా ఉండే ఫైబర్ ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఆహారం తినరు. జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. చామ దుంపలను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఈ దుంపలను తినడం వల్ల పొటాషియం అధికంగా లభిస్తుంది. ఇది రక్త ప్రసరణను పెంచుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి చామ దుంపలు ఎంతో మేలు చేస్తాయి.

- హార్ట్ ఎటాక్ రాకుండా..

ఇతర దుంపల మాదిరిగానే చామ దుంపల్లోనూ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక నాన్ వెజ్ తినలేని వారికి ఇవి మంచి ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు. ఈ దుంపలను తింటే ప్రోటీన్లు లభించి శరీరానికి శక్తి అందుతుంది. కండరాలు నిర్మాణం అవుతాయి. చామ దుంపల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. చామ దుంపలను తింటే రక్త నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకోవచ్చు. ఇది హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుతుంది. చామ దుంపల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చామ దుంపలను తింటే పురుషుల్లో లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. దీంతో శృంగారంలో చురుగ్గా పాల్గొంటారు. ఈ దుంపలు నపుంసకత్వాన్ని పోగొడతాయి.

- స్త్రీలకు మేలు చేస్తాయి..

చామ దుంపల్లో ఉండే సమ్మేళనాలు స్త్రీలకు ఎంతో మేలు చేస్తాయి. రుతుక్రమం సరిగ్గా వచ్చేలా చేస్తాయి. దీంతో స్త్రీలలో రుతు సమస్యలు ఉండవు. చామ దుంపలను ఆహారంలో భాగం చేసుకుంటే ఇందులోని పీచు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. గ్యాస్, అసిడిటీ సమస్యలు తగ్గిపోతాయి. ఇలా చామ దుంపలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు చామ దుంపలకు దూరంగా ఉండాలి. వీటిని తింటే అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి వారు వీటికి దూరంగా ఉంటే మంచిది.

# ఆల్‌బుఖరా పండ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చి తినండి.. ఎందుకంటే..?

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

మార్కెట్‌లో మనకు రకరకాల పండ్లు దర్శనం ఇస్తుంటాయి. వాటిల్లో ఆల్‌బుఖరా పండ్లు కూడా ఒకటి. ఇవి చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. టేస్ట్ కూడా పుల్లగా భలేగా ఉంటుంది. ఈ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. ఆల్‌బుఖరా పండ్లు చూసేందుకు ఆకర్షణీయంగా కనిపించడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆల్‌బుఖరా పండ్లను చూడగానే చాలా మందికి నోరూరిపోతుంది. వీటిని చాలా మంది అంతగా పట్టించుకోరు. కానీ ఈ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.



- షుగర్ లెవల్స్‌కు చెక్..

ఆల్‌బుఖరా పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. సాధారణంగా ఇతర పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కానీ ఆల్‌బుఖరా పండ్లను తింటే మాత్రం రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఆల్‌బుఖరా పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో ఉపయోగపడతాయి.

- జ్వరం తగ్గుతుంది..

ఆల్‌బుఖరా పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దగ్గు, జలుబు, జ్వరం తగ్గుతాయి. జ్వరం వచ్చిన వారు ఈ పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. ఆహారం తినాలన్న ఆసక్తి పెరుగుతుంది. రుచి లేకపోవడం తగ్గుతుంది. ఆకలి పెరుగుతుంది. ఈ పండ్లను తింటే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గిపోతాయి. ఆల్‌బుఖరా పండ్లు మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉన్నాయి. వీటిని ఎప్పుడంటే అప్పుడు తినవచ్చు. ఈ పండ్లలో ప్రో సైయానిడిన్, నియోక్లోరోజెనిక్ యాసిడ్, క్వ్యూర్‌సెటిన్ తదితర ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి వాపులను, నొప్పులను తగ్గిస్తాయి. కనుక ఒళ్లు నొప్పులు లేదా కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు ఈ పండ్లను తింటే ఉపశమనం పొందవచ్చు.

- రక్తహీనత తగ్గుతుంది..

ఆల్‌బుఖరా పండ్లను తినడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు దెబ్బ తినకుండా ఉంటాయి. క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే ఫినోలిక్ సమ్మేళనాలు అనేక వ్యాధులను నయం చేస్తాయి. ఆల్‌బుఖరా పండ్లను కేవలం జ్వరం వచ్చినప్పుడు మాత్రమే కాదు, ఇతర సమయాల్లోనూ తినవచ్చు. దీంతో రోగాలు రాకుండా ముందుగానే అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఐరన్, విటమిన్ ఎ కూడా సమృద్ధిగానే ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. ఇలా ఆల్‌బుఖరా పండ్లను తినడం వల్ల అనేక అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ పండ్లు మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 40 వేలు అందించాలి

### వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ. 40 వేలు అందించాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్ మహబూబ్‌నగర్ : వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగానికి ప్రతి ఎకరాకు రూ. 40వేలు ఆర్థిక సహాయం అందించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ మండల పరిధిలోని బొక్కలోని పల్లి, రామచంద్రపూర్, తెలుగు గూడెం, జమిస్తాపూర్ తదితర గ్రామాల్లో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉందని, తిండి తిప్పలు లేకుండా నాటు పెట్టుకున్న రైతులకు కోత దశలో ఉండగా వడగండ్ల పంటలను దెబ్బతీసిందని తెలిపారు. వాన పంటలు నష్టపోతే అధికారులు ఎవరూ గ్రామానికి రాలేదని రాలేదు, కనీసం రైతులను ఓదార్చలేదని ఆరోపించారు.అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేయాలని, ప్రతి ఎకరాకు రూ. 40 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలి. తక్షణ సహాయం కింద రూ . 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన మహిళా రైతు జ్యోతికి ఆయన ఆర్థిక సహాయం అందించారు .



- కేసీఆర్.. కేటీఆర్ దృష్టికి తీసుకెళతాం

ప్రభుత్వం ఆదుకోకుంటే రైతులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తామని, సమస్యను కేసీఆర్ , కేటీఆర్ దృష్టికి తీసుకెళతానని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాయమాటలతో రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతులకు ఇంతవరకు రైతు భరోసా రాలేదని, రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు.

ఆయన వెంటే మాజీ మంత్రి గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మహబూబ్‌నగర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాసులు, రాజగోపాల్ యాదవ్, బొక్కలోనిపల్లి మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతయ్య యాదవ్, బొక్కలోనిపల్లి పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నయ్య యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు మారుతి గౌడ్, నాగులు, వెంకటయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు.

సత్యమేవ జయతే/హత్నూర:హత్నూర మండల దౌల్తాబాద్(కసాల) తెలంగాణ తల్లి చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదినం పురస్కరించుకొని పార్లమెంట్ లో ఉన్న ఏడు నియోజకవర్గాలకు 7 అంబులెన్సులు వాహనాలను సొంత నిధులతో కేటాయించి ఏకైక వ్యక్తి రగన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బిట్ల మహేష్, నాయకులు శ్రీశైలం, కొలని రవి, కమలాకర్, శ్రీకాంత్, పాండు,మల్లేష్,కుమార్,గణేష్, నాగరాజు గౌడ్, సాయిరాం, శేఖర్,వెంకటేష్,రమేష్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రమాదకరంగా మ్యాన్‌హోల్స్.. పట్టించుకోని ఇంజనీరింగ్ విభాగం అధికారులు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తుర్కయంజాల్ మున్సిపాలిటిలో ఎక్కడబడితే అక్కడ మ్యాన్‌హోల్స్ నోళ్లు తెరచుకున్నాయి. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో మ్యాన్ హోల్స్ పై కప్పులు అనేక ప్రాంతాల్లో ధ్వంసమయ్యాయి. తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో మ్యాన్ హోల్ ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. మ్యాన్‌హోల్స్ పై కప్పులు లేకపోవడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధానంగా రాత్రి వేళలో ఆ దారిలో వేళ్లే వారు మ్యాన్‌హోల్ మూత తెరచి ఉండటంతో అందులో పడి గాయాల పాలవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక చాలాచోట్ల మ్యాన్ హోల్స్ ద్వారా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## డి హెచ్ పి ఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్




సత్యమేవ జయతే:మెదక్‌దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్)మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం టిఎన్జీఓ భవన్ లో డి హెచ్ పి ఎస్ జిల్లా మూడో మహాసభలు ముగిశాయి.డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా బి. సంతోష, ఉపాధ్యక్షులు గా కిషన్, శ్రీనివాస్, ఎర్ర దాసు, లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి గా సంగమేశ్వర్, సహాయ కార్యదర్శులు గా బిక్షపతి, వినయ్ లను నియమించారు.ఈ సందర్బంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష, సంగమేశ్వర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ ను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన భూమిలేని దళితులందరికి భూమి ఇవ్వాలన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లో మౌళిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత కు వంద శాతం సబ్సిడీ పై రుణాలు మంజూరు చేసి ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు ప్రత్యేక వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు.వచ్చే నెల లో మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ లో తొలగించిన అంబేద్కర్ విగ్రహాలను వెంటనే ఏర్పాటుచేయాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ మహాసభల్లో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి,ఏఐటియూసి జిల్లా కార్యదర్శి నందం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, దినాకర్, డి హెచ్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు భగత్ సింగ్ కేవీపీస్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... 94వ వర్ధంతి" సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా కెవిపిఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్" మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు లు యువతకు ఆదర్శం వారి స్ఫూర్తితో పాలకవర్గాలపై విద్యార్థుల, కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు.

# సత్యమేవ జయతే



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




కొండాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1989-1990 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడు చదువుకున్న విషయాలను పాఠశాలలో కలిసిమెలిసి ఉన్నటువంటి విషయాలను , జీవితంలో ఎదుర్కొంటున్న అనుభవాల మీద గాని తమ తమ జీవితాల గురించి ఒక్కొక్కరుగా అనేక విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లచ్చ గౌడ్, సాదత్ అలీ , విద్యార్థులు వెంకన్న పంతులు, శివకుమార్, రాజేంద్రప్రసాద్, యన్ శేఖర్,, ప్రభు యాదవ్, దొబ్బల మల్లేశం, రాచప్ప తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కు దూరంగా ఉంటే క్షయ దగ్గరకి రాదు.

### - పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత

### - మాచన రఘునందన్



సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి :పొగాకు, ధూమపానం అలవాట్లకు దూరంగా ఉంటే క్షయ వ్యాధి కి దూరంగా ఉన్నట్టే అని పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ సూచించారు.
మార్చి 24 ను ప్రపంచ వ్యాప్తంగా
క్షయ వ్యాధి దినోత్సవం గా జరుపుతారని రఘునందన్ చెప్పారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ..క్షయ వ్యాధి కి పొగాకు ఎలా కారకం అవుతుంది అన్న విషయం పై అవగాహన కలిగి ఉండాలన్నారు.
క్షయ వ్యాధి చికిత్స కంటే నివారణ నే మంచిదని హితవు చెప్పారు. ఒకవేళ, క్షయ వ్యాధి వచ్చినట్లైతే దానిని ముందుగా గుర్తించి చికిత్స చేయించుకోవడం ఉత్తమం అని సూచించారు.
క్షయ వ్యాధి వచ్చిందని ఈ ఆధునిక కాలంలో భయపడవలసిన అవసరంలేదన్నారు. టీ బి కి పూర్తి స్థాయిలో చికిత్సఉందని స్పష్టం చేశారు.
కొన్ని సందర్భాల్లో మాత్రమే..పొగాకు, ధూమపానం అలవాట్ల కు దూరంగా ఉండక పోవడం వల్ల నో ఆ అలవాట్లు ఉన్న వారితో దూరంగా ఉండక పోవడం వల్ల కూడా క్షయ ప్రాణాలను సైతం బలితీసుకునే అవకాశం లేకపోలేదని రఘునందన్ హెచ్చరించారు.
మన దేశంలో క్షయ వ్యాధి గురించి, దాని లక్షణాల గురించి ఇప్పటికి చాలామందికి అవగాహన ఉన్నప్పటికీ పొగాకు, ధూమపానం అలవాట్ల ను వాటి పర్యవసానాలను తక్కువగా అంచనా వేయడం వల్లే క్షయ ముదిరాక ఆ దశ లో వ్యాధిని గుర్తించడం వల్ల పరిస్థితి చేజారుతోందన్నారు.
కొన్ని లక్షణాలను బట్టి క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడానికి వీలుందన్నారు. అయితే ముఖ్యంగా ప్రజలకు విజ్ఞప్తి చేసేది ఏమిటంటే పొగ త్రాగడం వలన, పొగాకు అలవాటు వల్ల,ఆ అలవాట్లు ఉన్న వారితో అత్యంత సాన్నిహిత్యంగా మెలగడం వల్ల,క్షయ సోకే ప్రమాదం చాలా వుంది. ఈవ్యాధి బారినపడి పలువురు ఆరోగ్య పరంగా, ఆర్థికంగా చాలా నష్ట పోతున్నారు.
ఎవరైనా సరే ధూమపానానికి దూరంగా వుండడం మంచిది. పొగ తాగవద్దని, ధూమ పానానికి దూరంగా వుండాలని ఈ సందర్భంగా మాచన రఘునందన్ జన బాహుళ్యాన్ని
కోరారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ను వెంటనే రద్దు చేయాలి

### - ఆన్ లైన్ పేరుతో గరణ మోసం

### - శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఆదివారం రోజున ఉప్పల్ క్రికెట్ స్టేడియం దగ్గర శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే అద్వరం లో నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం గణేష్ మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు అన్ లైన్ పేరుతో సుమరు 50 వేలా నుండీ 60 వేలా టికెట్లను అరగంటలో విక్రాయం చెయడం జరిగింది ఆన్ లైన్ పేరుతో క్రికెట్ అభిమానులకు మోసం జరిగిందని దీనిపై పూర్తిగా విచారణ జరిపించి దీని వెనుక ఎంతటి వారు ఉన్న వదిలి పెట్టకుండా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ను వెంటనే రద్దు చేయాలి శివసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోశివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జి పూస శ్రీనివాస్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రేటర్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు గణేష్ గౌటే గోపాల్ నర్సింగ్ విక్రమ్ శ్రీనివాస్ రెడ్డి మనోజ్ దీపక్ రాజేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు పని చేయాలి-



తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.





సత్యమేవజయతే వికారాబాద్ జిల్లా....తాండూరు పట్టణంలోని ఎస్ వి గార్డెన్స్ లో నియోజకవర్గ పరిధిలో గల ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలతో కిక్కిరిసిన సభా ప్రాంగణం.
ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై సభను ఉద్దేశించి మాట్లాడిన పలువురు నాయకులు.
ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.
రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనేదే సీఎం గారి లక్ష్యం.
ప్రతి పేదోడి సొంతింటి కళ నెరవేరే సమయం ఇది. దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి గారు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది.
మన తాండూరు అసెంబ్లీ పరిధిలో కూడా మండలానికి ఒక గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది.
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది.
గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టి నిర్ణయాలు తీసుకొని అర్హులను ఎంపిక చేయాల్సి ఉంటుంది.
ప్రజల కోసం పని చేస్తూ పార్టీ బలోపేతానికి కూడా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు కృషి చేయాలి.
ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పై గ్రామాలలో చర్చించి, వాస్తవాలు జనాలకు చేరవేసే బాధ్యత కమిటీ సభ్యులదే.
దేశంలో ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రంలో మన ప్రజా ప్రభుత్వం చేస్తుంది.
రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను, ఉద్యోగస్తులను ఇలా అన్ని వర్గాల సంక్షేమంకై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది.
ఓవైపు ఆర్థిక భారం ఉన్న, దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత మన ప్రభుత్వానిది.
గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ గాడితప్పి, పాలన చిన్నాభిన్నమై ఏ వర్గాన్ని సంతృప్తి పర్చలేదు.
మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులాల వారిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వాటికి బడ్జెట్లో నిధులు కూడా కేటాయించడం జరిగింది.
గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లన్ నిధులు పూర్తిగా దుర్వినియోగం చేయడం జరిగింది, మనం అధికారంలోకి వచ్చిన వెంబడే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పకడ్బందిగా అమలు చేసి చూపుతున్నాం.
ప్రజా ప్రభుత్వంలో స్వయం సహాయక సంఘాలకు పూర్వ వైభవం వచ్చింది.
బ్యాంకు లింకేజీ ద్వారా శ్రీనిధి ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా మన ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది.
మహిళలు కేవలం ఉచిత బస్సులో ప్రయాణించడమే కాదు, మహిళలే బస్సులు నడిపే విధంగా వారికి రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయించిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం.
రూ.500 కు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇచ్చి కట్టెల పొయ్యికి బై బై చెప్పేట్లు చేసింది మన ప్రజా ప్రభుత్వం.
జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు అమలైతేనే దేశంలో సామాజిక న్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ గారు భావిస్తున్నారు.
ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారమే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలోనే కులగణన పూర్తి చేయడం జరిగింది.
బీసీలు అంటే వెనుకబడిన వర్గాలు కాదు వెన్నుముక వర్గాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భావిస్తున్నారు.
ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారమే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలోనే సమగ్ర కులగణన పూర్తి చేయడం జరిగింది.
బీసీ లకు 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ద్వారా అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం జరగబోతుంది.
గత ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ధర్నాలు చేసేవారు, కానీ మన ప్రభుత్వంలో నోటిఫికేషన్లు వచ్చాక ప్రిపరేషన్ కు సమయం ఇవ్వాల్సిందిగా ధర్నాలు చేస్తున్నారంటే నిరుద్యోగులపై మన ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది.
వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో ఉన్న 55 వేల మంది పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలలో సంతోషాన్ని నింపిన ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి
ముఖ్యంగా మన తాండూర్ అభివృద్ధి విషయానికి వస్తే అన్ని మండల కేంద్రాల నుంచి నియోజవర్గ హెడ్ క్వార్టర్స్ కు నాలుగు లైన్ల రహదారులు మంజూరు అయ్యాయి.
నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ,తండాకు రహదారుల నిర్మాణం రానున్న రెండు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో జరగబోతుంది.
వచ్చే రెండేళ్లలో తాండూర్ లో రహదారుల సమస్య ఉండదు.
గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాలలో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు తెచ్చి, నాణ్యమైన పనులు చేసే విధంగా అధికారులను నాయకులను ప్రోత్సహించడం జరిగింది.
ఈ ప్రాంతం బాగుపడాలంటే ఇక్కడ విద్యావ్యవస్థ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తాండూర్ నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
తాండూర్ లో ఏ చిన్నపాటి వర్షం పడిన సముద్రాన్ని తలపిస్తుంది, భవిష్యత్తులో ఇలా జరగకూడదనే ఉద్దేశంతో గొల్లచెరువు, చిలుక వాగు ప్రక్షాళన పనులు ప్రారంభమయ్యాయి.
అతి త్వరలో తాండూర్ మున్సిపల్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, కాగ్న నది నుండి మంచి నీటి సరఫరా కూడా చేపట్టబోతున్నాం.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంకిలబ్ జిందాబాద్ భగత్ సింగ్ హమారా హై...సిపిఎం జిల్లా కార్యదర్శి మహిపాల్.

సత్యమే వ జయతే. వికారాబాద్ జిల్లా..వికారాబాద్ పట్టణం లో సామ్రాజ్యవాద బ్రిటీష్ తెల్లదొరల తొత్తులరా కబర్దర్ తెల్లదొరలను తరిమికొట్టి తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకుందాం- భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీర యువకిషోరాలు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లకు సామాజిక విప్లవ జోహార్లు
నవ్వుతూ ఉరికంబమెక్కి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన నీయోధులారా... మీకు ఇవే నా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను మహాయోధుల 94వ వర్ధంతివికారాబాద్ జిల్లా కేంద్రంలో నీ ఎన్టీఆర్ చౌరస్తా లో షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా నివాళ్ళు అర్పించడం జరిగిందీ. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ .... దేశం కోసం ప్రాణాలు అర్పించిన యువ కిషోరులు భగత్ సింగ్ రాజు గురు సుకదేవ్ లు...భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీర యువకిషోరాలు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లకు సామాజిక విప్లవ జోహార్లు...
నవ్వుతూ ఉరికంబమెక్కి రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన నీయోధులారా... మీకు ఇవే నా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. మహాయోధుల 94వ వర్ధంతి నివాళులు అర్పించిన ఎర్రజండ నాయకులు కార్యకర్తలు...అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న దేశాన్ని నేడు పాలకులు మళ్ళీ బ్రిటీష్ తెల్లదొరల చేతిలో పెడుతున్నారు అమెరికా సామ్రాజ్యవాద దేశాలకు తలోగి అడుగులకు మడుగులు ఒత్తుతూ నా పాలకులు తయ్యారయ్యారు అన్నారు. దేశంలో ఉన్న పేదలకు రైతులకు గిట్టుబాటు ధరలు లేవ్, కార్మికులకు ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనాలు లేవ్. లేబర్ కొడ్లను మారుస్తూ ఉన్న చట్టాలను అమలు చెయ్యకుండా, హక్కులు అడుగుతున్న అన్ని



వర్గాల ప్రజలను మోసం చేస్తు ఎక్కడికక్కడ నిర్బంధిస్తున్నారు. దేశంలో మహిళలు యువకులు విద్యార్థులు కార్మికులు కర్షకులు నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక విలువలు హక్కులు కాపాడుకునేందుకు పోరాటాలకు కదలి రావాలని అన్నారు. అడుకుంటే వచ్చేది భిక్షం - పోరాడితే వచ్చేది హక్కులు అన్నారులి మనమందరం మతోన్మాదాన్నికి వ్యతిరేకంగా, కులోన్మడానికి వ్యతిరేకంగా, పోరాటాలు చెయ్యాలి. దేశభక్తి అంటే ఇతరులకు దుశించడము. ద్వేషించడం కాదు తేనె తిందిపైన, కట్టుకునే బట్టాలపైన ఆంక్షలు విధించడం కాదు దేశభక్తి అంటే, దేశభక్తి అంటే దేశంలో పేదరికం నిర్మూలించబడాలి సామాజిక సమానత్వం కోసం పనిచేయాలి అందరికీ సమాన హక్కులు ఉండాలి. దీనికోసం పోరాడాలి దీనికోసం ప్రాణాలు అర్పించాలి అన్నారు. భగత్ సింగ్ అన్నారు. నేడు డిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతలు అసెంబ్లీలో భగత్ సింగ్ అంబేత్కర్ ఫోటోలు తీసేసి ...బ్రిటీషోని బుట్లు నాకిన సావర్కర్ ఫోటోలు పెట్టడం చాలా దుర్మార్గం. అందుకే ప్రశ్నించే%శీ%దుకు నేడు యువత ముందుకు రావాలి అన్ని రంగలో ముందుండాలి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని, అమరవీరుల పోరాడి తెచ్చిన స్వాతంత్ర్యాన్ని భారత రాజ్యాంగాన్ని అందులో ఉన్న హక్కును కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని కోరుతున్నాము. దేశంలో మతోన్మాదులు ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్,మహి నాయకులు జోగు లాలయ్య, శ్రీనివాస్ నాగారం మాణిక్యం శంకర్ రాజు శివ కుమార్, శంకర్, సువాలి చందర్ నాయక్ రాజేందర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ 32 వార్డ్ లో ఇఫ్తార్ విందు.కు హాజరైన సుధాకర్ రెడ్డి..

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. మున్సిపల్ లోని శివరాం నగర్ కాలనీలొ(32 వ వార్డు) కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ. జిలాని మరియు బాదాం అశోక్ నిర్వహించిన ఈఫ్తార్ విందు కార్యక్రమంలొ ముఖ్య అతిథిగా పాల్గొన్న వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్బంగా వార్డులోకి ముస్లిం మైనారిటీలకు రంజాన్ ఉపవాస దీక్ష శుభాకాంక్షలు తెలిపారు అదేవిదంగా ఈ కార్యక్రమం లొ మాజీ మార్కెట్ చైర్మన్ రా%శీ%చంద్రారెడ్డి రమేష్ సర్ఫా రాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# మెదక్ టూ రామాయంపేట

# సైకిల్ పై సవారీ చేసిన కలెక్టర్

**రామాయంపేట బస్టాండ్ ఆకస్మిక తనిఖీ**

**రామాయంపేట నుంచి తిరిగి బస్సులో మెదక్ ప్రయాణం**

**మహాలక్ష్మి పథకం అమలు తీరు తెలుసుకున్న కలెక్టర్**

**కలెక్టర్ పై ప్రశంసల వెల్లువ**

సత్యమేవ జయతే:మెదక్మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్నంగా ఆలోచనలు చేస్తూ జిల్లాలో పాలన సాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలుతీరును స్వయంగా ప్రజలను అడిగి తెలిదుకుంటున్నారు.తనదైన శైలి లో పాలన సాగిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు సైకిళ్ల పై సవారీ చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి రామాయంపేట వరకు సైకిల్ పై వెళ్లి రోడ్డు పనులు పరిశీలించారు. రామాయంపేట బస్టాండు లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రామాయంపేట బస్టాండ్ లో త్రాగునీరు, ప్రయాణికులు సేదతీరు బస్టాండ్ లో ఉన్న బెంచీలు, ఇతర వసతులను పరిశీలించారు. శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు. అనంతరం రామాయంపేట నుంచి మెదక్ పట్టణానికి టికెట్ తీసుకోని సాధారణ ప్రయాణికుడిలా ఆర్టీసీ బస్సులో నిల్చుని కలెక్టర్ దంపతులు ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారి సహకారంతో ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి బస్టాండ్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని చెప్పారు అందులో భాగంగానే మెదక్,రామాయంపేట బస్టాండ్ ను సందర్శించడం జరిగిందన్నారు.మహిళా సాధికారతి లక్ష్యంగా మహిళలకు ఆర్టీసీ మహాలక్ష్మి పథకం సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందన్నారు. సరిపడా బస్సులు ప్రయాణికులు కేటాయించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలకే స్వయంగా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకి తిప్పిన ఎడల వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వాళ్ళవుతామని చెప్పారు. బస్టాండ్ లో తాగునీరు, పరిశుభ్రత , ప్రయాణికులకు సౌకర్యాలు బాగున్నాయని చెప్పారు. ఇంకా మెరుగైన సౌకర్యాలపై దృష్టి సారిస్తామని అన్నారు. మెదక్ బస్టాండ్ లో ఎక్స్ట్రా ప్లాట్ఫామ్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు, నూతన బస్సులు మెదక్ జిల్లాకు మంజూరయ్యే విధంగా నివేదికలు పంపించామని చెప్పారు. ప్రభుత్వం ఆర్టీసీ అభివృద్ధి చేసే దిశగా సానుకూల ధోరణితో వ్యవహరిస్తుందని వివరించారు. మహిళా ప్రయాణికులకు ఎక్కువ బస్సులు కేటాయించి వారి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సురేఖ సంబంధిత ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.










# పేరు మారింది.. పంచాయితీ మొదలయింది.. ఏపీలో హీటెక్కిన పాలిటిక్స్..

మొన్న హెల్త్ యూనివర్సిటీ ..నిన్న కడప జిల్లా..తాజాగా విశాఖ క్రికెట్ స్టేడియం..ఇలా ప్రతిచోటా వైఎస్ఆర్ పేరును తొలగిస్తోంది..ఏపీ ప్రభుత్వం. అటు పథకాలకు..ఇటు కట్టడాలకు దివంగత సీఎం పేరు తొలగించడంపై మండిపడుతోంది..వైసీపీ. ప్రభుత్వ తీరును నిరసిస్తూ విశాఖలో నేడు ఆందోళనకు పిలుపునిచ్చింది..ఆ పార్టీ.

%ఆంధ్రప్రదేశ్‌లో పేర్లమార్పు వివాదం మరోసారి రాజకీయరచ్చ రేపుతోంది. ఇటీవలే వైయస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా..వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది..ఏపీ కేబినెట్. ఇప్పుడు తాజాగా విశాఖలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీబీ వీడీసీఎం స్టేడియం పేరులో..వైఎస్ఆర్ పేరు మాయమయింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని తొలగించారని.. బాపట్లలో వైఎస్సార్ విగ్రహాన్ని తగలబెట్టారని ఆరోపిస్తున్నారు..వైసీపీ నేతలు. విశాఖలోని స్టేడియంకు వైఎస్ఆర్ పేరును తొలగించడాన్నినిరసిస్తూ నేడు స్టేడియం దగ్గర ఆందోళనకు పిలుపునిచ్చింది ఆ పార్టీ..

ఏపీలో అధికారం మారినప్పుడల్లా పేర్ల మార్పుపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది. గతంలో విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చింది. అధికారంలోకి రాగానే తిరిగి ఎన్టీఆర్ పేరును హెల్త్‌వర్సిటీకి పెట్టింది కూటమి ప్రభుత్వం. విశాఖ సీతకొండ హిల్‌వ్యూ పాయింట్‌ను గత వైసీపీ ప్రభుత్వం.. వైయస్ పేరు పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనికి అబ్దుల్ కలామ్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చింది.

అప్పుడు.. ఇప్పుడు.. పేర్లుఇలా..

2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది జగన్ ప్రభుత్వం.. జగనన్న, వైఎస్ఆర్ పేర్లతో పథకాలను అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్, వైఎస్ఆర్ పేర్లతో ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టింది. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చగా.. జగనన్న విద్యా కానుక పథకాన్ని 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని పేరు పెట్టారు. అలాగే, జగనన్న గోరుముద్దను 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు చేశారు. జగనన్న ఆణిముత్యాలును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చింది ప్రభుత్వం. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్'గా మార్చారు. జగనన్న విద్యాదీవెన పథకం 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి'గా మార్చింది కొత్త ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు కాస్తా.. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసాగా మారింది. రాష్ట్రంలో వైఎస్ పేరు కనిపిస్తే కూటమి పార్టీలకు భయం పుడుతోందని..అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని వైసీపీ మండిపడుతోంది.

# ఆర్థిక పరిపుష్టిలో భారత్ మరో ముందడుగు.. 55 కోట్లకు చేరిన జన్-ధన్ ఖాతాలు




నరేంద్ర మోదీ ప్రభుత్వం తన మొదటి పదవీకాలంలో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ) ను ప్రారంభించింది. ప్రధాన మంత్రి జన్ ధన్ ఖాతాను తెరవడానికి, భారత పౌరుడు అయి ఉండాలి. అలాగే 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ఏ భారతీయ పౌరుడైనా ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన లబ్ధిదారుడు కావచ్చు. అయితే, 18 ఏళ్ల వయసు వచ్చేలోపు సంరక్షకుడి మద్దతు అవసరం.

%భారతదేశం ఆర్థిక స్వాలంభనలో గణనీయమైన మైలురాళ్లను చేరుకుంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం తన మొదటి పదవీకాలంలో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (%ూవీజీణ్%) ను ప్రారంభించింది. ఈ పథకం కింద, మార్చి 7, 2025 వరకు 55.05 కోట్ల మంది కస్టమర్ల బ్యాంకు ఖాతాలు తెరిచారు. వీటిలో 36.63 కోట్లు మంది అంటే 66.57 శాతం గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాలలో తెరవడం జరిగింది. ఈ విషయాన్ని రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ సమాచారాన్ని అందించారు.

దేశ పగ్గాలు చేపట్టిన తర్వాత, తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 ఆగస్టు 15న చారిత్రాత్మక ఎర్రకోట నుండి ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం దేశవ్యాప్తంగా 28 ఆగస్టు 2014న ప్రారంభించారు. దేశంలో బ్యాంకులు అందుబాటులో లేని అణగారిన వర్గాలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి చేర్చడమే ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన లక్ష్యం. ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన కింద తెరిచిన ఖాతాలు డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ (%ఆదీ%)లో సహాయకారిగా మారాయి.

బ్యాంకింగ్ సేవలు లేని వారికి బ్యాంకింగ్ సేవలు అందించడం, భద్రత లేని వారికి భద్రత కల్పించడం మరియు పేద ప్రాంతాలకు సేవలందించడం" అనే సూత్రాలను అనుసరించి, బ్యాంకు సేవలు లేని పెద్దలందరికీ సార్వత్రిక బ్యాంకింగ్ సౌకర్యాన్ని అందించడం %ూవీజీణ్% లక్ష్యం. దీనికి అదనంగా, అనేక ఇతర ఆర్థిక చేరిక కార్యక్రమాలు, ముఖ్యంగా అణగారిన జనాభాకు సరసమైన ఆర్థిక సేవలను అందించడంలో గణనీయమైన పురోగతిని సాధించాయి.జన్ ధన్ ఖాతాలో రూ. 2 లక్షల ప్రమాద బీమా కవర్ ఉంటుంది. ఈ ఖాతాను తెరవడానికి ఎటువంటి రుసుము లేదా నిర్వహణ ఛార్జీ లేదు. ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించాల్సిన అవసరం లేదు. ఇది కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ఖాతాదారులకు రూ. 10,000 వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం కూడా ఇవ్వడం జరుగుతుంది. ఖాతా తెరిచిన 6 నెలల తర్వాత, మీరు ఈ ఖాతా ద్వారా రూ. 10,000 వరకు రుణం తీసుకోవచ్చు.

సెప్టెంబర్ 2023లో ప్రారంభించిన %ూవీ% విశ్వకర్మ పథకం, నైపుణ్య అభివృద్ధి, క్రెడిట్ యాక్సెస్, మార్కెట్ లింకేజీలను అందించడం ద్వారా సాంప్రదాయ కళాకారులు, చేతివృత్తుల వారికి మద్దతు ఇస్తుంది. జూన్ 2020లో ప్రవేశపెట్టబడిన ప్రధానమంత్రి వీధి విక్రేతల ఆత్మ నిర్భర్ నిధి (%ూమీూవాచీఅుఙ్త్రఱ), జూఎ×ఱ%-19 లాక్‌డౌన్ ద్వారా ప్రభావితమైన వీధి విక్రేతలకు ఆర్థిక సహాయం అందిస్తుంది, వారి ఆర్థిక పునరుద్ధరణకు దోహదం చేస్తుంది.ప్రధాన మంత్రి జన్ ధన్ ఖాతాను తెరవడానికి, భారత పౌరుడు అయి ఉండాలి. అలాగే 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ఏ భారతీయ పౌరుడైనా ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన లబ్ధిదారుడు కావచ్చు. అయితే, 18 ఏళ్ల వయసు వచ్చేలోపు సంరక్షకుడి మద్దతు అవసరం.

# నార్త్‌లో గణనీయంగా పెరిగిన జనాభా.. మరి సౌతిండియాలో ఎందుకు తగ్గిందంటే..

చెన్నైలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం అనేక అంశాలను లేవనెత్తుతోంది. ఓ వైపు రాజకీయ ప్రకంపనలు, మరో వైపు పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై పెద్ద ఎత్తున చర్చ జరిగేలా చేసింది. ఈ క్రమంలో జనాభా పెరుగుదల విషయంలో సౌత్ వర్సెస్ నార్త్‌పై చర్చ సాగుతోంది. చెన్నైలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం అనేక అంశాలను లేవనెత్తుతోంది. ఓ వైపు రాజకీయ ప్రకంపనలు, మరో వైపు పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై పెద్ద ఎత్తున చర్చ జరిగేలా చేసింది. ఈ క్రమంలో జనాభా పెరుగుదల విషయంలో సౌత్ వర్సెస్ నార్త్‌పై చర్చ సాగుతోంది. నార్త్‌లో జనాభా పెరుగుదల ఏ స్థాయిలో ఉంది? జనాభా పెరుగుదల విషయంలో ఏ రాష్ట్రం ముందుంది? ఆసక్తికర వివరాలను తెలుసుకుందాం..

జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణ భారతదేశానికి నష్టం జరగబోతుంది. చెన్నై సమావేశానికి హాజరైన అన్ని పార్టీల ఉద్దేశమిదే. గణాంకాలు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 1971 లెక్క ప్రకారం చూస్తే సౌత్ కంటే నార్త్‌లో జనాభా గణనీయంగా పెరిగింది. నార్త్ కంటూ పోతుంది.. సౌత్ కంట్రోల్ కంట్రోల్ అంటూ పాదువు మంత్రం పాటిస్తుంది. దీంతో నార్త్‌లో జనాభా అమాంతం పెరిగిపోగా.. సౌత్ జనాభా తగ్గిపోయినట్లు గణాంకాలు చెప్తున్నాయి.

రాజస్థాన్‌లో జనాభా పెరుగుదల 210 శతం ఉంది. ఆ తర్వాతి స్థానంలో బీహార్ ఉంది. అక్కడ జనాభా పెరుగుదల 190 శాతం ఉంది. మధ్యప్రదేశ్‌లో జనాభా పెరుగుదల 183 శాతం ఉంటే, ఉత్తరప్రదేశ్‌లో 166 శాతంగా ఉంది. ఇక ఆ తర్వాత మహారాష్ట్రలో జనాభా పెరుగుదల 151 శాతం ఉంది. 1971 జనాభా లెక్కలతో పోల్చితే ఈ రకంగా పెరిగినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.



సౌత్ విషయానికి వస్తే.. ఏ స్టేట్ చూసినా ఉత్తరాది రాష్ట్రాల కంటే తక్కువగానే ఉంది జనాభా పెరుగుదల. కర్నాటకలో జనాభా పెరుగుదల 134 శాతంగా ఉంది. నార్త్‌లో మొదటి నాలుగు రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్‌తో పోలిస్తే కూడా కర్నాటక జనాభా పెరుగుదల తక్కువ. ఇక ఉమ్మడి ఏపీ విషయానికి వస్తే.. ఇక్కడ జనాభా 116 శాతమే. తమిళనాడులో 89 శాతం, కేరళ 64 శాతం పెరుగుదలతో చివరి స్థానంలో ఉంది.

లెక్కలు మాత్రం స్పష్టంగా కళ్లకు కదుతున్నాయి. పార్టీల రాజకీయ వ్యూహాలు ఎలా ఉన్నా.. సౌత్ కంటే నార్త్‌లో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉందనేది సుస్పష్టం. రాజస్థాన్ కంటూ పోతుంది. కేరళ మాత్రం పొదుపు మాత్రం పాటిస్తుంది. ఎందుకు అనే విషయాన్ని పక్కన పెడితే ఈ లెక్కలు చూపుతూ దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల తక్కువగా ఉందని రాజకీయ పార్టీలు చెప్తున్నాయి. పునర్విభజన జరిగితే సౌత్ స్టేట్స్ నష్టపోతాయని వాదిస్తున్నాయి.

అయితే, బీజేపీ మాత్రం చెన్నైలో భేటీ అయిన పార్టీల వాదనతో విభేదిస్తోంది. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుందని స్పష్టం చేస్తోంది. తమిళనాడులో మాత్రమే జనాభా తక్కువగా పెరిగిందని అంటున్నారు ఆ పార్టీ ఎంపీ ధర్మపురి అర్వింద్. తమిళనాడు సమస్యను సౌత్ మొత్తానికి ఆపాదిస్తే ఎలా అని ఆయన ప్రశ్నిస్తున్నారు.

ఉత్తర ప్రదేశ్, బీహార్‌లో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉందగా.. తమిళనాడు, కేరళలో తక్కువగా ఉంది. కుటుంబ నియంత్రణే ఈ తగ్గుదలకు కారణమన్న విశ్లేషణలు ఉన్నాయి.

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

### గతి తప్పిన మీడియా!




తెలంగాణ అసెంబ్లీకి 2023 డిసెంబర్‌లో ఎన్నికలు జరగడానికి కొన్ని రోజుల ముందు ఒక చానెల్ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, నేనూ కలసి ఇంటర్వ్యూ చేసిన కార్యక్రమం ప్రసారం చేసింది. రేవంత్ రెడ్డి నోటినుంచి మాటలు దూకుడుగా వస్తున్నాయనీ, ప్రశాంతంగా మాట్లాడితే బాగుంటుందనీ సూచించాను. తక్కిన ప్యానలిస్టులు కూడా ఏకీభవించారు. 'ఎదుటివాళ్ళు ఫుట్ బాల్ ఆట కాలితో ఆడుతుంటే నన్ను చేతితో ఆడమంటున్నారు. ఎట్లా సాధ్యం?' అని రేవంత్ రెడ్డి ఎదురు ప్రశ్నించారు. ఎన్నికలు అయిన తర్వాత మాజీ మంత్రి హరీశ్ రావును కలిసినప్పుడు 'మీరు ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డిగారు అనండి. దానివల్ల మీకే మంచి పేరు వస్తుంది' అని సలహా చెప్పాను. ఇద్దరూ నా సలహా పాటించలేదు. ఎవరి కారణాలు వారికి ఉండవచ్చు. దరిమిలా రాజకీయాలలో సంభాషణ నానాటికీ తీసికట్టు అన్న విధంగా ఎంత దిగజారిందో అందరం గమనిస్తూ, బాధపడుతూనే ఉన్నాం.

ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభలూ (లెజిస్లేచర్), అధికార యంత్రాంగం (ఎగ్జిక్యుటీవ్), న్యాయస్థానాలూ (జుడీషియరీ) మూడు స్తంభాలు. ఆ మూడూ బీటలువారి బలహీనపడకుండా ప్రజాస్వామ్య సౌధాన్ని నిటారుగా నిలిచి ఉండేలా చూసే బాధ్యత నాలుగో స్తంభమైన మీడియాది. అందుకే దాన్ని ఫోర్త్ ఎస్టేట్ అన్నారు. 'గోదీ మీడియా'గా మారి ప్రధాన స్రవంతికి చెందిన పత్రికలూ, టీవీ చానళ్ళూ అధికారంలో ఉన్నవారి ఒడిలో కూర్చొని వారి భజన చేస్తుంటే సోషల్ మీడియా ప్రాముఖ్యం పెరిగింది.మా తరం కంటే ముందు తరంవారికి 1955లో ఆంధ్ర అసెంబ్లీ ఎన్నికలు జరినప్పుడు కమ్యూనిస్టు పార్టీనీ, బసవపున్నయ్య వంటి నాయకులనూ ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రికల సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావు, పండితారాధ్యుల నాగేశ్వరరావు చీల్చిచెండాడిన ఉదంతం గుర్తు ఉండే ఉంటుంది. నార్లవారు కాంపెయిన్ జర్నలిజానికి ఆద్యుడు. ఆ ఎన్నికలలో గెలుస్తారని అనుకున్న కమ్యూనిస్టులు ఓడిపోవడానికి ఈ సంపాదకులు కొంతవరకు కారణం. అదంతా ఎన్నికల వరకే పరిమితం. వారిద్దరూ తెలుగు పత్రికా వ్యవస్థలో వరిష్ఠ సంపాదకులుగా పేరుప్రతిష్ఠలు కలిగినవారు. 1969లో తొలి ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిని 'బిడ్డా బ్రహ్మానంద రెడ్డీ' అని సంబోధించేవారు. ముఖ్యమంత్రి సతీమణి రాఘవమ్మనూ అసభ్యంగా దూషిస్తూ గోడల మీద రాతలు వెలిశాయి. తర్వాత ఉద్యమ నాయకులే అటువంటి రాతలను వ్యతిరేకించడంతో అవి ఆగిపోయాయి. ప్రత్యేక తెలంగాణ మలి ఉద్యమ నాయకుడూ, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మాట కటువుగా ఉండేది కానీ రాజకీయాలతో సంబంధంలేని కుటుంబ సభ్యులపైన నిందారోపణలు ఉండేవి కాదు. ఇప్పుడు అన్ని మర్యాదలూ మంటగలిశాయి. ఎన్నికల తర్వాత సైతం వ్యక్తిగత ద్వేషాలతో హద్దులు మీరి చెలరేగిపోతున్నారు.

# భరత మాత ముద్దు బిడ్డలు

షహీద్ దివస్.. నేడు ఈ వీరుల త్యాగాలకు దేశం గర్విస్తోంది. భరతమాతను దాస్యశృంఖాల నుంచి విడిపించడానికి అసమాన పోరాటం చేసిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను నాటి బ్రిటిష్ ప్రభుత్వం అన్యాయంగా ఉరికంబం ఎక్కించింది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ముగ్గురు యోధులు బలి దానం చేసిన రోజు. 23 ఏళ్లకు ఉరికంబం ఎక్కిన వీరుల త్యాగాలు ఎప్పటికే ఆదర్శమే. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం లభిస్తుందని నమ్మిన తొలితరం విప్లకారుడు భగత్ సింగ్. చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. ఉరిని కూడా ఆనందంగా స్వీకరించి బలిదానం చేసిన రోజు. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివస్‌గా జరుపుకుంటున్నాం. ఆ ముగ్గురూ భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలన అంతం కావాలని వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం.

ఉరికంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరగనివ్వని ఈ యోధు లు, చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారు. 1931 మార్చి 23న ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న లాహోర్ లోని సెంట్రల్ జైల్లో ఉరి తీశారు. వారి మృతదేహాలను రహస్యంగా హుస్సేనివాలాకు తరలించారు. భరత మాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడిని షహీద్ భగత్ సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన భగత్ సింగ్ చిన్నవయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తనకు వివాహం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయం తెలుసుకున్న భగత్, ఆ ప్రయత్నాన్ని మానుకోమని ఉత్తరం రాసిపెట్టి ఢిల్లీకి చేరారు. దైనిక్ అర్జున్, ప్రతాప్ లాంటి పత్రికల్లో కొంతకాలం పనిచేసిన భగత్ సింగ్‌కు ఆ సమయంలోనే గణేష్ విద్యార్థి, బటుకేశ్వరదత్ లాంటి విప్లవకారుల సహచర్యం లభించింది. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం సిద్ధించగలదని భావించిన భగత్ సింగ్ 'నౌ జవాన్ భారత్ సభ' ను 1924లో స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, భగవతీ చరణ్‌లు ఆ సమయంలో తమ రక్తంతో ప్రమాణ పత్రంపై సంతకం చేశారు. అప్పుడే కాన్పూర్‌లో వరదలు రావడంతో సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న భగత్ సింగ్‌కు చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిచయం ఏర్పడింది. తరువాతి కాలంలో వారు ప్రాణ స్నేహితులుగా మారారు. నౌ జవాన్ భారత సభ ద్వారా యువతను ఆకర్షించడమే కాకుండా వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారు. చిన్నతనంలో ఐరోపా విప్లవ ఉద్యమాల గురించి చదివి సామ్యవాదానికి ఆకర్షితులయ్యాడు. ఈ స్ఫూర్తితో హిందూస్థాన్ గణతంత్ర సంఘంలో ముఖ్య నాయకుల్లో ఒకరిగా ఎదిగారు. ఆ తర్వాత ఈ సంస్థను హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చారు. రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహార దీక్షను చేపట్టడం ద్వారా భగత్ సింగ్ అఖండ భారతావని మద్దతును కూడగట్టుకున్నాడు. పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ అధికారి స్కాట్స్ హత్యకు భగత్ సింగ్ వేసిన పథకం విఫలమైంది. స్కాట్స్ అనుకుని మరో ఎస్ఐ సాండర్స్‌ను హత్య చేశారు. 1929 ఏప్రిల్ 8న పార్లమెంట్ హాల్‌లో పొగబాంబు విసరడంతో భగత్ సింగ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తన స్వాతంత్ర్య కాంక్షను తెలియజేయడానికే బాంబు వేశాం తప్ప, ఎవరినీ హత్య చేయడానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. భగత్ సింగ్‌తోపాటు సుఖ్‌దేవ్, రాజ్‌గురులు కూడా ఈ దాడిలో పాల్గొన్నారు. పార్లమెంట్ హాల్లో మనుషులు లేని ప్రదేశంలోని సాధారణ బాంబు విసిరి భారతీయుల మనోగతాన్ని తెలియజేయాలన్నదే ఈ వీరులు ప్రధానోద్దేశం. అయితే దీన్ని తీవ్రంగా పరిగణించిన బ్రిటిష్ ప్రభుత్వం విచారణ త్వరగా పూర్తిచేసి ఉరిశిక్షను అమలు చేసింది. తన కొడుకును కేసునుంచి బయటపడేయడానికి భగత్ సింగ్ తండ్రి చాలా ప్రయత్నించారు. అయితే తండ్రి ప్రయత్నాలను వారించిన ఆయన, దీని వల్ల ప్రయోజనం ఉండదని తెలిపాడు. మమ్మల్ని విడిచిపెట్టే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి లేదు కాబట్టి దీనిపై దొంగ సాక్ష్యాలను సృష్టించి



విచారణను వేగంగా పూర్తిచేయడానికి ఏర్పాటు చేస్తుందంటూ తెల్లదొరల అంతరంగాన్ని ముందే పసిగట్టి తండ్రికి తెలియజేశారు భగత్‌సింగ్. అనుకున్నట్టుగానే ఈ ముగ్గురు వీరుల్ని బ్రిటిష్ ప్రభుత్వం దోషులుగా నిర్ధారించి ఉరికంబం ఎక్కించింది. మార్చి 23 న సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 గంటలకు విప్లవ వీరులను ఉరి తీశారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరితాడును ముద్దాడి, ప్రాణత్యాగం చేశారు. నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరిశిక్ష అమలులో లేదు. అందుకే వారి మృతదేహాలను జైలు వెనుక గోడలు పగులగొట్టి రహస్యంగా తీసుకెళ్లి సట్లెజ్ నదీ తీరాన దహనం చేశారు. మృతదేహాలు ప్రజల కంటబడితే ఉపద్రవం ముంచుకొస్తుందనే ఇలా చేశారు. ఈ అమరవీరుల త్యాగం ఎప్పటికీ వృథా కాదు, ఓ అమరుడా ఎల్లవేళలా ప్రతి భారతీయ గుండెల్లో ఉంటారు మీ త్యాగం అందుకో మా ప్రత్యేక జోహార్లు.భరత మాత ముద్దు బిడ్డలు

షహీద్ దివస్.. నేడు ఈ వీరుల త్యాగాలకు దేశం గర్విస్తోంది. భరతమాతను దాస్యశృంఖాల నుంచి విడిపించడానికి అసమాన పోరాటం చేసిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను నాటి బ్రిటిష్ ప్రభుత్వం అన్యాయంగా ఉరికంబం ఎక్కించింది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ముగ్గురు యోధులు బలి దానం చేసిన రోజు. 23 ఏళ్లకు ఉరికంబం ఎక్కిన వీరుల త్యాగాలు ఎప్పటికే ఆదర్శమే. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం లభిస్తుందని నమ్మిన తొలితరం విప్లకారుడు భగత్ సింగ్. చిన్న వయసులోనే ఆ ముగ్గురు వీరులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. ఉరిని కూడా ఆనందంగా స్వీకరించి బలిదానం చేసిన రోజు. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివస్‌గా జరుపుకుంటున్నాం. ఆ ముగ్గురూ భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు. బ్రిటిష్ పాలన అంతం కావాలని వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం.

ఉరికంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరగనివ్వని ఈ యోధు లు, చావును కూడా ఎంతో ఆనందంగా స్వీకరించారు. 1931 మార్చి 23న ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న లాహోర్ లోని సెంట్రల్ జైల్లో ఉరి తీశారు. వారి మృతదేహాలను రహస్యంగా హుస్సేనివాలాకు తరలించారు. భరత మాతను బ్రిటిషర్ల చెర నుంచి విడిపించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారుల్లో భగత్‌సింగ్ ఒకరు. అందుకే ఆ విప్లవ వీరుడిని షహీద్ భగత్ సింగ్‌గా పిలుస్తారు. 1907 సెప్టెంబరు 28న ప్రస్తుత పాకిస్థాన్‌లోని లాహోర్‌లో జన్మించిన భగత్ సింగ్ చిన్నవయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. తనకు వివాహం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయం తెలుసుకున్న భగత్, ఆ ప్రయత్నాన్ని మానుకోమని ఉత్తరం రాసిపెట్టి ఢిల్లీకి చేరారు. దైనిక్ అర్జున్, ప్రతాప్ లాంటి పత్రికల్లో కొంతకాలం పనిచేసిన భగత్ సింగ్‌కు ఆ సమయంలోనే గణేష్ విద్యార్థి, బటుకేశ్వరదత్ లాంటి విప్లవకారుల సహచర్యం లభించింది. విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్ర్యం సిద్ధించగలదని భావించిన భగత్ సింగ్ 'నౌ జవాన్ భారత్ సభ' ను 1924లో స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, భగవతీ చరణ్‌లు ఆ సమయంలో తమ రక్తంతో ప్రమాణ పత్రంపై సంతకం చేశారు. అప్పుడే కాన్పూర్‌లో వరదలు రావడంతో సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న భగత్ సింగ్‌కు చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిచయం ఏర్పడింది. తరువాతి కాలంలో వారు ప్రాణ స్నేహితులుగా మారారు. నౌ జవాన్ భారత సభ ద్వారా యువతను ఆకర్షించడమే కాకుండా వారిలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారు. చిన్నతనంలో ఐరోపా విప్లవ ఉద్యమాల గురించి చదివి సామ్యవాదానికి ఆకర్షితులయ్యాడు. ఈ స్ఫూర్తితో హిందూస్థాన్ గణతంత్ర సంఘంలో ముఖ్య నాయకుల్లో ఒకరిగా ఎదిగారు. ఆ తర్వాత ఈ సంస్థను హిందూస్థాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చారు. రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64 రోజుల నిరాహార దీక్షను చేపట్టడం ద్వారా భగత్ సింగ్ అఖండ భారతావని మద్దతును కూడగట్టుకున్నాడు. పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ అధికారి స్కాట్స్ హత్యకు భగత్ సింగ్ వేసిన పథకం విఫలమైంది. స్కాట్స్ అనుకుని మరో ఎస్ఐ సాండర్స్‌ను హత్య చేశారు. 1929 ఏప్రిల్ 8న పార్లమెంట్ హాల్‌లో పొగబాంబు విసరడంతో భగత్ సింగ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది. తన స్వాతంత్ర్య కాంక్షను తెలియజేయడానికే బాంబు వేశాం తప్ప, ఎవరినీ హత్య చేయడానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. భగత్ సింగ్‌తోపాటు సుఖ్‌దేవ్, రాజ్‌గురులు కూడా ఈ దాడిలో పాల్గొన్నారు. పార్లమెంట్ హాల్లో మనుషులు లేని ప్రదేశంలోని సాధారణ బాంబు విసిరి భారతీయుల మనోగతాన్ని తెలియజేయాలన్నదే ఈ వీరులు ప్రధానోద్దేశం. అయితే దీన్ని తీవ్రంగా పరిగణించిన బ్రిటిష్ ప్రభుత్వం విచారణ త్వరగా పూర్తిచేసి ఉరిశిక్షను అమలు చేసింది. తన కొడుకును కేసునుంచి బయటపడేయడానికి భగత్ సింగ్ తండ్రి చాలా ప్రయత్నించారు. అయితే తండ్రి ప్రయత్నాలను వారించిన ఆయన, దీని వల్ల ప్రయోజనం ఉండదని తెలిపాడు. మమ్మల్ని విడిచిపెట్టే ఉద్దేశం బ్రిటిష్ ప్రభుత్వానికి లేదు కాబట్టి దీనిపై దొంగ సాక్ష్యాలను సృష్టించి విచారణను వేగంగా పూర్తిచేయడానికి ఏర్పాటు చేస్తుందంటూ తెల్లదొరల అంతరంగాన్ని ముందే పసిగట్టి తండ్రికి తెలియజేశారు భగత్‌సింగ్. అనుకున్నట్టుగానే ఈ ముగ్గురు వీరుల్ని బ్రిటిష్ ప్రభుత్వం దోషులుగా నిర్ధారించి ఉరికంబం ఎక్కించింది. మార్చి 23 న సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 గంటలకు విప్లవ వీరులను ఉరి తీశారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరితాడును ముద్దాడి, ప్రాణత్యాగం చేశారు. నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరిశిక్ష అమలులో లేదు. అందుకే వారి మృతదేహాలను జైలు వెనుక గోడలు పగులగొట్టి రహస్యంగా తీసుకెళ్లి సట్లెజ్ నదీ తీరాన దహనం చేశారు.

# అమిత్ షా భాషా రాజకీయ డ్రామా

%జాతీయ విద్యావిధానం, త్రిభాషా సూత్రంపై తమిళనాడుకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం (21.3.2025) నాడు రాజ్యసభలో హిందీని సమర్థిస్తూ తమిళనాడుపై పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. హిందీ ఏ భాషకూ పోటీకాదని, అన్ని భాషలకూ సోదరభాష అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ ఈ విధంగా అన్ని భాషలకూ ప్రాచుర్యం కల్పించడానికి మోడీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని, మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళభాషలోనే అందిస్తామన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తమిళనాడు ఓట్ల వేట కోసం ఇదో పాచిక తప్ప తమిళ భాషలో మెడికల్, ఇంజినీరింగ్ విద్యాబోధన ఎంతవరకు ఆయా అభ్యర్థులకు భవిష్యత్‌లో ప్రయోజనం కలిగిస్తుందో, దాని వల్ల ఉద్యోగాలు తమిళనాడుతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఎంతవరకు లభిస్తాయో ప్రశ్నార్థకమే. ఆంగ్ల (అల్లోపతి) వైద్య విద్యను హిందీలో బోధించే అధ్యాయానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2022 లో మధ్యప్రదేశ్‌లో తెరలేపారు. ముందుగా ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అనాటమీ, బయో కెమిస్ట్రీ, ఫిజియాలజీలను హిందీలో బోధించాలని నిర్ణయించారు. ఇది స్థానిక వాదాన్ని బలపర్చడానికి బాగానే ఉన్నట్టు అనిపిస్తోంది. కానీ మధ్యప్రదేశ్‌లో హిందీలో వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులు ఉద్యోగాల వేటలో ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు, ఉదాహరణకు దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లినప్పుడు వారి హిందీ వైద్య విద్య ఎంతవరకు ఆచరణలో ప్రయోజనం కలిగిస్తుందో చెప్పలేం. హిందీ పాఠ్యగ్రంథాల్లో కూడా అనాటమీ, బయోకెమిస్ట్రీ, ఫిజియాలజీ అనే పదాలను ఉన్నది ఉన్నట్టు హిందీలోనే రాశారని తెలుస్తోంది. ఆ పదాలను హిందీలో ఎందుకు అనువదించలేకపోయారు? అలా అనువదిస్తే ఎవరికైనా అర్థం అవుతుందా? ఆంగ్లంలో ప్రాచుర్యం పొంది, స్థానిక ప్రాంతీయ భాషల్లో కలిసి మన వ్యవహారాల్లో వాడుక అవుతున్న ఆంగ్ల పదాలకు అచ్చమైన తెలుగు పదాలు సరిగ్గా ఉండవు. ఉదాహరణకు రైలు అనే ఆంగ్లపదం ఎవరికైనా సులువుగా అర్థమవుతుంది. దానిని తెలుగులో ధూమశకటం అని పిలిస్తే ఎవరికీ అర్థం కాక గందరగోళం ఏర్పడుతుంది. తెలుగు మాధ్యమంలో చదువుకొన్న పట్టభద్రులు బయట ఉద్యోగాలు దొరక్క, ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడలేక, అభాసుపాలైన ఉదంతాలు ఎన్నో కనిపిస్తాయి. ప్రాంతీయ భాషల్లో ఉన్నత చదువులు చెప్పొద్దని, చదవొద్దని, ఎవరూ అనరు. అది ఎంతవరకు ఉపయోగపడుతుందో అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి. ఉదాహరణకు తెలుగు మాధ్యమంలోని సైన్స్ పుస్తకాల్లో వెన్నెముక కలిగిన జంతువులకు కశేరుకాలు, వెన్నెముక లేని జంతువులకు అకశేరుకాలు అని అనువాదం చేశారు. అది ఎవరికీ అర్థంకాక జుత్తుపీక్కుంటున్నారు. ఇలాంటి పదాలు నేర్చుకుని తెలుగు మాధ్యమ విద్యార్థులు ఏ రకంగా ఉద్యోగాలు సంపాదిస్తారు? అలాగే ఆంగ్ల వైద్య పుస్తకాలను తమిళంలో కానీ, హిందీలో కానీ అనువదించడం రాజకీయ పన్నాగమే తప్ప ఎవరికీ వాస్తవంగా ఎలాంటి ప్రయోజనం ఉండబోదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. వైద్యం లేదా ఇంజినీరింగ్ నిరంతరం జరిగే పరిశోధనల మీద, నూతన ఆవిష్కరణల మీద ఆధారపడి ఉంటాయి. కాలానుగుణంగా ఆధునికంగా వచ్చే పరిణామాల బట్టి బోధనాంశాలు మారుతుంటాయి. సాధారణంగా పరిశోధన గ్రంథాలు ఆంగ్లంలోనే ఉంటాయి. అలాంటప్పుడు ప్రజలకు అర్థం కాని రీతిలో మాతృభాషలోకి పాఠ్యగ్రంథాలను అనువదించడం ఆయా అభ్యర్థులకు హాని చేయడమే అవుతుంది. ఇంజినీరింగ్ విద్యను మాతృభాషల్లో బోధించాలని నాలుగేళ్ల క్రితం కేంద్రం నిర్ణయించింది. ఆ మేరకు తెలుగుతోపాటు మరో నాలుగు ప్రాంతీయ భాషల్లో ఇంజినీరింగ్ విద్యాబోధనను దేశంలోని 14 ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాలు, దళితులు ఇంజినీరింగ్ విద్యను సులభంగా నేర్చుకోడానికి ఇది తోడ్పడుతుందని సూచించారు. కానీ మాతృభాషల్లో ఇంజినీరింగ్ తదితర సాంకేతిక విద్యల బోధన అనే లక్షాన్ని సాధించాలంటే ఆంగ్లంలో ఉండే ఆయా పాఠ్యగ్రంథాలను విద్యార్థులు సులభంగా విద్యార్థులు అర్థం చేసుకునేలా ఆయా భాషల్లోకి అనువదింప చేయాలి. అలాగే మాతృభాషల్లో సాంకేతిక విద్యలు చదువుకున్న వారికి తప్పనిసరిగా మంచి ఉద్యోగాలు లభించేలా పాలకవర్గాలు బాధ్యత వహించాలి. అలా కాకుంటే ఆ వైఫల్యం మాతృభాషల్లో పైచదువులు చదువుకునే పిల్లల భవిష్యత్తుపై విపరీత ప్రభావం పడుతుంది. మాతృభాష గొప్పదే అయినా వాస్తవాలను పరిశీలిస్తే కిందిస్థాయి నుంచి పై వరకు తల్లిదండ్రులు తమ పిల్లలను ఆంగ్లంలో బోధించే ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పించడం పరిపాటిగా సాగుతోంది. కొన్ని రాష్ట్రాలో ఒకటో తరగతినుంచే ఆంగ్లంలో బోధించే పద్ధతిని అనుసరిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ లభించని పరిస్థితుల్లో విద్యావంతులైన యువత ప్రైవేట్ రంగం పైనే ఆధారపడక తప్పడం లేదు. విదేశీ ప్రైవేట్ సంస్థలైతే ఆంగ్ల మాధ్యమంలో చదువుకొనే వారికే ప్రాధాన్యం ఇస్తుండటం అందరికీ తెలిసిందే. ఆంగ్లంలో చదువుకున్న వారికి గల ఉద్యోగ అవకాశాలు మాతృభాషా మాధ్యమాల్లో చదువుకునే వారికి ఉండవు. ఇలాంటి పరిస్థితుల్లో తమిళనాడులో వైద్య, ఇంజినీరింగ్ విద్యాబోధనలను తమిళంలోనే అందించాలని కేంద్ర మంత్రి అమిత్ షా పట్టుపట్టడం చూస్తుంటే ఇదో పెద్ద రాజకీయా డ్రామా అనిపించక తప్ప

# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి



'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డ్ టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం – ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా – ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కతి కిందకు వస్తాయి. ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు– 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది. చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు. సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటిని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి ! గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి. భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి. పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్డియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

## వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకు
పాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానదంలా.

## భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళ
అటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ

# యాసభాషల సమాహారం వ్యాకరణం

యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డు పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హెూలడే క్కాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956–57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.

సూత్రాలు ఎలా ఉన్నాయంటే?

వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి.. రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు–రాజులు–రాజును–రాజు చేత–రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ౌా %'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %--% నవల -నేజా – నేజ -లకోరీ -లకోరి – తేజీ -- తేజి' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి–అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు.

'పెండ్లి'–'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే %ౌా % 'బహువచన పరమైతే 'పెం డ్లి ' శబ్దానికి బిందు పూర్వక 'డు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిండులు %--% ఉత్వలోపం పెండిండ్లు–డాకు 'ళా' దేశం బిందులోపం –పెండ్లిళ్లు %--% పెండిండ్లతో %--% పెండ్లిళ్లతో %--% పెండ్లిండ్లలో %--% పెండ్లిళ్లలో–అని వివరణిచ్చారు.




ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే– 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి–పెళ్ళి–'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం–పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.

నుడుల గురించి వచ్చే ప్రస్తావనలో%ౌా % 'కొన్ని నుడుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా

ఆది:–దబ్బడ–దిబ్బడ–టంగణా–టింగణా, మధ్య:–తడక–తడిక–నరయు–నరియు–నెరయు–నెరియు,

అంతం:–చిన్న–చిన్ని–పోలిక–పోలికి.

మరి కొన్ని నుడులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు..

మధ్య: –నడచు–నడుచు–నడవడి–నడువడి–చదను–చదును., చలవ–చలువ–నలగు–నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ౌా % ఉదాహరణగా

ఆది:–గడ–గెడ–గడ్డ–గెడ్డ–గంతులు–గెంతులు, –నమిలి–నెమిలి–మట్టె–మెట్టె, మయివడి–మెయివడి–రక్కొను–రెక్కొను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు–ఉసుళ్లు–ఇసుక– ఉసుక' అని వివరించారు.

మధ్య: –మొగిలి–మొగులు–మొయిలు–మొయులు–అరిది–అరుదు.. అలికిడి–అలుకుడు–కానిక–కానుక–కుత్తిక–కుత్తుక, నాలిక– నాలుక–పిచ్చిక–పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి –నాకలోకం నందుండి %--% నడాననుంచి %--% నడాన నుండి, నడాన్నుంచి– నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీది కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ౌా % అ–కడ–ఆడ–అక్కడ, ఈ–కడ–ఈడ–ఇక్కడ, ఏ– కడ–ఏడ–ఎక్కడ, ఆది శబ్దం చేత–పెందల–కడ–పెందలాడ–పెందలకడబీ తల–కడ–తలాడ–తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ–రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ–తూరి–తేప–సారి–మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం

## ఎండాకాలంలో సోలార్ ప్యానెళ్ల హవా.. రికార్డు దాటిన టాటా రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్లు..



గృహ విద్యుత్తు దాదాపుగా ప్రతి రాష్ట్రంలోనూ వినియోగదారులకు భారంగానే మారుతోంది. ఈ నేపథ్యంలో గృహ వినియోగదారులకు పాతికేళ్ల వరకు పైసా కరెంటు బిల్లు కట్టనవసరం లేకుండా.. ఇంటికి రాయితీపై తక్కువ ఖర్చుతో సౌర విద్యుత్తు వెలుగులు పంచే ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. దీనికి అనుగుణంగానే టాటా పవర్ వారు తీసుకొచ్చిన సోలార్ పానెళ్లకు ఆదరణ పెరుగుతోంది. తాజాగా వీటి విక్రయాలు రికార్డు స్థాయిని దాటేశాయి.

ఎండాకాలం రాగానే ముందుగా గుర్తొచ్చేది.. గుండె గుబేలుమనిపించేది కరెంటు చార్జీలే. దీని నుంచి కాపాడుకునేందుకు చాలా మంది సోలార్ పానెళ్ల వినియోగంపై మొగ్గు చూపుతున్నారు. సోలార్ పానెళ్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు సైతం మద్దతునిస్తున్నాయి. అందులో భాగంగానే కేంద్రం సూర్య ఘర్ యోజన పథకాన్ని కూడా తీసుకొచ్చింది. ఇంటిపై సోలార్ పానెళ్లను వినియోగించుకునే వారికి ఏకంగా 30 నుంచి 40 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై అవగాహన పెరిగి సోలార్ పానెళ్ల వాడకం కూడా పెరుగుతోంది. తాజాగా టాటా పవర్ సంస్థ సోలార్ పానెళ్ల విక్రయాల్లో రికార్డు క్రియేట్ చేసింది.

గృహ వినియోగదారులను సౌర విద్యుత్తు వినియోగం వైపు ప్రోత్సహించి, మామూలు కరెంటు వినియోగాన్ని తగ్గించి వారికి విద్యుత్తు భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే రూఫ్ టాప్ సోలార్ ప్రోగ్రామ్. దీని ద్వారా ఇంటిపైన సోలార్ ప్యానెళ్లు అమర్చి పగలంతా మీరు సౌర విద్యుత్తు ఉపయోగించుకుని రాత్రి పూట మాత్రం డిస్కంలు సరఫరా చేసే విద్యుత్తును ఉపయోగించుకునేలా చేయడమే ఈ పథకం ప్రత్యేకత.

టాటా పవర్ భారతదేశంలో రూఫ్‌టాప్ సోలార్ రంగంలో అద్భుతమైన మైలురాయిని సాధించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లను పూర్తి చేసిన ఈ సంస్థ, మొత్తం 3 గిగావాట్ల సామర్థ్యంతో ఈ రంగంలో అగ్రగామిగా నిలిచింది. 700కు పైగా నగరాల్లో విస్తరించి, సుస్థిర భవిష్యత్తు కోసం భారత్‌ను ముందుకు నడిపిస్తూ, దేశంలోనే నంబర్ వన్ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా తన స్థానాన్ని సుదృఢం చేసుకుంది. గత 10 ఏళ్లుగా బ్రిడ్జ్ టు ఇండియా గుర్తింపు పొందిన టాటా పవర్, తమ 'ఘర్ ఘర్ సోలార్' కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (పీఎంఎస్జీవై)కు భారీగా తోడ్పడుతోంది.

## విమాన ప్రయాణంలో ఎంత డబ్బు తీసుకెళ్లొచ్చు..

## ఈ లిమిట్ దాటితే ఏమవుతుంది?



విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు నగదు తీసుకెళ్లాలనుకుంటే, మీరు ఒక లిమిట్ వరకు మాత్రమే తీసుకెళ్లవచ్చని గుర్తుంచుకోవాలి. దేశీయంగా అంతర్జాతీయంగా డబ్బులు విత్‌డ్రా చేసే సౌలభ్యం ఉన్నప్పటికీ, చాలా మంది సౌలభ్యం కోసం నగదును తమ వెంట తీసుకెళ్లడాన్ని ఇష్టపడతారు. కానీ అన్నిసార్లూ మీకు నచ్చినంత డబ్బును విమాన ప్రయాణాల్లో అనుమతించారు. అందుకు కొన్ని రూల్స్ ఉన్నాయి. అవేమిటో తెలుసుకుందాం..

ప్రయాణికులు ఎక్కడికి వెళ్లాలనుకున్నా, టిక్కెట్లు బుక్ చేసే ముందు తరచుగా అడిగే ప్రశ్న ఏమిటంటే, విమానంలో ఎంత నగదు తీసుకెళ్లవచ్చు? అని. దేశీయ అంతర్జాతీయ విమానాల మధ్య నియమాలు మారుతాయని గమనించడం ముఖ్యం. అంతర్జాతీయ ప్రయాణమైనా లేదా దేశీయ ప్రయాణమైనా, జనం విమాన ప్రయాణాన్ని ఇష్టపడతారు ఎందుకంటే ఇది వారి గమ్యస్థానానికి చేరుకోవడానికి వేగవంతమైన మార్గం. విమాన ప్రయాణంలో సామాను పరిమితుల గురించి మీకు తెలిసి ఉండవచ్చు, కానీ నగదు మొత్తానికి కూడా నిర్దిష్ట పరిమితులు ఉన్నాయని మీకు తెలుసా?

ప్రయాణికులు ఎంత నగదు తీసుకెళ్లవచ్చు?

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, దేశీయ విమానాల్లో ప్రయాణికులు 2 లక్షల రూపాయల నగదును తీసుకెళ్లవచ్చు, కానీ విదేశాలకు ప్రయాణిస్తున్నప్పుడు ఈ నియమం మారుతుంది.

నేపాల్ భూటాన్ తప్ప మరే ఇతర దేశానికి ప్రయాణిస్తున్నప్పుడు, మీరు 3,000 యూఎస్ డాలర్ల వరకు విదేశీ కరెన్సీని తీసుకెళ్లవచ్చు. ఈ మొత్తాన్ని మించిన నగదు కోసం, మీరు స్టోర్డ్ వాల్యూ కార్డులు లేదా ట్రావెలర్స్ చెక్స్ ఉపయోగించాలి.

చెక్-ఇన్ సామాను బరువు 30 కిలోలను మించకూడదు. అయితే, ఈ నియమం సంస్థ నుండి సంస్థకు మారవచ్చు. హ్యాండ్ లగేజీ బరువు 7 కిలోలను మించకూడదు. అంతర్జాతీయ విమానాలకు కూడా ఇదే నియమాలు వర్తిస్తాయి. బరువు గురించి ఖచ్చితమైన సమాచారం కావాలంటే, మీ విమానం యొక్క అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి చూడవచ్చు.

విమాన ప్రయాణంలో తీసుకెళ్లకూడని కొన్ని నిషిద్ధ వస్తువులు ఉన్నాయి. ఉదాహరణకు, క్లోరిన్, ఆసిడ్, బ్లీచ్ వంటి రసాయన వస్తువులను తీసుకెళ్లడం నిషేధించబడింది.

# క్రీడలు

## ఈ సీజన్లో ధోనీ బద్దలు కొట్టగల మూడు భారీ రికార్డులు..



ధోని 2025 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున మళ్లీ బరిలోకి దిగనుండగా, అతను మూడు కీలక రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఉంది. %జూఖ% తరఫున అత్యధిక పరుగులు సాధించే ఆటగాడిగా నిలవడానికి అతనికి కేవలం 19 పరుగులే కావాలి. వికెట్ కీపర్‌గా 200 క్యాచ్‌లు/స్టంపింగ్‌లు నమోదు చేసే తొలి క్రికెటర్‌గా మారే అవకాశం ఉంది. ధోని ఈ సీజన్‌లో హాఫ్ సెంచరీ సాధిస్తే, టీ20 చరిత్రలో అతి పెద్ద వయసులో అర్ధ సెంచరీ చేసిన వికెట్ కీపర్‌గా నిలుస్తాడు.

%ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో %మీా% ధోని మరోసారి చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) తరఫున అడుగుపెడుతున్నాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పినప్పటి నుంచి ప్రతి %ఖ్రూా% సీజన్‌లో ధోని భవిష్యత్తు గురించి ఊహాగానాలు సాగుతూనే ఉన్నాయి. అయితే, ఈ సీజన్ అతని చివరిది అవుతుందా? అనే ప్రశ్న అభిమానుల మదిలో ఉంది. ధోని తన నిర్ణయాన్ని సరైన సమయంలో వెల్లడించవచ్చు, కానీ ఈ సీజన్‌లో అతను మూడు అత్యంత ప్రతిష్టాత్మక రికార్డులను బద్దలు కొట్టే అవకాశముంది.

ధోని ఇప్పటికే ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిళ్లను గెలుచుకున్న అత్యంత విజయవంతమైన కెప్టెన్‌లలో ఒకడిగా నిలిచాడు. 'తల'గా పేరొందిన ఈ లెజెండరీ క్రికెటర్, ఈ సీజన్‌లో తన కెరీర్‌ను మరింత శక్తివంతం చేసే మైలురాళ్లను చేరుకునే అవకాశముంది. 1. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున అత్యధిక పరుగులు

2008లో ఐపీఎల్‌కు ఆరంభం అయినప్పటి నుంచి ధోని %జూఖ% తరఫున 4,669 పరుగులు చేశాడు. చెన్నై జట్టులో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలవాలంటే అతనికి ఇంకా 19 పరుగులు మాత్రమే అవసరం. ప్రస్తుతం ఈ రికార్డు భారత మాజీ క్రికెటర్ సురేష్ రైనా పేరిట ఉంది, అతను %జూఖ% తరఫున 4,687 పరుగులు చేశాడు.

ధోని ఇప్పటికే ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన వికెట్ కీపర్. అతను ఇప్పటి వరకు 190 స్టంపింగ్‌లు/క్యాచ్‌లు పట్టుకున్నాడు. ఈ సీజన్‌లో మరో 10 వికెట్లను తీసుకుంటే, టోర్నమెంట్ చరిత్రలో 200 వికెట్ల మైలురాయిని చేరిన మొదటి వికెట్ కీపర్‌గా అతను నిలుస్తాడు.

3. టీ20 చరిత్రలో అతి పెద్ద వయసు వికెట్ కీపర్‌గా

ఈ ఐపీఎల్ సీజన్‌లో ధోని హాఫ్ సెంచరీ చేస్తే, అతను టీ20 లీగ్ చరిత్రలో అతి పెద్ద వయసులో 50० పరుగులు చేసిన వికెట్ కీపర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం, ఈ రికార్డు ఆస్ట్రేలియా లెజెండ్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ పేరిట ఉంది. గిల్‌క్రిస్ట్ 41 ఏళ్ల 181 రోజుల వయసులో ఐపీఎల్‌లో అర్ధ సెంచరీ సాధించాడు. అతను 2024 సీజన్ తర్వాత ఆటకు వీడ్కోలు పలుకుతాడా? లేక మరోసారి తన ఫిట్‌నెస్‌ను ఆధారంగా చేసుకొని కొనసాగుతాడా? అనే ప్రశ్నకు ధోని మాత్రమే సమాధానం చెప్పగలడు.

## సీఎస్‌కేను భయపెట్టిన ఆటో డ్రైవర్ కొడుకు!



ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ మరియు ముంబై ఇండియన్స్ మ్యాచ్ లో ముంబై బౌలర్ విగ్నేష్ పుతుర్ అద్భుత ప్రదర్శన చేశాడు. కేరళకు చెందిన పేద కుటుంబం నుండి వచ్చిన పుతుర్ తన తొలి మ్యాచ్ లోనే మూడు కీలక వికెట్లు తీసి అందరినీ ఆకట్టుకున్నాడు. అతని ప్రతిభకు సీఎస్కే కొంత ఇబ్బంది పడినా, చివరికి గెలిచింది. పుతుర్ ప్రతిభకు ధోని కూడా ప్రశంసలు అందించాడు. %ఐపీఎల్ 2025లో భాగంగా ఆదివారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో హోం టీమ్ చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తలపడింది. ఐపీఎల్‌లోనే మోస్ట్ సక్సెస్‌ఫుల్‌గా ఉన్న ఈ రెండు టీమ్స్ మధ్య మ్యాచ్ కావడంతో క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తి చూపించారు. అనుకున్నట్లే.. ఈ రెండు టీమ్స్ మధ్య మ్యాచ్ థ్రిల్లింగ్‌గా సాగింది. ఎన్నో అంచనాల మధ్య బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ డకౌట్ అయి అందర్నీ నిరాశపర్చాడు. స్పిన్‌కు అనుకూలించే చెపాక్ పిచ్‌పై సీఎస్‌కే స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ ముంబైని కుప్పకూల్చాడు. అతని దెబ్బకు ఎంఐ కేవలం 155 పరుగులకే పరిమితమైంది. 4 ఓవర్లలో కేవలం 18 రన్స్ మాత్రమే ఇచ్చిన నూర్ 4 కీలక వికెట్లు తీసుకొని.. మ్యాచ్ టర్నింగ్ మ్యాన్‌గా మారాడు. ఐపీఎల్ మెగా వేలంలో సీఎస్‌కే అతనిపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. అయితే.. కేవలం 156 పరుగుల టార్గెట్‌ను చెన్నై సూపర్ కింగ్స్ చాలా ఈజీగా ఛేజ్ చేస్తుందని అంతా అనుకున్నారు. కానీ, ఆరంభంలోనే ఓపెనర్ రాహుల్ త్రిపాఠి 2 పరుగులు చేసి అవుటైనా.. మరో ఓపెనర్ రచిన్ రవీంద్రా, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ హాఫ్ సెంచరీలో రాణించి.. ఛేజ్‌ను ఈజీ చేసినా.. ఓ యువ బౌలర్ మాత్రం సీఎస్‌కేను భయపెట్టాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఫస్ట్ మ్యాచ్ ఆడుతూ.. అది కూడా ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా ఆడుతూ.. తన సత్తా ఏంటో చూపించాడు. ఒకానొక దశలో మ్యాచ్‌ను టైట్ చేసి పడేశాడు. కంఫర్టబుల్‌గా ఉన్న సీఎస్‌కేను ఒత్తిడిలోకి నెట్టిన ఆ యువ బౌలర్ పేరు విగ్నేష్ పుతుర్. తన సూపర్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌తో 7.4 ఓవర్లకు ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 78 పరుగులు చేసి.. మంచి పొజిషన్‌లో ఉన్న సీఎస్‌కేను.. తన మూడు ఓవర్లు పూర్తి అయ్యే లోపు 107కు నాలుగు వికెట్లు కోల్పోయేలా చేసి.. ఒక్కసారిగా ముంబై ఇండియన్స్‌ను మ్యాచ్‌లోకి తెచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని మంచి జోష్‌లో ఉన్న రుతురాజ్‌ను ఇన్నింగ్స్ 8వ ఓవర్ 5వ బంతికి అవుట్ చేశాడు. ఆ వెంటనే 10వ ఓవర్‌లో డేంజరస్ శివమ్ దూబెను, 12వ ఓవర్‌లో దీపక్ హుడాను పెవిలియన్‌కు పంపాడు. వరుసగా మూడు ఓవర్లలో మూడు వికెట్లు సాధించాడు. అతని దెబ్బకు సీఎస్‌కే ఒక్కసారిగా డిఫెన్సివ్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. అయితే టార్గెట్ మరీ చిన్నది కావడంతో పుతుర్ ఇచ్చిన షాక్‌ను తట్టుకొని ఎలాగోలా టార్గెట్‌ను చేరుకుంది చెన్నై. వాళ్లు మ్యాచ్ గెలిచినప్పటికీ.. విగ్నేష్ పుతుర్ హృదయాలను గెల్చుకున్నాడు. సీఎస్‌కే మాజీ కెప్టెన్, దిగ్గజ క్రికెటర్, తలా ధోని కూడా అతన్ని అభినందించకుండా ఉండలేకపోయాడు.

ఇంతకీ ఈ పుతుర్ ఎక్కడి వాడో తెలుసా? కేరళా రాష్ట్రం మలప్పురానికి చెందిన క్రికెటర్. ఇంకా కేరళా స్టేట్ టీమ్‌కు ఆడకపోయినా.. అండర్ 14, అండర్ 19లో సత్తా చాటి.. ముంబై ఇండియన్స్ టాలెంట్ హంట్ దృష్టిని ఆకర్షించాడు. దాంతో ఐపీఎల్ మెగా వేలంలో పుతుర్‌ను కేవలం రూ.30 లక్షలకే ముంబై సొంతం చేసుకుంది. కోట్లు పెట్టి కొన్న బౌలర్లు విఫలం అవుతున్నా.. పుతుర్ మాత్రం కేవలం రూ.30 లక్షలకే అప్పనంగా దొరికి.. తొలి మ్యాచ్‌లోనే ముంబైకి మూడు వికెట్లు అందించాడు. నిజానికి విఘ్నేష్ పుతూర్ స్టార్టింగ్‌లో మీడియం పేస్ బౌలింగ్ చేసేవాడు. కానీ, అతనిలో తెలియన్ టాలెంట్ ఉందని గుర్తించిన స్థానిక క్రికెటర్ మహమ్మద్ షెరీఫ్ లెగ్ స్పిన్ ప్రయత్నించమని సూచించాడు. దాంతో పుతుర్ స్పిన్ బౌలింగ్ చేయడం ప్రారంభించాడు. రిస్ట్ స్పిన్ అద్భుతంగా చేసేవాడు. అప్పటికీ చైనామాన్ బౌలర్ అంటే ఏంటో కూడా అతనికి తెలియదు, కానీ పట్టువదలకుండా అతను స్పిన్ బౌలింగ్‌ను ప్రాక్టీస్ చేసి.. మంచి రిస్ట్ స్పిన్నర్‌గా మారిపోయాడు. క్రికెట్ కెరీర్‌ను కొనసాగించడానికి త్రిస్సూర్‌కు వెళ్లి సెయింట్ థామస్ కాలేజ్ తరఫున ఆడుతూ.. కేరళ కాలేజ్ ప్రీమియర్ టీ20 లీగ్‌లో ఆడే అవకాశం అందుకున్నాడు. ఆ తర్వాత తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లోనూ ఆడాడు. ఈ కుర్రాడు టాలెంట్‌ను గుర్తించిన ముంబై ఇతన్ని సౌతాఫ్రికాకు పంపించి మంచి ట్రైనింగ్ కూడా ఇప్పించింది. మరో విషయం ఏంటంటే.. పుతుర్ చాలా పూర్ ఫ్యామిలీ నుంచి వచ్చాడు.

# కామగ్రీవుని విద్యలు

**మణిసిద్ధుడు అనే యతి తన దగ్గరున్న మణి ప్రభావంతో లోకంలో జరిగే సంగతులన్నీ తెలుసుకోగలడు. ఆయన తనకు తోడుగా కాశీకి వస్తున్న గోపాలుడికి దారిమధ్యలో కనిపించిన వింతలన్నిటి వెనుక ఉండే కథలను వివరిస్తుంటాడు. ఈ కాశీమజిలీ కథలను పన్నెండు సంపుటాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించారు. ప్రస్తుతం మీరు చదవబోయేది ఆరో సంపుటంలోని కథ.**

**అది విప్రకూటమనే గ్రామం. ఆ గ్రామవీధుల్లో దాదాపు మిట్టమధ్యాహ్నం కావస్తుండగా అరవై ఏళ్లకు పైబడిన వృద్ధుడొకడు చేతికర్ర సాయంతో నడుస్తున్నాడు. అతని పేరు కామగ్రీవుడు. ఆ గ్రామానికి కొత్తవాడు. అతను బాటవెంట నడుస్తుంటే ఒకచోట ఒక ఇంటివద్ద పన్నెండేళ్ల బాలిక ఆడుకుంటూ కనిపించింది. ఆమెను చూస్తూనే కామగ్రీవుడు మనసులో.. 'ఓహో! ఎంత చక్కగా ఉంది?! ఈమెను పెళ్లాడితే ఆరు నెలలకే కాపురానికి వస్తుంది. ఏడాది లోపులోనే పిల్లలను ఎత్తుకోవచ్చు' అనుకున్నాడు. ఆ పిల్ల దగ్గరికి వెళ్లి.. "బాలామణీ! నీ పేరేమిటి? ఈ ఇల్లు మీదేనా?! ఈ పూట నాకు భోజనం పెట్టగలవా?" అని ప్రశ్నించాడు.**



"నాపేరు సావిత్రి తాతగారూ! ఒక్కపూటేమి?! పది దినాలైనా మీరు మా ఇంట ఉండవచ్చు" అంటూ చేయి పట్టుకుని, ఆ బాలిక అతణ్ని లోనికి తీసుకువెళ్లింది.'తాతా!' అన్నందుకు మనసులో నొచ్చుకున్నాడు కామగ్రీవుడు. కాళ్లు కడుక్కోవడానికి నీళ్లిస్తే పట్టుతప్పి చెంబు చెయ్యిజారిపోయింది. ఆ పిల్ల మరోసారి నవ్వి.. "బాగా అలసిపోయినట్లున్నారు తాతగారు!" అంటూ తానే అతని కాళ్లు కడిగింది.తనను పదేపదే 'తాతా!' అనడంతో ఉడుక్కుంటూ.. "నేను మరీ అంత ముసలివాణ్ని కాదే పిల్లా! అది సరే కానీ, నా ఎరుకలో ఒక మంచి సంబంధం ఉంది. పెళ్లాడతావా?" అని అడిగాడు కామగ్రీవుడు.

పెళ్లి మాటెత్తడంతో సావిత్రి సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయింది. ఆమె తండ్రి అయిన భట్టపాదుడు వచ్చి, కామగ్రీవుడికి అతిథి సత్కారాలు చేశాడు. భోజనాదికాలు పూర్తయిన తరువాత నడవలో కూర్చోబెట్టి..

"ఏదో సంబంధం ఉందని మా అమ్మాయితో చెప్పారట. వివరాలు చెబుతారా?" అని అడిగాడు భట్టపాదుడు.

అందుకు కామగ్రీవుడు.. "ఇక్కడ కాదు. మనకు కొంత రహస్యమైన ప్రదేశం కావాలి" అన్నాడు. భట్టపాదుడు సంశయిస్తూనే అతణ్ని ఒక గదిలోకి తీసుకువెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత కామగ్రీవుడు తన కథ చెప్పడం మొదలుపెట్టాడు.

.."అయ్యా! మాది కాంచీపురం. చిన్నతనంలోనే తల్లిదండ్రుల్ని కోల్పోయాను. దిక్కులేని నన్ను బంధువులు పోషించారు. చదువు అబ్బలేదు. ఉన్న ఊళ్లోనే యాయవారం చేసుకుంటూ బతికేవాణ్ని. కానీ, నా తోటివాళ్లంతా ఉద్యోగస్తులై, వృత్తిలో గొప్పవారై.. పెళ్లిళ్లు చేసుకుని, పిల్లాపాపల్ని సాకుతుంటే నాకు తినడానికి కూడైనా లేకపోయిందని ఎంతో దుఃఖించాను. మా గ్రామంలో ఒక పండితుణ్ని ఆశ్రయించి.. 'డబ్బు సంపాదించడం ఎలా?' అని ప్రశ్నించాను.అందుకు ఆ పండితుడు నవ్వి.. 'ఒరేయ్ అబ్బాయ్! డబ్బు ఉండి కూడా దానం చేయనివాణ్ని, డబ్బు లేనప్పుడు తపస్సు చేయనివాణ్ని మెడకు రాయికట్టి నీళ్లలో పారేయాలని శాస్త్రం చెబుతున్నది. ఈ వయసులో నీకు చదువురాదు. అందుచేత తపస్సు చేయి. తపస్సు వల్ల సాధ్యం కానిది ఏదీ లేదు. నువ్వు హిమాలయాలకు పో. అక్కడ ఏ తపస్వి అయినా మంత్రం ఉపదేశిస్తే.. నీ కోరిక నెరవేరుతుంది' అని చెప్పాడు. దాంతో నేను చాలాకష్టాలు పడి కాశీ మీదుగా హిమాలయాలకు పోయాను. గంగోత్రికి సమీపంలో చాలామంది తాపసులు కనిపించారు. వారిలో కొందరికి శుశ్రూషలు చేశాను. కానీ ఎవరికీ నాపై అనుగ్రహం కలగలేదు. ఒకపక్క వయసు మీరిపోతున్నది. 'ఛీ! కోరుకున్న సంపదలు పొందలేని జన్మ ఎందుకు?' అని ఆత్మహత్యకు సిద్ధపడ్డాను. ఒక ఎత్తయిన కొండనెక్కి.. 'వచ్చే జన్మలో అయినా నన్ను భాగ్యవంతుణ్ని చేయి దేవా!' అని ప్రార్థించుకుని కిందికి దూకబోయాను.అప్పుడు.. 'వద్దు వద్దు. సాహసం చేయవద్దు' అనే మాటలు వినవచ్చాయి. ఆ దిక్కుకు వెళ్లి చూశాను. ఒక చెట్టుకింద డొంకలలో జడధారి అయిన తాపసి ఒకడు కనిపించాడు. నేను ఆయన ముందు మోకరిల్లి నా కథంతా చెప్పుకొని, రక్షించమని వేడుకున్నాను.

అందుకాయన.. 'మూరుడా! శాశ్వతమైన మోక్షాన్ని కాదని, అస్థిరమైన సంపదల కోసం ఇంతగా చింతించడం ఎందుకు? విను.. నేను కూడా ఒకప్పుడు సంపదల కోసం ఆశపడి ఇరవైఏళ్ల పాటు గురుకుల వాసం చేశాను. ఇంద్రజాల విద్య నేర్చుకున్నాను. దేశాలన్నీ తిరిగి కోట్లకొద్దీ ధనం పోగేశాను. కానీ దానితో తృప్తి పడలేకపోయాను. ఈ అరణ్యంలో దీర్ఘతముడనే మహర్షిని ఆశ్రయించి, ఎనిమిదేళ్లు శుశ్రూష చేశాను. ఆయన ఏం కావాలో కోరుకోమనేసరికి, పరకాయ ప్రవేశవిద్య అనుగ్రహించమని వేడుకున్నాను.ఆయన దానికి నవ్వి.. 'మానవులు వచ్చిన స్వర్గంతో తృప్తి పొందక, రాని నరకం కోసం ఆశపడుతుంటారు. బహుశా నువ్వు ఈ విద్యవల్ల రాజభోగాలు లభిస్తాయని భావిస్తున్నట్లున్నావు. సరే నీ ఇష్టం' అంటూనే నాకు మంత్రోపదేశం చేశాడు. నేను కొంతకాలం శ్రద్ధగా మంత్రాన్ని సాధన చేశాను. సిద్ధి పొందేలోపుగా నాలో వైరాగ్యం ఉదయించింది. దాంతో నిష్కామంగా తపస్సు చేసుకుంటూ ఉండిపోయాను. నువ్వు కూడా నాలాగే మోక్షం కోరుకో. సుఖపడతావు' అని బోధించాడు.

నేను అప్పటికీ ఆయనకేమీ ఎదురు చెప్పకుండా కొంతకాలంపాటు ఆయనకు సేవలు చేస్తూ గడిపాను. నా భక్తికి ఆయనెంతో సంతోషించాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. 'స్వామీ! మీవద్దనున్న విద్యలు రెండూ నాకు ప్రసాదించండి. వాటితో నేను సంపన్నుణ్ని అవుతాను' అని కోరాను.

దానికాయన.. 'ఈ వయసులో కోరకూడని వాటిని కోరుకున్నావు. నేను ఉపదేశించిన వెంటనే నీకు విద్యలు పట్టుబడతాయి. అయితే ఒక విషయం గుర్తుంచుకో. నీ నోటినిండా పళ్లు ఉన్నప్పుడే ఈ విద్యలు రెండూ నీకు ఫలిస్తాయి. ఒక్క పన్ను ఊడినా ఏమాత్రం ఉపయోగించవు' అంటూ విద్యలు బోధించాడు.నేను ఎంతో ఆనందంగా గురువుకు మొక్కి, కాశీకి పోయాను. మణికర్ణికా ఘట్టంలో స్నానం చేయడానికి వెళుతుండగా కాలు జారిపడ్డాను. దాంతో ముందుపన్ను ఊడిపోయింది. నాకు పట్టరానంత దుఃఖం వచ్చింది. అందరూ దెబ్బ తగిలిందేమో అనుకున్నారు. కానీ, పన్ను పోయినందుకు ఏడుస్తున్నానని తెలిసి, ఎగతాళి చేశారు. పోయిన పన్నుకోసం ఏడ్చి ప్రయోజనం ఏముంది?!.

నా విద్యలు నాకెలాగూ పనికిరాకుండా పోయాయి. పెళ్లి చేసుకుని, నాకు పుట్టబోయే పిల్లలకు నా విద్యలు నేర్పాలని నిర్ణయించుకున్నాను. తగిన పిల్లకోసం వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చాను. చూడండి.. ఒక్క పన్ను ఊడిందన్న మాటే కానీ, నేనేమీ ముసలివాణ్ని కాను. అందుచేత మీ అమ్మాయి సావిత్రిని నాకిచ్చి పెళ్లి చేస్తే మీ పేరు చెప్పుకొని వంశం నిలబెట్టుకుంటాను"..

అప్పటిదాకా కామగ్రీవుడు చెప్పిన కథ విని, భట్టపాదుడు తలపంకించాడు. కొంచెంసేపు మౌనం వహించాడు. ఆ తరువాత..

"వెనకటికి ఒకావిడకు 'నీ కూతురి కడుపున చక్రవర్తి పుడతాడు' అని ఎవరో జోస్యం చెప్పారట. ఆ మాట చాటుగా విన్నవాడొకడు.. తాను శివుడినుంచి వరం పొందానని, తనకు పుట్టబోయే కొడుకు చక్రవర్తి అవుతాడని నమ్మబలికాడట. ముక్కూమొఖం తెలియని అతనికి.. ఆ అమాయకపు తల్లి తన కూతురినిచ్చి పెళ్లి చేసింది. ఆనక వీడు దర్జాగా ఓ కొడుకుని కని.. 'చక్రవర్తి' అని పేరుపెట్టాడట. అలా తన వరం సార్థకమైందని నలుగురికీ చెప్పాడట. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఏవేవో విద్యలు తెలుసని చెబుతున్నారు. అందులో నిజమెంతో తెలియదు. తెలిసినా మీలాంటి వృద్ధుడికి.. నా కూతురిని ఇవ్వలేను" అని తెగేసి చెప్పాడు.

కామగ్రీవుడు చేసేదేం లేక, ఆ ఊరినుంచి కదిలాడు.

పొలిమేరలకు చేరుకునేసరికి, భట్టపాదుని శిష్యులిద్దరు భద్రుడు, శరభుడు అనేవాళ్లు కామగ్రీవుణ్ని కలుసుకున్నారు. వాళ్లిద్దరూ అంతకుముందు తమ గురువుతో అతను జరిపిన సంభాషణను చాటుగా విన్నారు. అతని వద్దనున్న విద్యలను ఆశించి వచ్చారు.

"ఏమిటి అబ్బాయిలూ! మీ గురువుగారు మనసు మార్చుకున్నాడా!? నాకు పిల్లనిస్తానంటున్నాడా?!" అని ప్రశ్నించాడు.

అందుకు భద్రుడు.. "లేదు స్వామీ! మీ సంబంధం చాలా మంచిదని, మా గురువుగారికి ఎంతో చెప్పిచూశాం. కానీ ఆయన మా మాటలు వినిపించుకోలేదు. మీకెలాగైనా పెళ్లి చేసితీరాలని మాకిద్దరికీ గట్టి సంకల్పం కలిగింది. అందుకే వెంటబడి వచ్చాం. దయచేసి మమ్మల్ని మీ శిష్యులుగా స్వీకరించండి. మీతో కూడా ఉండి, మీ గురించి గొప్పగా చెప్పి.. మీ పెళ్లి జరిగేలా చూస్తాం" అని చెప్పాడు.కామగ్రీవుడు అయిష్టంగానే అంగీకరించాడు. భద్ర, శరభులిద్దరూ కామగ్రీవుని వెంట అనేక గ్రామాలు తిరిగారు. ఎక్కడ మంచి సంబంధం ఉందని తెలిసినా వెళ్లి, తమ గురువు గురించి పెళ్లివాళ్ల వద్ద గొప్పగా పొగిడి చెప్పేవాళ్లు. కామగ్రీవుని పరోక్షంలో.. 'ఆయన ముసలివాడు. మీ పిల్లను ఇవ్వవద్దు' అని చెప్పేవాళ్లు.

ఎంతకాలం ప్రయత్నించినా కామగ్రీవునికి ఒక్క సంబంధమూ కుదరలేదు. చివరికి అతనికి అంత్యకాలం సమీపించింది. చనిపోయేముందు శిష్యులిద్దరూ బతిమాలుకున్నారు. దాంతో వృథా పోనివ్వడం ఎందుకని.. కామగ్రీవుడు తన ఇంద్రజాల విద్యను భద్రునికి, పరకాయప్రవేశ విద్యను శరభునికి ఇచ్చి తనువు చాలించాడు.ఆ తరువాత ఒకనాడు శరభుడు.. "మిత్రమా! నాకు మొదటినుంచీ ఇంద్రజాలం అంటే అభిమానం. కానీ, గురువుగారు ఆ విద్య నాకివ్వలేదు. మనం విద్యలు మార్చుకుందామా?" అని అడిగాడు.

అందుకు భద్రుడు.. "సరే.. ముందుగా నువ్వు నీ విద్యను నాకివ్వు. ఆ తరువాత నేనిస్తాను" అన్నాడు."తీరా నేనిచ్చిన తరువాత.. నువ్వు ఇవ్వకుండా పారిపోతే నా గతేం కాను".. అనుమాన పడ్డాడు శరభుడు.

"ఎందుకొచ్చిన గోల?! గురువుగారు మనకు ఆ విద్యలే ఏరికోరి ఎందుకిచ్చారో తెలియదు. మధ్యలో మార్చుకోవడం ఎందుకు? ఇలాగే కొనసాగుదాం" అన్నాడు భద్రుడు చివరగా. కానీ, శరభుడు విడిచిపెట్టలేదు. వద్దన్న కొద్దీ వెంటబడసాగాడు.

కనాడు ఇద్దరూ అడవిమార్గం వెంట వెళుతుండగా.. భద్రుడు తన ఇంద్రజాల విద్యతో ఒక పట్టణాన్ని సృష్టించాడు. విశాలమైన రాజవీధులతో, రత్నాల మేడలతో, మనోహరమైన రథాలు, అశ్వాలు, పల్లకీలతో ఆ పట్టణం అలరారుతున్నది. రాజభటులు ఉద్వేగంతో పరుగులు పెడుతున్నారు. కొందరు శరభుని వద్దకు వచ్చి.. "అయ్యా! మీకేమైనా వైద్యం తెలుసా? మా మహారాజుగారికి ప్రాణాల మీదకు వచ్చింది. రక్షించగలరా?" అని అడిగారు. శరభుడు తనకు వైద్యం తెలుసునంటూ వారితోపాటు రాజభవనానికి వెళ్లాడు. అప్పటికే రాజు మరణించాడు. ఇదే మంచిసమయం అని భావించి, శరభుడు తన శరీరాన్ని వేరేచోట దాచిపెట్టి, ఆ రాజు శరీరంలో పరకాయ ప్రవేశ విద్యద్వారా ప్రవేశించాడుఅతని చర్యలన్నీ రహస్యంగా గమనిస్తున్న భద్రుడు.. దాచిపెట్టిన శరభుని శరీరాన్ని తలకిందులుగా ఒక చెట్టుకు కట్టేశాడు. తన దారిన తాను పోయాడు.ఒకరోజు గడిచింది. ఇంద్రజాలం ముగిసిపోయింది. కపటరాజు దేహం మాయమైపోయింది. శరభుడు నిలవలేక, తిరిగి తన దేహంలోకి వచ్చేశాడు. అప్పటికి తాను తలకిందులుగా వేలాడుతుండటాన్ని గమనించి..'అయ్యో! ఇది నిజమైన పట్టణమని నమ్మి ఎంత మోసపోయాను?! ఇక మీదట ఆ మాయలమారి భద్రుని వెంట తిరగకూడదు' అనుకున్నాడు.

## అరశేతుల ఎంటికలు ఎందుకు మొలవవో గమ్మతిగా జెప్పిన బీర్బల్



చెన్నా్రామలింగంను కిష్టదేవరాయలు ఎట్ల గొట్టుగొట్టుగ అడుగుతుండెనో.. అకుబరు గూడ బీరుబలును గట్లనే అడుగుతుండె. గట్లనె ఒకపారి అందరు దివానంల గూకొని ఉన్నరు. అందరు సలాం బెట్టినంక, అకుబరు.. "ఇగో బీరుబల్! నాకొక ముచ్చట దెల్సుకోవాలనుంది. నువ్వు మస్తు దిమాకున్నాయినెవు గదా! జరంత జెప్పు. నువ్వు అచ్చంగ జెప్తే ఇనాం గూడ ఇత్త" అన్నడు. బీరుబలుకు తప్పదాయె! "గట్లనే హుజూర్! అడుగుండ్లి.. కోషిశ్ జేత్త" అన్నడు బీరుబలు వంగివంగి సలాం జేసుకుంట. "ఏం లేదు! మస్తు దినాలకెల్లి నా మతిల ఓ ముచ్చటున్నది. ఎంతకు సమజయితలేదు. సోచాయించి.. సోచాయించి దిమాక్ ఖరాబ్ అయితంది. అందుకే ఆకరుకు నిన్నడుగుతున్న. నా పెయ్యి మీద అన్ని తావులల్ల ఎంటికెలుంటయి గద.. అంటె నెత్తి మీద జుట్టు.. కండ్ల బొమ్మలు.. చాతి మీద, చేతి మీద, చెవుల మీద, ముక్కు మీద.. ఇట్ల ఒక్కోల్లకు ఒక్కోతాన ఉన్నయి గదా! మరి నా అరిశేతులల్ల ఎందుకు లెవ్వు!?" అంట అడిగిండు. బీరుబలు దిమాక్ ఎక్వ ఉన్నోడాయె. ఏదన్నా రాజుతోని ముచ్చటనాయె.. "హుజూర్! దానాలు శేశి శేశి.. మీ అరిశేతులల్ల ఎంటికలు మొలుత్తలేవు. మీ దానాలు గసోంటియి మరి" అన్నడు. అకుబరు గూడా తెలివితక్కోడేం గాకపాయె.. "గట్లనా.. అయితే మరి నీ శేతులల్ల ఎంటికలు ఎందుకు లేవు!?" అంట అడిగిండు. ఎంటనే బీరుబలు.. "హుజూర్! మీరిచ్చిన దానాలు పట్టిపట్టి నా శేతులల్ల గూడ మొలువవలే! అంతా మీ దయ హుజూర్!" అంట అన్నడు. మస్తు మెచ్చిన అకుబరు బల్లె ఇనామిచ్చిండు బీరుబలుకు.

## ఎక్స్‌కర్షన్ వెళ్తానంటే.. నాన్న ఎప్పట్లాగే

# 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు..

నేనెప్పుడూ మా డిప్యూటీ హెడ్‌మాస్టర్ వరదారెడ్డి సార్‌ను.. "ఎందుకు సార్ మన బళ్లె మమ్ములను ఎక్స్‌కర్షన్‌కు అసల్కే పంపరు?" అని అడిగేదాన్ని. దానికాయన నవ్వి.. "తరువాత చెప్త!" అంటూ చాలా కూల్‌గా దాటవేసేవారు. ఓసారి గట్టిగానే అడిగాను. "అన్ని స్కూళ్లలో పిల్లలనుఎక్కడికన్న ఎక్స్‌కర్షన్ పంపుతరట గద సార్! మీరు ఎందుకు పంపరు?" అని.

ఈసారి ఆయన దాటవేయలేదు. "మన బళ్లె మొగపిల్లలు, ఆడపిల్లలు కల్సి చదువుకుంటరు. మొగపిల్లలను పంపి.. ఆడపిల్లలను పంపకుంటె అదొక లొల్లి. పంపిస్తే వయసుల ఉన్న పోరలు ఆడపిల్లల ఎంబడి వడుదు, లవ్‌లెటర్లు.. ఇంకో లొల్లి! అది గాకుండ మనోళ్లు నీళ్లను జూస్తె ఆగరు. అండ్ల మునిగి సస్తే ఎవలు జిమ్మెదారీ?! చెట్లెక్కుతరు, గుట్టలెక్కుతరు.. మోరుదోపు ఏషాలేసి కాలో చెయ్యో ఇరగ్గొట్టుకుంటరు. ఊరు గాని ఊళ్లె ఎవలు సావాలె? నువ్వు చిన్నపిల్లవు, నీకు తెల్వదు. మీ నాన పెద్ద దొరేనాయె.. మీరు మీరు పోరాదుండి!".. అంటూ కడుపు నిండాక, పెరుగన్నం కలిపి నోట్లో పెట్టినంత వివరంగా చెప్పాడు. నాకు సగం అర్థం అయి సగం కాకపోయినా.. 'అయ్యో! సారుకు ఎంత కష్టం! ఎన్ని ఆలోచించాలె మా కోసం!' అనుకుని ఊరుకున్నాను.ఆ తరువాత నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు మాకు తెలుగు చెప్పే సదాశివరావు సార్, ఇంకా కొందరు విశ్వ హిందూ పరిషత్‌వాళ్లు కలిసి శ్రీశైలం, నాగార్జునసాగర్ ట్రిప్ ఏర్పాటు చేశారు. కొందరు టీచర్లు కుటుంబాలను కూడా తీసుకు వచ్చారు. అది స్కూల్ తరఫున ఏర్పాటుచేసిన ఎక్స్‌కర్షన్ కాదుగానీ, బస్సు నిండటం కోసం కొందరు విద్యార్థులను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించి, గొప్ప డిస్కౌంట్ ఆఫర్ ఇచ్చారు. పెద్దవాళ్లకు ఎంత తీసుకున్నారో చెప్పలేదు. విద్యార్థుల్లో ఎవరైనా వస్తే మాత్రం.. డబ్బు అయిదు రూపాయలు కడితే చాలు! తిండికీ, ఏవైనా కొనుక్కోవడానికీ ఎక్స్‌ట్రా ఎవరి డబ్బులు వాళ్లే పెట్టుకోవాలి. అయితే అప్పట్లో ఆ డబ్బు కట్టే స్తోమత కూడా చాలామందికి లేదు. మేమేమీ మినహాయింపు కాదు. ఆ ట్రిప్‌కు వెళ్లాలని నాకు ఎందుకో బాగా అనిపించింది. నాగార్జునసాగర్ గురించి సాంఘిక శాస్త్రంలో 'బహుళార్థ సాధక ప్రాజెక్టులు' అనే పాఠంలో చదువుకున్నాను గనుక తప్పకుండా చూడాలని కోరిక. అసలు అదనే కాదు.. ఎటైనా కొత్త ప్రదేశం వెళ్లాలని. ఏ ఊరైనా పర్వాలేదు.. ఓ కొత్త ప్లేస్ చూడాలి. అంతే! ఇంట్లో అడిగితే.. నాన్న ఎప్పట్లాగే 'ల'కు ఏత్వం, 'ద'కు కొమ్ము ఇచ్చాడు. అదీ.. చాలా సున్నితంగా!




అన్నడు. మధ్యలో పీల్వాయ్ సేటు (పంటకు ముందే అప్పిచ్చి.. పంట వచ్చాక ఎక్కువ వడ్లు వసూలుచేసే వ్యాపారి)కే ఎక్కువ డబ్బులు పోయే స్టెప్ నాన్న నాకు చెప్పలేదు. 'రాముడు మంచి బాలిక' (నా పేరు రాముడు కూడా) గనుక కన్విన్స్ అయి ఊరుకున్నాను.

ఈలోగా టీచర్ల పిల్లల్లో మా దోస్తులు కొందరు.. "ఏయ్ రమా! మేం ఎక్స్‌కర్షన్ పోతున్నం. నువ్ ఒస్తలేవా నోయ్?! అరె.. మంచిగుంటదట పోదాం రారాదబ్బా! నువ్ చూసినవన్ని రాస్తవ్ గద. కిటికీ పక్కన సీట్ తీసుకో కావాల్నంటె! మంచి డ్రెస్సులు తెచ్చుకో! తినేటందుకు అప్పాలు గిట్ల మేం తెస్తం తియ్యి!".. అంటూ నా కలలు కూడా వాళ్లే ఈస్ట్‌మన్ కలర్‌లో కనడం మొదలుపెట్టారు. నాకు ఇజ్జత్‌కే సవాల్ అయింది.అమ్మను ఆశ్రయించాను. ఎప్పుడూ అత్యవసర నిధి నుంచి గ్రాంట్ మంజూరు చేసే అమ్మ కూడా.. "ఏదో బట్టలు సదిరి పెడ్త. అప్పాలు చేసిస్త గనీ.. గన్ని పైసలు నా దగ్గర లెవ్వు బిడ్డా!" అని చేతులెత్తేసింది.వెంటనే నేనొక కార్యాచరణకు సిద్ధపడ్డాను. అలకలూ, అన్నం తినకుండా పడుకోవడాలూ మనకు జాన్తా నై! ఏదిచేసినా తిండి రొటీన్ దెబ్బతినకూడదు. ఆ ముందు నెలలోనే 'మల్లమ్మ కథ' అనే పాత సినిమా మా జయలక్ష్మి టాకీసులో చూసిన అనుభవంతో.. ఇక 'జై శారదా!' అనుకుని.. లేచాక పళ్లు తోముకునే దగ్గరినుంచీ స్కూల్‌కు తయారవుతూ అమ్మతో జడలు వేయించుకున్నా, స్కూల్ నుంచి ఇంటికి వచ్చాకా, రాత్రి భోజనానికి పిలిచినా, పడుకునే ముందు కూడా.. ఓ మూడ్రోజులు "శ్రీశైలా మల్లయ్యా! దైవమే నీవయ్యా! శ్రీభ్రమరాంబతో వెలసిన జంగమయ్యా!" అంటూ ఆ సిన్మాలోని పాటను తారస్థాయిలో పాడటం మొదలుపెట్టాను.

ఈ రకమైన హింస వాళ్లు ఊహించలేదు. అయినా వాళ్లేమీ చేయలేకపోయారు. చివరికి ఆ గోల పడలేక మా నానమ్మ.. "చిన్నపిల్లను ఎంతకని సతాయిస్తరు?! పాపం ఊరికె మిడుకుతున్నది! బస్సుకు కట్టే పైసలు నేనిస్త తియ్యి! పై ఖర్చులు మీ నాన్ననో, అమ్మనో అడుక్కో!" అని దీక్షను విరమింపజేసింది. అలా.. మొత్తానికి నా ఎక్స్‌కర్షన్ ప్రయాణం ఖాయం అయింది.